ఈనాడు విశాఖపట్నం

సిటీ | ఆదివారం 31 డిసెంబరు 2017 | 24 పేజీలు

హుషారెత్తించిన ప్రీతమ్ సంగీతం.. షణ్ముఖప్రియ గాత్రం..

అబ్బురపరిచిన ఇంద్రజాల ప్రదర్శన.. ఆకట్టుకున్న నృత్యరూపకం

విశాఖ ఉత్సవ్ చివరి రోజున పోటెత్తిన సందర్శకులు



ఈనాడు, విశాఖపట్నం

భళా... ఉత్సవ్

మరిన్ని వివరాలు, చిత్రాలు 3, మధ్యపేజీల్లో

గానం.. సంగీతం.. నాట్యం.. రూపకం.. తీన్‌మార్.. తప్పెటగుళ్లు.. సంబల్‌పూరి నృత్యం.. సకల కళల విందు.. కనుల పండువగా ముగిసింది. ఆర్కేబీచ్‌లో శనివారం పోటెత్తిన జన సందోహం విభిన్నాంశాలను ఆస్వాదించింది.

ముగింపు వేడుకల్లో భాగంగా ప్రధాన వేదిక వద్ద మానసిక వైకల్యాన్ని జయించిన కామిశెట్టి వెంకట్ ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. డైలాగులు, పాటలు, నృత్యానికి ఆహూతుల నుంచి స్పందన వచ్చింది. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన విశాలాక్షి, రాధాకృష్ణ దంపతుల కుమారుడు వెంకట్ మానసిక వైకల్యం నుంచి వికాసం వైపు పయనించి రాష్ట్రపతి ప్రశంసలు అందుకున్న విషయాన్ని తల్లిదండ్రులు వేదికపై వివరించారు.

- డాక్టర్ కె.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో గోదాదేవి నృత్యరూపకం ఆహూతులను కట్టిపడేసింది. గోదాదేవిగా శ్రేయ, విష్ణుమూర్తిగా షీలా ఇచ్చిన ప్రదర్శనకు విశేష స్పందన వచ్చింది. అమెరికా నుంచి వచ్చిన ఈ అక్కచెల్లెళ్లతోపాటు ఇతర కళాకారులు ఆకట్టుకున్నారు.
- విశాఖకు చెందిన బీఎస్ రెడ్డి ఇంద్రజాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
- షణ్ముఖ ప్రియ గీతాలాపనలు ఆహూతులను హుషారెత్తించాయి. అమెరికన్ వెరైటీ యాక్ట్ ఆకట్టుకుంది.
- ప్రముఖ బాలీవుడ్ సంగీత దర్శకుడు ప్రీతమ్ చక్రబర్తి తొలిసారిగా విశాఖలో ఇచ్చిన ప్రత్యక్ష ప్రదర్శన ఉత్సాహాన్ని ...మిగతా 7లో



విహార యాత్రలో విషాదం

ఇన్నోవా వాహనంపై బోల్తాపడిన పారిశుద్ధ్య లారీ 2లో

ఉలిక్కి పడిన ఫార్మాసిటీ

- ✦ కోరి ఆర్గానిక్స్ పరిశ్రమలో అగ్నిప్రమాదం
- ✦ ఒకరికి తీవ్ర గాయాలు
- ✦ పేలుడుకు ధ్వంసమైన కిటికీలు, సిమెంటు పిల్లర్లు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలోని కోరి ఆర్గానిక్స్ ఫార్మా పరిశ్రమలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. రసాయన డబ్బాలు పెద్ద శబ్దంతో పేలడంతో విధుల్లో ఉన్న సుమారు 45 మంది ఉద్యోగులు, కార్మికులు భయాందోళనతో పరుగులు తీశారు. ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా సంతకవిటి జిల్లా కావలి గ్రామానికి చెందిన ప్రొడక్షన్ ఆపరేటర్ ఆదినారాయణ (35)కి 37 శాతం కాలిన గాయాలయ్యాయి. మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఆదినారాయణను చికిత్స నిమిత్తం నగరంలోని ఆసుపత్రికి తరలించారు.



కోరి ఆర్గానిక్స్ ఫార్మాలో అగ్నిప్రమాద ప్రాంతం

కోరి యాజమాన్యం కొనేళ్లుగా ఓ బ్లాక్‌లో ఔషధ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ప్రస్తుతం బ్లాకుపై మరో అంతస్థు నిర్మాణం చేపట్టడంతో 3 నెలల క్రితం ఉత్పత్తుల తయారీ నిలిపేశామని యాజమాన్యం చెబుతోంది. 8 రియాక్టర్లు ఉన్న ఈ బ్లాకులో ఒక్కసారిగా సాల్వెంట్ డబ్బాలు, కార్బన్ పదార్థాల బ్యాగుల నుంచి మంటలు చెలరేగి, దట్టమైన పొగ వ్యాపించింది. రసాయన డబ్బాల పేలుడుకు బ్లాకులోని కిటికీల గ్లాసులు ధ్వంసమై చెల్లాచెదురుగా కింద పడ్డాయి. గోడలతోపాటు సిమెంట్ పిల్లర్లు దెబ్బతిని పెచ్చులూడాయి. ఎలక్ట్రికల్ కేబుల్ తీగలు కాలిపోయాయి. రాంకీ అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని ఫోమ్, నీరు చల్లి మంటలను అదుపు చేశారు. పరిశ్రమ యాజమాన్యం గంట వరకు ప్రమాదం గురించి, ఎంతమందికి గాయాలయ్యాయన్నదానిపై స్పష్టత ఇవ్వకపోవడంతో గందరగోళం నెలకొంది. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు, పీసీబీ ఏఈ ముకుందరావు ప్రమాదం జరిగిన బ్లాకును పరిశీలించారు. యాజమాన్య ప్రతినిధులు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాకులో పని చేస్తున్న వారిని అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. గతేడాది ఇదే పరిశ్రమలో ప్రమాదం జరిగి ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. యాజమాన్యం గుణపాఠాలు నేర్వకుండా నిర్లక్ష్యంగా ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని కార్మికనేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

అధికారులు ఏమన్నారంటే

ప్రమాదం తీరును డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రసాద్ మీడియాకు వివరించారు మిథనాల్, నీరు కలిసిన సాల్వెంట్‌తో ఉత్పత్తి జరగని బ్లాకులోని ఫ్లోరింగ్ గచ్చులను శుభ్రం చేస్తుండగా వేపర్స్ ఉత్పత్తయి స్థిరవిద్యుత్తు కారణంగా మంటలు చెలరేగి బ్లాకంతా వ్యాపించినట్లు ప్రాథమిక నిర్ధరణకు వచ్చామన్నారు. బ్లాకులోని గచ్చులను హెల్పర్ మల్లేష్ శుభ్రం చేస్తుండగా ప్రొడక్షన్ ఆపరేటర్ ఆదినారాయణ పర్యవేక్షిస్తున్నారన్నారు. వీరు ఆసుపత్రిలో ఉండడంతో, పూర్తి స్థాయి విచారణ చేయాల్సి ఉందన్నారు. రియాక్టర్ మాత్రం పేలలేదని వెల్లడించారు. పరిశ్రమలో భద్రత లోపం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పరిశ్రమల్లో భద్రతపై ప్రభుత్వ ఆదేశాలు వచ్చినప్పుడు మాత్రమే తనిఖీ చేస్తామని పేర్కొన్నారు.

✦ ప్రమాద స్థలాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయమూర్తి పరిశీలించారు. కర్మాగారాలశాఖ అధికారి ప్రసాద్, పరిశ్రమ జీఎం నర్శారెడ్డితో మాట్లాడారు. బండారు మాట్లాడుతూ గతేడాది ఇదే పరిశ్రమలో ప్రమాదం జరిగినా యాజమాన్యంలో మార్పులేదన్నారు. తనతోపాటు కలెక్టర్‌కు తెలియకుండా ఈ పరిశ్రమలో ఉత్పత్తి పునరుద్ధరణకు మళ్లీ అనుమతులు ఇవ్వవద్దునని ప్రసాద్‌కు సూచించారు.

యాజమాన్యంపై కేసు నమోదు

✦ ప్రమాద స్థలిని సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావు, తహసీల్దారు మల్లేశ్వరరావు, దువ్వాడ సీఐ సాయి తదితరులు సందర్శించారు. ప్రమాదకర రసాయనాలతో ఎటువంటి రక్షణ చర్యలు లేకుండా కార్మికులతో పని చేయించడంతో ప్రమాదం జరిగి ఆదినారాయణకు 37శాతం కాలిన గాయాలు అయ్యాయని, ఈ మేరకు యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటరావు తెలిపారు.

కత్తిపోట్లకు గురైన ఆటోడ్రైవర్ మృతి

సీతంపేట, న్యూస్‌టుడే : ఆశీల్‌మెట్ట కూడలిలో ద్వారకావైన్స్ దుకాణం ఎదురుగా శుక్రవారం రాత్రి జరిగిన దాడి ఘటనలో తీవ్ర గాయాలపాలైన అశోక్‌నగర్‌కి చెందిన ఆటోడ్రైవర్ పెద్దాడ సురేష్ శనివారం సాయంత్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు ద్వారకా పోలీసులు హత్య కేసుగా నమోదు చేశారు. సీఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు ఈ కేసుపై లోతైన దర్యాప్తు ప్రారంభించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న సురేష్ శనివారం సాయంత్రం ఆరు గంటలు దాటిన తర్వాత మృతి చెందాడు. హత్యకు పాల్పడిన దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. మద్యం దుకాణం ఎదురుగా ఈ ఘటన జరగడంతో ఆ దుకాణంలో సీసీ కెమెరా పుటేజీల ఆధారంగా నిందితులను పోలీసులు గుర్తించారు. శుక్రవారం ఈ ఘటన జరగడానికి ముందు రోజు గురువారం రాత్రి వైన్‌షాపు వెనుక రోడ్డులో పెద్దాడ సురేష్‌కు, నిందితులకు మధ్య గొడవ జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. సురేష్‌పై దాడి చేసిన వారిలో ఆరిలోవకు చెందిన ప్రశాంత్ ఎలియాస్ ప్రసాద్; మధురవాడకు చెందిన సురేష్, రామాటాకీస్ రేసపువానిపాలెంకి చెందిన వినోద్ ఎలియాస్ వినుగా పోలీసులు గుర్తించారు. వీరంతా ఆటోడ్రైవర్లుగా పోలీసుల విచారణలో తేలింది. హత్యకు పాల్పడిన వారి కుటుంబీకులు, బంధువులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఆశీల్‌మెట్ట కూడలిలో రాత్రిపూట తిరిగే మహిళలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. మృతుడి తండ్రి పెద్దాడ అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. శుక్రవారం రాత్రి సెక్షన్ 307 ప్రకారం నమోదుచేసిన కేసును సెక్షన్ 302కింద మార్చినట్లు తెలిపారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని ఆయన చెప్పారు.

ఘనంగా శ్రీపాద కృష్ణమూర్తి వర్ధంతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: కవి సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి 57వ వర్ధంతి కార్యక్రమం బీచ్‌రోడ్‌లోని విశాఖ మ్యూజియంలో శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి మనవడు కల్లూరి శ్రీరామ్, విశ్రాంత అధికారి సిఎస్.రావు, వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, సూర్యారావు, శివరామప్రసాద్, మ్యూజియం క్యూరేటర్ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు. శ్రీపాద కృష్ణమూర్తికి అప్పటి ప్రభుత్వం, ఆంగ్లేయులు, సాహితీ ప్రియులు అందించిన వివిధ బంగారు ఆభరణాల ప్రదర్శన నిర్వహించారు.

విహార యాత్రలో విషాదం

- ★ ఇన్నోవా వాహనంపై బోల్తాపడిన పారిశుద్ధ్య లారీ
- ★ సికింద్రాబాద్‌కు చెందిన నలుగురికి తీవ్ర గాయాలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా అందాలు.. విశాఖ ఉత్సవ్‌ను చూడటానికి వచ్చిన ఓ కుటుంబం అనుకోని సంఘటనతో ఆసుపత్రి పాలైంది. అందరూ గాయాలతో బయటపడటంతో ఊపరి పీల్చుకున్నారు. కరీంనగర్ జిల్లాకు చెందిన రాచకొండ ఆదిబాబు శరత్‌రావు సికింద్రాబాద్‌లో స్థిరపడ్డారు. విశాఖ ఉత్సవ్, నగరంలోని పర్యాటక ప్రాంతాలు చూసేందుకు ఆయన తన భార్య వీణ, కుమార్తె భవజ్ఞ, వ్యక్తిగత సహాయకుడు చరణ్‌తో కలిసి గురువారం విశాఖ వచ్చారు. నగరంలోని ప్రముఖ నక్షత్రాల హోటల్‌లో బస చేశారు. శుక్రవారం అరకు, నగరంలోని పలు పర్యాటక ప్రాంతాలు, విశాఖ ఉత్సవ్‌ను తిలకించారు. శనివారం ఉదయం సింహాచలం అప్పన్నను దర్శించుకుని, హోటల్ ఖాళీ చేసి వెళ్లిపోవాల్సి ఉంది. శనివారం ఉదయం హోటల్ నుంచి ఇన్నోవా వాహనంలో హనుమంతువాక మీదుగా సింహాచలం బయల్దేరారు. చినగదిలి నార్త్ షిర్డీసాయిబాబా ఆలయం కూడలి వద్దకు వచ్చేసరికి పక్క రోడ్డులో ఎదురుగా వేగంగా వస్తున్న పారిశుద్ధ్య లారీ అదుపు తప్పి అక్కడున్న సిగ్నల్ స్తంభాన్ని ఢీకొని వీరు వెళ్తున్న ఇన్నోవాపై తిరగబడింది. దీంతో ఇన్నోవా నుజ్జయ్యింది. అందులోని నలుగురికీ తీవ్ర గాయాలయ్యాయి. డ్రయివింగ్ చేస్తున్న చరణ్ సీటులోనే ఇరుక్కుపోయాడు. మిగిలిన ముగ్గురిని సమీపంలోని అపోలో ఆసుపత్రికి తరలించారు. స్థానికులు సమీపంలో ఉన్న ఓ పొక్లెయిన్‌ను సహాయంతో లారీని తప్పించడంతో చరణ్‌ను బయటకు తీశారు. అతనికి కాలు విరిగిపోయింది. తలకు గాయం కావడంతో 14 కుట్లు వేశారు. శరత్‌రావుకు నుదిటిపై గాయమైంది. ఆయన భార్య వీణకు చేయి విరిగిపోయింది. కుమార్తె భవజ్ఞకు దవడ విరిగిపోయింది. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్.ఐ. అప్పారావు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో నుజ్జయిన కారు







చికిత్స పొందుతున్న శరత్‌రావు, వీణ, భవజ్ఞ



డ్రయివరు సీటులో ఇరుక్కుపోయిన చరణ్

డ్రయివర్ మద్యం మత్తులో ఉన్నాడా?

జి.వి.ఎం.సి. అద్దెకు తీసుకున్న లారీనీ ఓ గుత్తేదారు తిప్పుతున్నాడు. అందులో కాంట్రాక్టు డ్రయివరుగా పెదగదిలికి చెందిన దేముడు పనిచేస్తున్నాడు. మద్యం మత్తులో వాహనం నడుపుతున్నాడనే కారణంతో అతడికి పోలీసులు బ్రీత్ ఎనలైజర్ పరీక్ష నిర్వహించారు. అది 50 మాత్రమే చూపించింది. కె.జి.హెచ్.లో కూడా పరీక్షలు చేయించారు. ముందురోజు ఓ కార్యక్రమంలో మద్యం తాగినట్లు సమాచారం. కమిషనర్ ముడసర్లోవ డంపింగ్ యార్డుకు వస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడున్న ఖాళీ వాహనాలను వెంటనే తరలించాల్సిందిగా అక్కడి అధికారులు ఆదేశించారు. బి.ఆర్.టి.ఎస్.లోని బస్సులు, అంబులెన్స్‌లు మాత్రమే వెళ్లాల్సిన దారిలో వేగంగా పోనిస్తూ ఆటోను ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగింది. తమకు తీవ్ర గాయాలైనా జి.వి.ఎం.సి.కి చెందిన అధికారులు తమకు ఎలాంటి సహకారం అందించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

దుర్వాసన భరించలేకే మద్యం తాగుతున్నారా?

శ్వాస పరీక్షలకు దూరంగా డ్రైవర్లు



కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తోన్న శాశ్వత, పొరుగు, ఒప్పంద చోదకులకు శ్వాస విశ్లేషణ పరీక్షలు నిర్వహించడంలేదు. పాత నగరంలోని ప్రధాన చెత్త తరలింపు కేంద్రంతోపాటు, పెదవాల్తేరులో, ముడసర్లోవ చెత్త కేంద్రాల నుంచి ప్రతి రోజూ ఉదయం 4 గంటలకు డ్రైవర్లు వాహనాలను తీసుకెళుతుంటారు. ఆ సమయంలో వారికి శ్వాస పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించారా లేదా అన్నది నిర్ధరించాల్సి ఉంది. అధికారులు ఇప్పటి వరకూ కనీసం శ్వాస విశ్లేషణ యంత్రాలు సమకూర్చుకోలేదు. జీవీఎంసీలో 278 మంది డ్రైవర్లు చెత్త తరలింపు వాహనాలు నడుపుతుంటారు. వాహనాలు తీసుకెళ్లే సమయంలోనూ, చెత్త లోడింగ్, అన్‌లోడింగ్ సమయంలో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుంది. దీనిని భరించలేని డ్రైవర్లు మద్యం సేవిస్తుంటారు. కార్మికులు సమయానికి వస్తున్నారా లేదా అన్న అంశంపై దృష్టి పెడుతున్న అధికారులు డ్రైవర్లు, సాధారణ ప్రజలకు రహదారి ప్రమాదాల వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేయలేకపోతున్నారు. శనివారం ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో కారును ఢీకొని, దానిపైనే తిరగబడిన జీవీఎంసీ టిప్పర్ డ్రైవర్ మద్యం తాగినట్లు చెబుతుండగా, ప్రమాదంలో గాయాలై, ఆసుపత్రిలో చేరిన అతడు తరువాత పోలీసు స్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు. పోలీసులు కూడా డ్రైవర్ మద్యం సేవించినట్లు ధ్రువీకరించలేదు.

డ్రైవర్‌ను పరిశీలిస్తాం...

విధులకు వచ్చే డ్రైవర్లను కచ్చితంగా పరిశీలిస్తాం. చెత్త తరలింపు కేంద్రం ఇన్‌ఛార్జిలు డ్రైవర్ల పరిస్థితులు గమనించిన తరువాతే వాహన తాళాలు అందజేస్తారు. ఇప్పటి వరకు మద్యం సేవించి వాహనాన్ని ప్రమాదానికి గురి చేసిన ఉదంతాలు లేవు. శనివారం కూడా జరిగిన ప్రమాదంలో డ్రైవర్ మద్యం సేవించలేదని క్లీనర్ చెప్పాడు.

– ఇమంది వెంకటరరావు, మెకానికల్ విభాగం, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు

కిర్రాక్ పుట్టించారే..



ఒకవైపు అలల సవ్వడులు.. మరోవైపు కిర్రాక్ పుట్టించే ఆటపాటలు.. దానికి తగ్గట్లు యువత కేరింతలు.. విశాఖ ఉత్సవ్ చివర్రోజు.. కిర్రాక్ పుట్టించారు. సాయంత్రం నుంచి కార్యక్రమాలు ఒక్కొ క్కటిగా మంచి హుషారెత్తించాయి. నగర ప్రజలు ఉత్సవాలు వీక్షించేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు.

సమ్మోహనం... సమ్మేళనం

న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ, ఆరిలోవ: విశాఖ ఉత్సవ్ ముగింపు వేడుకల్లో జాతర వేదిక ఇటు జానపదం, అటు శాస్త్రీయ నృత్యాలతో హోరెత్తింది. డోనాల్డ్ డక్‌తో బొట్టా నాగేశ్వరరావు నవ్వులు పూయించగా, భక్త ప్రహ్లాద వంటి నృత్యరూపకంతో కళాకారులు ఆధ్యాత్మికత పంచారు. జాతర వేదికపై ముందుగా మహా గణపతి నృత్యరూపకంతో కళాకారులు తమ ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం నగరానికి చెందిన నృత్యకళాకారులు సినీ ఫోక్ పాటలకు అనుగుణంగా హుషారైన స్టెప్పులతో అలరించారు. శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం ప్రాంతానికి చెందిన గ్రామీణ కళాకారులు నాగిని నృత్యాన్ని అదరగొట్టారు. పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు గ్రామానికి చెందిన కళాకారులు మయూర, బుట్టబొమ్మలతో అలరించారు. కీరవాణి ఆర్కెస్ట్రా కళాకారులు హుషారైన పాటలను ఆలపించారు. కుసుమ హరినాథ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీకి చెందిన కళాకారులు భక్తప్రహ్లాద నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. హిరణ్యకసిపుడుగా హరినాథ్, భక్తప్రహ్లాదగా తనూశ్రీ, నర్సింహా అవతారంలో పవన్‌లు తమదైన నటనను ప్రదర్శించి ఆహుతులను రంజింపచేశారు. విశాఖకు చెందిన కళాకారులు తీన్‌మార్‌తో హోరెత్తించారు.



కృష్ణాముకుందా మురారే...



జానపద విన్యాసం...



ఉగ్ర నరసింహుడు



మంటపుట్టించారు...

శ్రీరామచంద్రుని సంగీతం.. షణ్ముఖ ప్రియ గానామృతం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : విశాఖ ఉత్సవాల చివరి రోజు సంగీత, వినోద కార్యక్రమాలు ఆసక్తికరంగా సాగాయి. చివరి రోజు కావడంతో శనివారం రాత్రి విశాఖ ఉత్సవాలకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సందర్శకులతో బీచ్‌రోడ్ శనివారం రాత్రి జన సంద్రమైంది. ప్రధాన వేదిక వద్ద వినోద కార్యక్రమాల్లో భాగంగా శ్రీరామచంద్ర, బాలివుడ్ సంగీత దర్శకులు ప్రీతం తమ గానామృతంతో శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశారు. షణ్ముఖ ప్రియ హిందీ, తెలుగు పాటలతో రక్తికట్టించారు. సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినుల బృందం 60 రకాల వాయిద్య పరికరాలతో భారతీయ సంప్రదాయ నృత్య రీతులను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఉత్సవాలను నూతన సంవత్సరం వరకు కొనసాగిస్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు.





ఆట.. పాట...

విజేతలు వీరే..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : విశాఖ ఉత్సవాల ముగింపు సందర్భంగా చివరి రోజైన శనివారం మంత్రులు గంటా శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, కామినేని శ్రీనివాస్, కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ తదితరుల చేతుల మీదుగా డ్రా తీశారు. దాదాపు రూ.25 లక్షల విలువైన బహుమతులకు విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా బ్రిజా కారును 054733 కూపన్ నంబరు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌ను ప్రేమ్‌కుమార్ (031379 కూపన్ నెంబరు) గెలుచుకున్నారు. 50 గ్రాముల బంగారాన్ని మధు (కూపన్ నంబరు 032035) గెలుచుకున్నారు. శ్రీలంక, మలేషియా, సింగపూర్ విదేశీ యానానికి ముగ్గురు విజేతలు ఎంపికయ్యారు. ఆర్.జైస్వాల్ (019808), కె.సత్యవతి (కూపన్ నంబరు 008815), వనజాక్షి (కూపన్ నంబరు 054092) గెలుచుకున్నారు. వీరితోపాటు హెలీ టూరిజానికి 160 మంది, ఐఫోన్లకు 5గురు, ఇతర బహుమతులకు విజేతలను డ్రా ద్వారా ఎంపిక చేశారు. ట్రెజర్ హంట్ విజేతలుగా మొదటి బహుమతి రూ.50వేలను షాలిమాథింసా, ద్వితీయ బహుమతి రూ.30వేలను అంకిత్‌కుమార్, తృతీయ బహుమతి రూ.20వేలను ఆదిత్యారావు గెలుచుకున్నారు. బహుమతుల ఎంపిక కార్యక్రమంలో స్పాన్సర్లుగా వ్యవహరించిన సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, కంకటాల అధినేత మల్లికార్జునరావు, గంగవరం పోర్టు, శ్రీలంక ఎయిర్ లైన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. కళాంజలి వస్త్రాలయం అందించే బంగారు ఆభరణాల డ్రాలో సుధీర్ (002085) విజేతగా నిలిచారు. విజేతకు రూ.3.75లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను అందిస్తారు. డ్రాలో కళాంజలి మేనేజర్ సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజేతలను ఎంపిక చేస్తున్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు...



విజేతకు ఇవ్వనున్న కారు



విన్యాస వీక్షణం...



అభిమానుల జోష్..

పెందుర్తి

గ్రామాల్లో స్వచ్ఛతకు పెద్దపీట

పరవాడ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని గ్రామస్వచ్ఛతకు పెద్దపీట వేయాలని మండల ప్రత్యేకాధికారి విజయప్రసాద్ అన్నారు. శనివారం రావాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులంతా శ్రమించి శతశాతం లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో కరుణకుమారి, ఈవో ఆర్డీ హేమసుందర్రావు, వెలుగు అధికారి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు..

పెందుర్తి, న్యూస్‌టుడే: ఏపీ ఈపీడీసీఎల్ విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ పరిధిలోని అన్ని బిల్లు వసూలు కేంద్రాలు ఆదివారం పనిచేస్తాయని పెందుర్తి ఏడీఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు బిల్లులను విద్యుత్తు రెవెన్యూ కార్యాలయం, పెందుర్తి సబ్ స్టేషన్, రాజీవ్ ఈపీడీసీఎల్ కౌంటర్లతోపాటు నగరంలోని అన్ని ఇ-సేవ, మీ-సేవ కేంద్రాల్లో చెల్లించవచ్చని పేర్కొన్నారు.

అలరించిన వేడుకలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గాలిభీమవరంలోని ఆచార్య, డీఈడీ, బీఈడీ కళాశాల, ఆర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాలలు ఉమ్మడిగా ఏర్పాటు చేసిన ముందస్తు నూతన సంవత్సర వేడుకలు అలరించాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కేకును కోసి అధ్యాపకులకు తినిపించారు. ఈ సందర్భంగా ముద్రించిన 2018 సంవత్సర క్యాలెండర్‌ను కళాశాలల ప్రిన్సిపాళ్లు రంగరాజు, సతీష్ ఆవిష్కరించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాళ్లు రంగరాజు, సతీష్

జన్మభూమి విజయవంతానికి సహకరించాలి

పెందుర్తి: జనవరి 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అయిదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం విజయవంతం కావడానికి మండల స్థాయి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ నారాయణరావు కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు అవగాహన సమావేశం జరిగింది. ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారిణి ప్రసన్నవాణి జన్మభూమి షెడ్యూల్‌ను తెలియజేశారు. 2న గుర్రమ్మపాలెం, ఎస్ఆర్‌పురం, 3న వాలిమెరక, రాజయ్యపేట, 4న గొరపల్లి, జంగాలపాలెం, 5న ముదపాక, సరిపల్లి, 6న రాంపురం, పినగాడి, 7న పెదగాడి, చింతలగ్రహారం, 8న గవరపాలెం, చింతగట్ల, 9న జెర్రిపోతులపాలెం గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహించనున్నట్లు వివరించారు.

పరవాడ: జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి అధికారులంతా పక్కాప్రణాళికతో సన్నద్ధం కావాలని మండల ప్రత్యేకాధికారి విజయప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ

ఘనంగా దీనుల క్రిస్మస్ పండగ

పెందుర్తి: మదర్ థెరిసా ఎవర్ గ్రీన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పెందుర్తిలో దీనుల క్రిస్మస్ పండగ నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో భిక్షకులు, అంధులు, కుష్ఠువ్యాధిగ్రస్థులకు దుస్తులు, మూడు చక్రాల కుర్చీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధినేత కె.ప్రసాదరావు, ఆర్‌బీ స్వామి, తెదేపా నాయకులు శరగడం చినఅప్పలనాయుడు, పీలా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



నిర్వాహకులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బండారు

ప్రాధాన్యతల వారీగా సమస్యల పరిష్కారం

'ఈనాడు' ఫోన్‌ఇన్ కార్యక్రమానికి స్పందన

వేపగుంట, న్యూస్‌టుడే

'పెందుర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న జీవీఎంసీ వార్డుల విస్తీర్ణం ఎక్కువ. అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు ఏమూలలకు చాలడంలేదు. అత్యవసరమైన చోట ముందుగా నిధులు వెచ్చించి రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నాం. చిన్న పనులు చేయడానికి కూడా నిధులు విడుదల కావడం లేదు. దీంతో పనులు ఆలస్యంగానే జరుగుతున్నాయి. మురుగు, వీధి దీపాలు, మంచినీటి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామ'ని అన్నారు జోన్-6 జడ్సీ ఎన్.శివాజీ. 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి స్పందన లభించింది. జోనల్ కమిషనరు ఫోన్‌లో ప్రజలు చెప్పిన సమస్యలను స్వీకరించి సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న: 72వ వార్డు సింహపురికాలనీ శివారులో 60 ఇళ్లు ఉన్నాయి. దశాబ్దాల క్రితం మేము ఇక్కడికి వచ్చాం. పంచాయితీ హయాంలో వేసిన రహదారులు గోతులమయమై ప్రమాదకరంగా మారాయి. రహదారులు నిర్మించి సమస్యను పరిష్కరించండి.

– చొక్కా కృష్ణమూర్తి, సింహపురికాలనీ

?: 70వ వార్డు చినముషిడివాడ గ్యాస్ గోదాము ఎదురుగా రహదారిని సగం నిర్మించి వదిలేశారు. వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వెంటనే మిగిలిన భాగాన్ని నిర్మించండి. **– చంద్రశేఖర్, చినముషిడివాడ**

?: 70వ వార్డు సుజాతనగర్ వద్ద 80 అడుగుల రహదారిని ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్నారు. దీనికి అనుబంధంగా ఉన్న అనుసంధాన రహదార్లు అధ్వానంగా ఉన్నాయి. కాలనీవాసులు రాకపోకలు సాగించలేక ఇబ్బందులు పడుతున్నారు.

– నాగరాజు, సుజాతనగర్



శ్రీనివాసనగర్ వద్ద కాలువలు పాడైపోయిన దృశ్యం

? : 70వ వార్డు లక్ష్మీపురంలో ఏ వీధిలోనూ రహదారులు సరిగాలేవు. కొన్ని వీధుల్లో నడవలేని విధంగా ఉన్నాయి. గణేశ్‌కాలనీలోని రహదారి దారుణంగా మారింది. వెంటనే రహదార్లను నిర్మించండి. **– సురేశ్, శ్రీనివాస్, లక్ష్మీపురం**

? : 70వ వార్డు కృష్ణరాయపురంలో కాలువలు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. **– బి.కృష్ణారావు, ఎన్.సూర్యనారాయణమూర్తి, సుబ్బారావు, కృష్ణరాయపురం**

?: 72వ వార్డు శ్రీనివాసనగర్ కాలనీలో చాలా చోట్ల కాలువలు లేక మురుగునీరు రహదారులపై ప్రవహిస్తోంది. పంచాయితీ కాలంలో వేసిన రహదారులు అధ్వానంగా మారాయి. **– ఎస్.రాములు, భాస్కరరావు, శ్రీనివాసనగర్**

?: 4ఏళ్లుగా సుజాతనగర్‌లో నివశిస్తున్నాం. మా కాలనీలో రోడ్లు, కాలువలు నిర్మించలేదు. వీధి. దీపాలు సక్రమంగా వెలగడంలేదు. **– ఎంఎస్.రాజు, సుజాతనగర్**



ఫోన్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జడ్సీ ఎన్.శివాజీ

ప్ర : 70వ వార్డు సుజాతనగర్ సీ-1జోన్ పార్కు పక్కన కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరై రెండు సంవత్సరాలు పూర్తయింది. గుత్తేదారుడ్ని అడుగుతుంటే విద్యుత్తు స్తంభం అడ్డుగా ఉందని చెబుతున్నాడు. దీనిపై మీకు పలుమార్లు ఫిర్యాదు చేశాం. అయినా సమస్య పరిష్కారం కాలేదు. కల్వర్టు పూర్తయితే మా కాలనీతోపాటు పక్కనున్న మరో రెండుకాలనీల ప్రజల రాకపోకలకు ఉపయోగకరంగా ఉంటుంది. **– వర్మ, సుజాతనగర్ సీ–1జోన్**

జడ్సీ: నేను స్థలాన్ని పరిశీలించిన తరువాత వెంటనే ఇంజినీరింగ్ విభాగ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించా. ఇప్పటి వరకు పని ఎందుకు కాలేదో తెలుసుకుంటా. అవసరమైతే స్తంభాన్ని పక్కకు జరిపించాలని విద్యుత్తు శాఖ అధికారులకు లేఖ రాసి సమస్యను పరిష్కరిస్తాం.

ప్ర : 70వ వార్డు అశోక్‌నగర్‌లో పారిశుద్ధ్య సిబ్బంది సరిగా పని చేయడం లేదు. అక్కడక్కడ కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. సూపర్‌వైజరు పర్యవేక్షణ లేదు. అడిగే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని సమాధానం ఇస్తున్నారు. **– బి.సన్యాశిరావు, అశోక్‌నగర్**

జడ్సీ: పారిశుద్ధ్య కార్మికులు తమకు కేటాయించిన నిధులను తప్పని సరిగా పూర్తి చేయాల్సిందే. ఎవరైనా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటా. మీ ప్రాంతంలోని సిబ్బందిపై తక్షణం చర్యలు తీసుకుంటాం.

జడ్సీ: జోన్ పరిధిలోని అన్ని కాలనీల్లో రోడ్లు, కాలువలు పెద్ద ఎత్తున నిర్మించాల్సి ఉంది. ఈ ఏడాది బడ్జెట్‌లో వచ్చిన నిధులతో అత్యవసరమైన ప్రదేశాలను గుర్తించి పనులు చేపట్టాం. ప్రస్తుతం ఫోన్‌ఇన్ కార్యక్రమం ద్వారా నా దృష్టికి వచ్చిన సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు చేయించి కొత్త బడ్జెట్‌లో నిధుల కేటాయింపునకు చర్యలు తీసుకుంటాం. కొత్త రోడ్లు, కాలువలు నిర్మించడానికి మరో మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది.



సత్యసాయికాలనీలో వెలగని వీధిదీపం



70వవార్డు సీ-1జోన్ పార్కు పక్కన అభివృద్ధికి నోచుకోని కల్వర్టు

ప్ర : 70వ వార్డు టీచర్స్‌లేఅవుట్ శివారులో ఆరు ఇళ్లు దూరంగా ఉన్నాయి. వాటికి మంచినీటి ట్యాంకరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మాకు కుళాయి సదుపాయం కూడా లేదు. ట్యాంకరు డ్రైవరుని అడుగుతుంటే అధికారులు చెప్పాలని అంటున్నాడు. **– వి.సుబ్బారావు, టీచర్స్‌లేఅవుట్, సుజాతనగర్**

జడ్సీ: ట్యాంకరు మీ ప్రాంతంలోని ఆరు ఇళ్లకు ఎందుకు వెళ్లడం లేదనే విషయమై ఆరా తీస్తాం. వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.

?: గోశాల దరి బాలాజీనగర్‌లో 33ఎ/1, దాని పక్కనున్న మరో వీధి దీపం చాలా రోజులుగా వెలగడం లేదు. రాత్రిళ్లు అంధకారంతో రాకపోకలకు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు.

– భాను, గోశాలదరి బాలాజీనగర్

? : కృష్ణరాయపురం దరి 83ఎ/11/11 స్తంభానికి ఉన్న వీధి దీపం చాలా రోజులుగా వెలగడంలేదు. పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. **– సుబ్బారావు, కృష్ణరాయపురం**

?: ప్రహ్లాదపురం దరి సత్యసాయికాలనీని 22ఎ/8 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడంలేదు. ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదు. **– బమ్మిడి కృష్ణారావు, సత్యసాయికాలనీ**

?: శ్రీనివాసనగర్‌లో ఎస్ఎస్-2 ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న వీధిలో వీధి దీపాలు పనిచేయడం లేదు. వెంటనే దీపాలు వెలిగించాలని కోరుతున్నాం. **– శ్రీధర్‌రాజు, శ్రీనివాసనగర్**

జడ్సీ: మీ ప్రాంతాల్లోని వీధి దీపాలు వెలగకపోవడానికి కారణాలను పరిశీలిస్తాం. వెంటనే సిబ్బందితో మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

పెందుర్తి

గోపాలపట్నంలో సినిమాలు
నరసింహా: **ఒక్క క్షణం,** శ్రీనరసింహా: **2 కంట్రీస్,** సుకన్య: **10 (టెన్),** సౌజన్య: **హలో,** శంకర: **ఎంసీఏ,** సత్యం: **ఒక్క క్షణం,** మౌర్య: **ప్రోజెక్ట్-2**

గాజువాకలో సినిమాలు
కన్య: **ఎంసీఏ,** శ్రీకన్య: **2 కంట్రీస్,** శ్రీకన్య హెవెన్ : **ప్రోజెక్ట్-2,** లక్ష్మీకాంత్: **ఒక్క క్షణం** లక్ష్మి: **ఒక్క క్షణం** విశేష్: **ఒక్క క్షణం,** మినీ మోహినీ: **మామ ఓ చందమామ,** మోహినీ (35ఎంఎం): **హలో,** మోహినీ (70ఎంఎం): **టైగర్ జిందాహై**

సినిమాలు
లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: **ఎంసీఏ**
స్క్రీన్ 2: **హలో, ఒక్క క్షణం**

'ఫార్మా పరిశ్రమల్లో భద్రత శూన్యం'

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా పరిశ్రమల్లో భద్రత పట్ల యజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని పరవాడ మండల అఖిల పక్షనేతలు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రమాదం సంభవించిన కోరి ఆర్గానిక్స్ ఫార్మా పరిశ్రమను తెదేపా నేతలు కన్నూరు వెంకటరమణ, పైలా సన్యాసి రాజు, రొంగలి గోపాలకృష్ణ, వర్రి పరదేశినాయుడు, పైలా రామారావు, తదితరులు సందర్శించారు. ప్రమాదం జరిగిన బ్లాకులోని ప్రొడక్షన్ బ్లాక్‌పై అంతస్థులో శ్లాబ్ నిర్మాణం జరుగుతుండగా కింద అంతస్థులో గచ్చును మిథనాల్‌తో శుభ్రం చేస్తున్నామని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. రియాక్టర్ పేలడం వల్లే శబ్దం వచ్చిందని ఆరోపించారు. పరవాడ, దువ్వాడ, గాజువాక పోలీసులు పరిశ్రమ వద్ద పహారా నిర్వహించారు.



పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడుతున్న సౌత్ ఏసీపీ, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఫ్యాక్టరీస్ ప్రసాద్

నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాల అమలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

పెందుర్తి, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికి నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఇంటింటికీ తెదేపా ముగింపు కార్యక్రమం శనివారం పెందుర్తి కూడలి వద్ద ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ప్రజల కష్టనష్టాలు, సంక్షేమ పథకాల అమలుతీరును తెలుసుకునేందుకు చంద్రబాబు నేతృత్వంలోని తెదేపా ప్రభుత్వం అక్టోబర్ 2వ తేదీన ప్రారంభించిన ఇంటింటికీ తెదేపా కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా నమోదు చేసుకున్న వివరాలతో రాబోయే జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు పంపిణీ చేస్తామన్నారు. 33వేల రేషను కార్డుల పంపిణీకి రంగం సిద్ధం చేశామన్నారు. తెదేపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెందుర్తి నియోజకవర్గంలో అనూహ్య అభివృద్ధి జరిగిందన్నారు. కాపులను బీసీ జాబితాలో చేర్చడంతో, వారు తమ మాట వినరని భావించిన వైకాపా నేతలు ఎస్సీ వర్గాలను రెచ్చగొడుతూ కులాల కుంపటి రాజేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ రాబోయే జన్మభూమి కార్యక్రమం ద్వారా మరో పండగకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తొలుత ఎమ్మెల్యే బండారు, నాయకులు పెందుర్తి కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ , తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పీలా శ్రీనివాసరావు, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు శరగడం చినఅప్పలనాయుడు, పరవాడ, సబ్బవరం జెడ్పీటీసీలు పైలా జగన్నాథరావు, గేదెల సత్యనారాయణ, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ కొటాన అప్పారావు, విశాఖ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొర్లె రామకృష్ణ, మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, డెయిరీ డైరెక్టర్ శరగడం శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆనందంగా వేడుకలు చేసుకోండి

పెందుర్తి: నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ప్రజలు ఆనందంగా సంబరాలు జరుపుకోవాలని ఏసీపీ లంక అర్జున్ సూచించారు. శనివారం పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో పెందుర్తి సీఐ జూరెడ్డి మురళి, కంచరపాలెం సీఐ చంద్రశేఖర్, ఎస్ఐలు నూతన సంవత్సరం సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. అర్జున్ మాట్లాడుతూ ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకల్లో మద్యం తాగి వాహనాలు నడిపేనా, వాహనాలపై విచ్చలవిడిగా తిరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 8గంటల నుంచి జనవరి 1వ తేదీ ఉదయం 5గంటల వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు..

హోటళ్లు, మద్యం దుకాణాలు పది గంటలకు మూయాల్సిందే

సబ్బవరం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఈనెల 31న రాత్రి పది గంటలలోపు హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, మద్యం దుకాకణాలు మూయాల్సిందేనని సబ్బవరం ఎస్సై ఎన్.ప్రభాకరరెడ్డి అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్

పెందుర్తి: జెర్రిపోతులపాలెం ఘటనలో బాధితులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్ చేసింది. చలో పెందుర్తి కార్యక్రమంలో భాగంగా శనివారం పెందుర్తి జూనియర్ కళాశాల ఎదురుగా బహిరంగ సభ నిర్వహించారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి మాట్లాడారు. జెర్రిపోతులపాలెంలో దళితుల భూములకు సంబంధించి తహసీల్దార్, ఆర్డీవో నిబంధనలు పాటించలేదన్నారు. బాధిత దళిత మహిళలకు రూ. 10లక్షల పరిహారం ఇవ్వాలని, గతంలో తీసుకున్న భూమికి బదులుగా ఒక్కొక్కరికీ ఎకరం చొప్పున భూమి ఇవ్వాలని, తక్షణమే ఎన్టీఆర్ గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెందుర్తి సీఐ జె.మురళి ఆధ్వర్యంలో ఎస్ఐ మన్మథరావు, సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడాల సుబ్బారావు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సుబ్బన్న, కేవీపీఎస్ నగర అధ్యక్షుడు టి.చిరంజీవి, కార్యదర్శి ఆర్పీ రాజు, సీపీఎం నగర కార్యదర్శి గంగారామ్, జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, అనంతలక్ష్మీ, బీవీ రమణి పాల్గొన్నారు.



ఐక్యత ప్రదర్శిస్తున్న కేవీపీఎస్, సీపీఎం నాయకులు

కారు నుంచి ఎగసిన మంటలు

వేపగుంట, న్యూస్‌టుడే : కారు నుంచి హఠాత్తుగా మంటలు ఎగసిన సంఘటన శనివారం వేపగుంట కూడలిలో చోటు చేసుకుంది. నగరంలోని రామ్‌నగర్‌కు చెందిన శశిరేఖ కొత్తమండలం దెందేరులో ఎస్‌బీఐ బ్రాంచి మేనేజరుగా పని చేస్తున్నారు. శనివారం విధులు ముగించుకుని దెందేరు నుంచి రామ్‌నగర్‌కు కారులో బయలుదేరారు. వేపగుంట కూడలికి వద్దకు వచ్చేసరికి కారు ముందు భాగం నుంచి హఠాత్తుగా మంటలు వచ్చాయి. షాక్‌కు గురైన ఆమె వెంటనే కారుని ఆపి బయటకు వచ్చేశారు. స్థానికులు నీరు, ఇసుకను పోసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కారు పాక్షికంగా దగ్ధమైంది. స్థానికులు శశిరేఖకు సపర్యలు చేసి ధైర్యం చెప్పారు. బ్యాటరీలో సమస్య ఏర్పడటం వల్ల మంటలు చెలరేగి ఉంటాయని స్థానిక మెకానిక్‌లు అంటున్నారు.



కారు నుంచి మంటలు రేగుతున్న దృశ్యం

విరాళమిచ్చి..వేడుకలు చేసి..



న్యూహోప్ హోమ్‌లో పిల్లలతో విద్యార్థినులు

పెందుర్తి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సుజాతనగర్‌లోని రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయిని రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో కొత్తవలస మండలం బలిఘట్టంలోని న్యూహోప్ గ్రామీణ లెప్రసీ ట్రస్ట్‌లోని పిల్లలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులంతా కలిసి పోగేసిన రూ. 45వేల విరాళాన్ని డీడీ రూపంలో అందజేశారు. పిల్లలకు రాత సామగ్రి, తినుబండారాలు పంపిణీ చేశారు. ఉత్తరాంధ్ర జోనల్ ఇంఛార్జ్ వెంకటేశ్, డీన్ వసంత, డివిజనల్ డీన్ కె.రమ్య, తదితరులు పాల్గొన్నారు.

★ పెందుర్తిలో భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ జె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలు జరిగాయి. ఈ విద్యార్థులు, ఉపాధ్యాయులు కేకు కత్తిరించి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని జి.సునీతదేవి, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రరాజుకు నివాళి



రామరాజుని పరామర్శిస్తున్న ఎంపీ ముత్తంశెట్టి

వేపగుంట, న్యూస్‌టుడే : తెదేపా సీనియర్ నాయకులు స్వర్గీయ అడ్డాల రామచంద్రరాజు తెదేపాకు చేసిన సేవలు మరువరానివని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. రామచంద్రరాజు సంతాప సభను శనివారం నాయుడుతోట దరి రవినగర్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అడ్డాల రామచంద్రరాజు చిత్రపటానికి నివాళి అర్పించారు. కుమారుడు అడ్డాల రామరాజును పరామర్శించారు. కార్యక్రమంలో గంట్ల పెంటారావు, గంట్లదేముడు, రాపర్తికన్నా, శానాపతి శంకర్రావు, సతివాడ శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.



గెలిచి... 2017 నిలిచె..!



ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సులో...



హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు (జి.ఐ.ఎస్.-17)లో పాల్గొనడానికి మహిళా పారిశ్రామికవేత్త, కె.ఎస్. ప్రిన్స్‌టన్ రబ్బర్ ఇండస్ట్రీస్ నిర్వాహకురాలు **నీతపూడి స్వర్ణలత**కు అవకాశం వచ్చింది. ఈమె టైర్ల వ్యర్థాల నుంచి రబ్బరు పొడిని తీసి, తారులో కలిపి తిరిగి టైర్ల తయారీకి వినియోగించే పరిశ్రమను నడుపుతున్నారు. ఈ రంగంలో ఇప్పటి వరకు మహిళలు లేకపోవటం విశేషం. భవిష్యత్తులో తన పరిశ్రమను విదేశాల్లోనూ విస్తరిస్తామని స్వర్ణలత పేర్కొన్నారు.

2017 విజయాలు

ఈ ఏటి విజయాలే... రేపటికి స్ఫూర్తి

2017లో వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారి విజయాలు

కృషి ఉంటే మనుషులు రుషులవుతారంటూరు. సాధనతో సాధించలేనిదంటూ ఏమీ లేదు. మరికొద్ది గంటల్లో ముగియబోతున్న 2017లో మన నగరవాసులు విభిన్న రంగాల్లో అద్భుత విజయాలు సాధించారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. ఆ విజయగాథలను మరోసారి నెమరేసుకుందాం....

- న్యూస్‌టుడే, గాజువాక, ఎంవీపీకాలనీ, సింధియా


కవి సమ్మేళనంలో ప్రతిభ...



హైదరాబాద్‌లో జరిగిన తెలుగు మహాసభల్లో భాగంగా నిర్వహించిన కవయిత్రుల సమ్మేళనంలో నగరానికి చెందిన రచయిత్రి **శ్రీమణి**కి అవకాశం దక్కింది. రవీంద్ర భారతి డాక్టర్ యశోదారెడ్డి ప్రాంగణంలోని బండారు అచ్చమాంబ వేదికపై ఈమె కవితా పఠనం చేశారు. ఆమె ప్రతిభకు ఘనసత్కారం లభించింది. ఎంవీపీకాలనీకి చెందిన శ్రీమణి ఇప్పటివరకు సుమారు 15కు పైగా పురస్కారాలు అందుకున్నారు. తెలుగు భాషకు పెద్దపీట వేస్తూ... ఈమె రాసిన కవితలు పలువర్గాల్ని మెప్పిస్తున్నాయి.

ప్రపంచస్థాయిలో 5వ స్థానం...





ఆర్టిస్టిక్ స్కేటింగ్‌లో రాణిస్తూ అనేక పతకాలను అందుకున్న **బి.అన్మిష** ఈ ఏడాది మొదటిసారిగా ఐస్ స్కేటింగ్‌లో జాతీయ స్థాయిలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. చైనాలో జరిగిన ప్రపంచ ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీల్లోనూ సత్తా చాటి 5వ స్థానంలో నిలిచింది. ఎంవీపీకాలనీకి చెందిన ఈమె పదోతరగతి చదువుతోంది. ఇప్పటివరకు ఆర్టిస్టిక్ స్కేటింగ్‌లో ఫిగర్, ఫ్రీస్టైయిల్, ఇన్‌లైన్ విభాగాల్లో 44 బంగారు పతకాలు, 19 రజత పతకాలు, 10 కాంస్య పతకాలు గెలుచుకుంది. ప్రపంచస్థాయి స్కేటింగ్ పోటీల్లో మొదటిస్థానం సాధించాలన్నదే తన లక్ష్యమని పేర్కొంది.

జాతీయస్థాయిలో బంగారుపతకం...






ఆర్టిస్టిక్ స్కేటింగ్‌లో **వేణువర్ధన్** ఈ ఏడాది జాతీయ స్థాయి పోటీల్లో ఫ్రీస్టైయిల్‌లో బంగారు పతకాన్ని సాధించాడు. ప్రపంచస్థాయి ఆర్టిస్టిక్ పోటీలకు ఎంపికై... ఫ్రీస్టైయిల్ విభాగంలో దేశం తరపున ప్రాతినిధ్యం వహించి 17వ స్థానంలో నిలిచాడు. దిల్లీలో జరిగిన జాతీయస్థాయి ఐస్ స్కేటింగ్ పోటీల్లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఫిగర్, ఫ్రీస్టైయిల్, ఇన్‌లైన్ విభాగాల్లో 13 బంగారు పతకాలు, 28 రజత పతకాలు, 28 కాంస్య పతకాలు గెలుచుకున్నాడు. జాతీయస్థాయి, ప్రపంచ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించటమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు వేణువర్ధన్ తెలిపాడు.

ఉన్నత శిఖర 'మనోజ్'





ప్రపంచంలో ఎత్తైన ఎవరెస్టు పర్వతాన్ని (లాట్స్ ప్రదేశాన్ని) అధిరోహించిన ఇండియన్ నేవీ బృందంలో గాజువాక యువకుడు ఆడారి మనోజ్‌కుమార్ ఉన్నారు. ఈయన ముంబైలో ఇండియన్ నేవీ(వెస్టర్న్)లో మెడికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. తొలినుంచీ ట్రెక్కింగ్, సాహస ప్రదర్శనలంటే ఆసక్తి చూపే మనోజ్‌లోని ఉత్సాహం, పట్టుదలను గుర్తించిన అధికారులు ఎవరెస్టు అధిరోహణకు అవకాశం కల్పించారు. 24 మంది సభ్యులు ఓ బృందంగా నేపాల్ ఖాట్మండ్ బేస్ క్యాంపు నుంచి అధిరోహణకు బయలుదేరారు. వారిలో కేవలం 11 మంది మాత్రమే అనుకున్న లక్ష్యాన్ని (8,516 మీటర్ల ఎత్తైన మంచు పర్వతం) చేరుకున్నారు. లక్ష్యానికి చేరిన వారిలో మనోజ్ ఒకరు.

బహుముఖ ప్రజ్ఞాశాలి.... మోనిక



ఆంధ్రప్రదేశ్ స్మార్ట్ విలేజ్, యూనివర్సిటీ ఆఫ్ బర్లీ్క (కాలిఫోర్నియా) సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహించిన ఓపెన్ ఇన్నోవేషన్ హేక్‌థాన్-2017 పోటీల్లో గాజువాకకు చెందిన వాయిలపల్లి మోనిక ద్వితీయ స్థానం సాధించారు. కాకినాడ జేఎన్‌టీయూలో మెకానికల్ ఇంజినీరింగ్ నాలుగో ఏడాది చదువుతున్న ఈమె ప్రముఖుల ప్రశంసలందుకుంది. దేశంలోని పలు ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీల్లో కాకినాడ జేఎన్‌టీయూ విద్యార్థుల బృందం ముందు వరుసలో నిలిచింది. 'సమాజానికి ఉపకరించే నూతన ఆవిష్కరణలు' అంశంపై పోటీలు జరిగాయి. ఐబీఎం వాట్సాప్ కైనిటైజ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి రొయ్యల పెంపకంలో అధిక దిగుబడులు సాధించడం ఎలా... అనే ప్రాజెక్టును వీరు వివరించారు. ప్రతిభ చూపిన బృందంలో మోనిక ఒకరు.

చదరంగంలో చిచ్చరపిడుగు...






గాజువాకకు చెందిన చిన్నారి **ఎం.సాహితీవర్షిణి** ఉజ్బెకిస్థాన్‌లోని తాష్కెంట్‌లో జరిగిన ఆసియా యూత్ చెస్ ఛాంపియన్ షిప్ అండర్-10 పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించింది.

★ బ్రెజిల్‌లో జరిగిన ప్రపంచస్థాయి (అండర్-10) చెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సత్తా చాటి ఔరా..! అనిపించింది. గాజువాక వుడాకాలనీకి చెందిన హెచ్‌పీసీఎల్ సీనియర్ అధికారి లోకేశ్వరరావు, జయశ్రీవల్లీ దంపతుల కుమార్తె సాహితీ.

అదరగొట్టిన అన్నాచెల్లెలు...

గ్రీసు దేశంలోని థెస్సలోన్నికిలో 2017 అక్టోబరులో యునైటెడ్ ప్రపంచ స్థాయి లిటిల్ మిస్, లిటిల్ మిస్టర్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ప్రపంచంలోని 25 దేశాల నుంచి మొత్తం 68 బాలల బృందాలు పాల్గొన్నాయి. మనదేశం నుంచి ఆరుగురు బాలలు పోటీలకు వెళ్లారు. ఆ ఆరుగురిలో ఒకే ఒక్క బాలుడు.. ఈఎన్‌సీ పరిధిలో కమాండర్ పి.రవికుమార్ తనయుడు **పల్నాటి ధ్రువ్(14).** విజయనగరం కోరుకొండ సైనిక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న ధ్రువ్‌కి మాస్టర్ టీన్, మిస్టర్ కైండ్‌నెస్ పురస్కారాలు దక్కాయి. రవికుమార్ కుమార్తె **పల్నాటి దిశ**కు బాలికల విభాగంలో సెకెండ్ రన్నర్ పురస్కారం లభించింది.





జాగృతియాత్ర వచ్చిందోచ్..

ఆటోనగర్, న్యూస్‌టుడే: యువత సేవమార్గంలోకి వస్తే.. దేశం సుభిక్షమవుతుందని అక్షయపాత్ర ఫౌండేషన్ విశాఖపట్నం అధ్యక్షులు నిష్కించిన భక్తదాస అన్నారు. శనివారం ఆటోనగర్ బి-బ్లాకులో అక్షయపాత్ర ఫౌండేషన్ సందర్శించిన జాగృతి యాత్ర బృందంతో భక్తదాస మాట్లాడారు. అపరిమిత ఆహారం.. అపార విద్య నినాదంతో 8 మంది వంట మనుషులతో ప్రారంభమైన అక్షయపాత్ర ఫౌండేషన్ నేడు దేశవ్యాప్తంగా 16 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తోందన్నారు. యాత్ర సభ్యులైన యువతీ, యువకులు అక్షయపాత్రలో పలు విభాగాలను పరిశీలించారు. ఫైన్‌ఆర్ట్స్ విద్యార్థులు అక్షయపాత్ర పనితీరు నమూన చిత్రాలుగా గీశారు. ఫౌండేషన్ హైదరాబాద్ అధ్యక్షులు సత్యగౌర చంద్రదాస ప్రతినిధులు యదురాజా దాస, రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిష్కించిన భక్తదాస



హాజరైన జాగృతి యాత్ర సభ్యులు

మిస్టరీగా మారిన రోడ్డు ప్రమాదం

హత్యాయత్నంగా అనుమానం

ఈనాడు, విశాఖపట్నం: నగర శివారులో కంబాలకొండకు దగ్గరలో జాతీయ రహదారిపై ఈ నెల 25న ఉదయం 10.45 గంటలకు జరిగిన ఒక రహదారి ప్రమాదం మిస్టరీగా మారింది. ఇది హత్యాయత్నమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మురళీనగర్‌కు చెందిన శ్రీనివాసరావు కారులో పీఎంపాలెంవైపు వెళ్తుండగా.. అదే మార్గంలో ఏపీ 29ఎక్యూ 1196 నెంబరు ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకులు మహ్మద్ అఫీజ్, శివశంకర్.. కారును ఢీకొట్టారు. అదుపు తప్పిన ద్విచక్రవాహనం వేగంగా వెళ్లి విభాగినిని ఢీకొంది. అఫీజ్, శివశంకర్ తీవ్ర గాయాలతో రోడ్డుపైనే కుప్పకూలిపోయారు. వీరిని చూసేందుకు శ్రీనివాసరావు కారు దిగి వారి వద్దకు వచ్చారు. అనంతరం ఏం జరిగిందో.. శ్రీనివాసరావు కూడా తీవ్ర గాయాలతో స్పృహ లేని స్థితిలో రహదారిపై పడిపోయారు. ఆ రోజు ట్రాఫిక్ ఎస్.ఐ. సురేశ్ ఆ ముగ్గురినీ తొలుత విమ్స్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం శ్రీనివాసరావు బంధువులు ఆయన్ను అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. తమది వన్‌టౌన్ ప్రాంతమని, కేజీహెచ్‌లో చేర్చాలని యువకులు కోరడంతో వీరిని అక్కడికి తరలించారు. వీరు ప్రస్తుతం కేజీహెచ్‌లోనే ఉన్నారు. అఫీజ్ నేటికీ మాట్లాడలేని స్థితిలో ఉన్నాడని చెప్పి పోలీసులు అతని స్టేట్‌మెంట్‌ను తీసుకోలేదు. శివశంకర్ మాత్రం ప్రమాదం ఎలా జరిగిందో తనకు తెలియడం లేదని, గాయపడ్డ తరువాత ఆసుపత్రికి తీసుకురావడం వరకే గుర్తున్నదని చెప్పాడని పోలీసులంటున్నారు. శ్రీనివాసరావు తలకు బలమైన గాయాలు కావడంతో అపోలో ఆసుపత్రిలో రెండు శస్త్రచికిత్సలు చేశారు. ఇప్పటికీ నోట మాట లేదు. ఆయన తలకు తగిలిన దెబ్బలు ప్రమాదంలో గాయాల్లా లేవని, ఎవరో తలపై బలంగా కొట్టినట్లు ఉన్నాయని వైద్యులు తేల్చడంతో ఆ రోజు ఏం జరిగిందన్నది మిస్టరీగా మారింది. ఈ ఘటనపై పోలీసులకు ఎలాంటి క్లూ లభించలేదు. శ్రీనివాసరావు కోలుకోవడానికి చాలాకాలం పడుతుందని వైద్యులు చెబుతున్నారు.



ప్రమాదానికి గురైన కారు



శ్రీనివాసరావు (పాతచిత్రం)

ముగ్గురూ రహదారి పక్కనున్నారు....

ఆ రోజు సంఘటన స్థలానికి వెళ్లే సరికి అఫీజ్, శివశంకర్, బి.శ్రీనివాసరావులను స్థానికులు రోడ్డు పక్కకు తీసుకొచ్చి పడుకోపెట్టారు. శ్రీనివాసరావు అపస్మారక స్థితిలో ఉండగా మిగిలిన ఇద్దరూ స్పృహలోనే ఉన్నారు. వారికి వెంటనే చికిత్స అందించాలన్న ఉద్దేశంతో నేనే పోలీసు జీపులో విమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లా. అనంతరం ఆరిలోవ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

– సురేశ్, ట్రాఫిక్ ఎస్.ఐ., ఆరిలోవ ట్రాఫిక్

దర్యాప్తు చేస్తున్నాం....

శ్రీనివాసరావు ఇంకా మాట్లాడే స్థితిలోకి రాలేదు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న హఫీజ్ కూడా మాట్లాడే స్థితిలో లేడు. ఆ రోజు ఏం జరిగిందో శివశంకర్ తనకు తెలియదంటున్నాడు. కేసును మిగిలిన కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం.

– మోహనరావు, ఎ.ఎస్.ఐ., ఆరిలోవ పి.ఎస్.



డ్రా తీస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

కళాంజలి డ్రా విజేతకు రూ. 3.75 లక్షల బంగారు నెక్లెస్

కళాంజలి షోరూమ్‌లలో కొనుగోళ్లు చేసిన వినియోగదారులకు వారం వారం 'మా బంగారు కళాంజలి' పేరుతో లక్కీ డ్రా తీస్తున్నారు. డిసెంబరు 23 నుంచి 29 మధ్యలో కొనుగోలు చేసిన వారి కూపన్లను శనివారం రాత్రి విశాఖ ఆర్కే బీచ్‌లో 'విశాఖ ఉత్సవ్' వేదికపై రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు డ్రా తీశారు. సుధీర్ (కూపన్ నెంబరు 002085) అనే వినియోగదారుడు రూ. 3.75 లక్షల విలువైన బంగారు నెక్లెస్ గెలుచుకున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

అలరించిన ఆట పాట

అట్టహాసంగా జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు

మహారాణిపేట, న్యూస్‌టుడే: యువతరం తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఉవ్వెత్తున ఎగిసిపడింది. సృజనాత్మకతలో మాకు మేమే సాటి అంటూ నిరూపించింది. సాహిత్యంలో తమకు ఎదురే లేదని తేటతెల్లం చేసింది. శనివారం మిసెస్ ఏవీఎన్ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి యువజనోత్సవంలో విద్యార్థులు సందడి చేశారు.



రంగోళీ పోటీల్లో ప్రతిభ

దేశ భవిత యువత చేతుల్లోనే

ముఖ్య అతిథిగా హాజరైన సీఐడీ డీఎస్పీ పి.వెంకటరత్నం ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ భవిత యువత చేతుల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఇ.అన్నపూర్ణ, నిర్వాహణ కమిటీ సమన్వయకర్త సీహెచ్.శ్రీనివాసరావు, ఎం.సింహాద్రినాయుడు, సీహెచ్.మల్లిక, ఇందిర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐడీ డీఎస్పీ పి.వెంకటరత్నం

22 కళాశాలలు 350 మంది విద్యార్థులు..

ఈ యువజనోత్సవాల్లో తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శించేందుకు 22 కళాశాలల నుంచి 350 మంది విద్యార్థులు వచ్చారు. బృంద నృత్యం, సంప్రదాయ నృత్యం, వక్తృత్వం, క్విజ్, రాతపరీక్ష, పాటలు, చిత్రలేఖనం, రంగోలీ, మోనో, సోలో, మిమిక్రీ ఇలా మొత్తం 14 అంశాల్లో ప్రదర్శనలు ఇచ్చి అబ్బురపరిచారు. అనంతం పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేశారు.

భళా... ఉత్సవ్



(మొదటి పేజీ తరువాయి) నింపింది.

✦ జాతర వేదిక వద్ద నిర్వహించిన ఫోక్ కార్నివాల్, క్లాసికల్ డాన్స్, కాంటెంపరరీ డ్యాన్స్, తప్పెటగుళ్లు, గార్గాలు, టాకింగ్ డాల్ షో, సినిమా గీతాలాపన, సంబల్‌పూర్ డ్యాన్స్.. ఆకట్టుకున్నాయి.

✦ టీయూ ప్రదర్శనశాల పక్కవేదికలో కురుక్షేత్ర రాయభారం పద్యనాటకం.. వుడా పుష్పప్రదర్శనశాల ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

వ్యాఖ్యాతగా మారిన ఆర్డీ..: విశాఖ ఉత్సవ్ ముగింపు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా దీపిక వ్యవహరించారు. ఈమె తెలుగుభాష ఉచ్ఛరణ క్రమంలో తడబడడంతో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకుడు రెడ్డి శ్రీరాములు నాయుడు మైకు తీసుకుని అతిథులను వేదికపైకి పేరుపేరునా పిలిచారు.

✦ ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి సుజనాచౌదరి, రాష్ట్ర మంత్రులు పత్తిపాటి పుల్లారావు, కామినేని శ్రీనివాసరావు, కాలువ శ్రీనివాసులు, పితాని సత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, ఎంపీలు కంభంపాటి హరిబాబు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జడ్పీఛైర్‌పర్సన్ లాలం భవానీ తదితరులు పాల్గొన్నారు.

✦ విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు వేదికపై ప్రసంగించడానికి నిరాకరించారు. పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తొలుత వేదికపైకి రావడానికి నిరాకరించినా.. తర్వాత కేంద్ర మంత్రి, ఇతర ప్రముఖుల పిలవడంతో వెళ్లారు. ముగింపు వేడుకల్లో తూర్పు నౌకాదళాధిపతి కరంబీర్‌సింగ్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, పీలా గోవిందసత్యనారాయణ, వుడా మాజీ ఛైర్మన్ ఎస్.ఎ.రెహమాన్, పర్యాటకశాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా పర్యాటక అధికారి పూర్ణిమాదేవి పాల్గొన్నారు.



ప్రదర్శనల పొడిగింపు..: వుడా పార్కు పక్కనున్న ఎంజీఎం మైదానంలో ఏర్పాటు చేసిన పరిమళ పుష్ప ప్రదర్శనశాలకు సందర్శకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ ప్రదర్శనతో పాటు.. చిల్డ్రన్స్ రైడ్స్‌ను జనవరి 1 వరకు అందుబాటులో ఉంచుతున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు.



విజయవాడ సిద్ధార్థ కళాశాల విద్యార్థినుల ప్రదర్శన

ఉత్సాహంగా హెలి రైడ్స్..

విశాఖ ఉత్సవ్ రెండోరోజు మధ్యాహ్నం నుంచి వుడా - పవన్‌హ్యాన్ ఆధ్వర్యంలో హెలి పర్యాటకం అందుబాటులోకి వచ్చింది. తొలిరోజు 88 మంది హెలికాప్టర్‌లో పర్యటించి నగర అందాలను వీక్షించారు. శనివారం 104 టిక్కెట్లు అమ్ముడయ్యాయి. వెలుతురు తగ్గిపోవడంతో 101 మందికి మాత్రమే తిరిగే అవకాశం దక్కింది. శనివారం హెలిపర్యాటకం ద్వారా రూ. 2.52 లక్షల ఆదాయం సమకూరింది.

12 పబ్‌లు, రెస్టారెంట్లలో భద్రత లేదు

✦ అగ్నిమాపక సేవల అదనపు డైరెక్టర్ వెల్లడి
✦ రక్షణ సౌకర్యాలున్న చోటే వేడుకలు నిర్వహించుకోవాలని సూచన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ముంబయిలో ఓ పబ్‌లో శుక్రవారం రాత్రి చోటు చేసుకున్న ఘటన నేపథ్యంలో రాష్ట్ర అగ్నిమాపక సేవల విభాగం అప్రమత్తమైంది. ఈ నెల 31న ఆదివారం నగరంలో వివిధ పబ్‌లు, రెస్టారెంట్లలో నూతన సంవత్సర వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఆయా ప్రదేశాల్లో శనివారం అగ్నిమాపక సేవల విభాగం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సేవల విభాగం అదనపు డైరెక్టర్ పి.వెంకటరమణ ఆధ్వర్యంలో ఆర్ఎఫ్‌వో డి.స్వామి, ఇతర అధికారులు జె.మోహనరావు, కృపానందం, నరేంద్ర ఆనంద్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అదనపు సంచాలకుడు వెంకటరమణ మాట్లాడారు. నగరంలో 27 పబ్‌లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేశామని, 15 చోట్ల పూర్తిస్థాయిలో రక్షణ సౌకర్యాలు, లైఫ్ మేనేజ్‌మెంట్ వసతులున్నాయన్నారు. 12 చోట్ల అలాంటి సదుపాయాలేవీ లేవని ఆయన స్పష్టం చేశారు. రక్షణ ఉన్న చోట మాత్రమే నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర సేవలందించేందుకు అగ్నిమాపక సేవల విభాగం సదా సన్నద్ధంగా ఉందని, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే 101, 9949991050, 9949991051లను సంప్రదించాలని సూచించారు.



మాట్లాడుతున్న అగ్నిమాపక సేవల అదనపు సంచాలకుడు వెంకటరమణ

సంతోషం పంచుకుని.. అనుబంధం పెంచుకుని...


VISAKHA utsav

కోలాహలంగా ముగిసిన విశాఖ ఉత్సవాలు

విశాఖ ఉత్సవ్... మూడు రోజుల సంబరం అంబరాన్నంటింది... నూతన సంవత్సర వేడుకలకు ముందే కొత్త ఆనందాల్ని మోసుకొచ్చింది... ప్రగతిలోనూ.. సంస్కృతిలోనూ.. తూర్పు తీరాన దీపశిఖలా వెలుగొందుతున్న విశాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు చేపట్టిన ఉత్సవం విజయవంతమైంది... వినూత్న ప్రదర్శనలతో ఏటేటా కొత్త రూపు సంతరించుకుంటూ సాగుతున్న ఈ సందళ్లు ప్రజల హృదయాలను కూడా దోచుకుంటున్నాయి... విశాఖకు వచ్చిన వారంతా ఇక్కడి ప్రకృతి రమణీయతను స్పృశించి.. తీరపు సొగసును ఆస్వాదించి... సంతోషాల్లో మునిగితేలారు... మహా నగరితో అనుబంధం ఎన్నటికీ తీరిపోనిదంటూ ఆనందంగా వెనుదిరిగారు...


అద్భుత నృత్యంతో అదరగొడుతున్న యువతులు


వెంట్రిలాక్విజంతో నవ్వులు పంచుతూ...


గీతాలాపన చేస్తున్న శ్రీరామచంద్ర

చివరి రోజు ప్రదర్శనలకు పోటెత్తిన సందర్శకులు


వ్యాఖ్యాత సందడి


సాంబా నృత్యం చేస్తున్న కళాకారిణి


భరతనాట్యంతో ఆకట్టుకుంటున్న బాలలు


పారాచూట్‌పై తేలిపోతూ...

విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన పారాచూట్ సెయిలింగ్ వంటి సాహస క్రీడల్లో యువత, చిన్నారులు మునిగి తేలుతున్నారు. కాస్త ఖరీదైనప్పటికీ యువత వీటిపట్ల మక్కువ చూపుతున్నారు. గాలిలో తేలియాడుతూ సాగరంతో పోటీ పడుతున్నారు.


బుట్టబొమ్మలతో పశ్చిమ గోదావరి కళాకారుల ప్రదర్శన


నాగిని నృత్యం చేస్తున్న కళాకారులు


సాగర తీరానికి పోటెత్తిన సందర్శకులతో అల్లుకున్న సందడి


ఇటు వాయిద్యం... అటు విన్యాసం...


పొట్టి మునగ...

పుష్ప ప్రదర్శనలో కొలువుదీరిన బోన్సాయ్ మొక్కలు ఆకట్టుకున్నాయి. బోన్సాయ్ సొసైటీ ఈ ప్రదర్శన ఏర్పాటు చేసింది. దీనిలో పొట్టి మునగ చెట్టుకు కాయలు కాశాయి. మొక్క ఎత్తుకు ఇంచుమించు సమానంగా మునగ కాయలు ఉండడం విశేషం

నాలో నేనే పాడతా!!

సుస్వరాల గీతమాలికనవుతా...

ప్రతీ సినిమాలో వినూత్నత కోసం తపిస్తా

'ఈనాడు'తో బాలీవుడ్ సంగీత దర్శకుడు ప్రీతమ్ చక్రబర్తి



దంగల్, యే దిల్‌హై ముష్కిల్, భజరంగీ భాయిజాన్, దిల్‌వాలే.. ఇలా ఎన్నో హిట్ చిత్రాలకు మధురమైన బాణీల్ని సమకూర్చారు ప్రీతమ్ చక్రబర్తి. ఈ బంగభూమి సంగీతకారుడు ఇప్పుడు బాలీవుడ్‌ను ఏలుతున్నారనే చెప్పాలి. అలాంటి వ్యక్తి విశాఖ ఉత్సవ్‌లో తన సంగీతంతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. యువతతో నృత్యాలు చేయించారు. కొత్త బాణీలకు మారుపేరుగా ఉన్న ఆయనతో 'ఈనాడు' ప్రత్యేకంగా మాట్లాడింది. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ఆసక్తులు మారుతున్నాయి..

మీరు చూసే ఉంటారు.. బాలీవుడ్ సంగీతంలో కమ్మదనం పెరుగుతోంది. కొత్తదనమూ తొంగి చూస్తోంది. దీనికి కారణం.. ప్రేక్షకులు ఒక్కో పాట మునుపటి బాణీ కన్నా భిన్నంగా, వినూత్నంగా ఉండాలని కోరుకుంటున్నారు. సంగీతం మంత్రముగ్ధుల్ని చేస్తుందని వారు గట్టిగా నమ్ముతున్నారు. ఇది సంగీత దర్శకులకు సవాల్ లాంటిది.



ఆ గదిలోనే సంగీత అన్వేషణ

పాటలకు బాణీలు కట్టడం కోసం ఇంట్లో ప్రత్యేకంగా ఓ గదిని తీర్చి దిద్దుకున్నా. అక్కడ నేను ఒంటరిగా గట్టిగా పాటలు పాడతాను. బాణీలు కడతాను. నా అనుభవాలు, సమాజంలో కనిపించే దృశ్యాలను కథలో మేళవించుకుంటూ సంగీతాన్ని సృష్టించుకుంటూ ఉంటాను. ఆ గదిలో ఒక పెద్ద సంగీత అన్వేషణే జరుగుతుంటుంది.

ముందు నిద్రపోతా

నేను కొత్త బాణీలు చేస్తున్న ప్రతీసారీ 20 నిమిషాలు, అరగంట వరకూ తనివితీరా నిద్రపోతా. ఆ నిద్రలోనే నేను పునరుత్తేజాన్ని పొందుతాను. ఈ సమయంలో నాలో ఉన్న ఒత్తిడులన్నీ మటుమాయమైపోతాయి. నేను బయటి విషయాల మీద ఎక్కువగా దృష్టిపెట్టను. నా పనేంటో నేను చేసుకుపోతాను.

టాప్‌ఛార్ట్ లతో పొంగిపోను..

నా పాటలు దేశప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశాయి. టాప్‌ఛార్ట్‌లలో నెంబర్‌వన్‌గా నిలిచాయి. అవార్డులు వచ్చాయి. అయితే వీటిద్వారా నేను పొంగిపోను. ఎందుకంటే నా పాత్ర ఆ పాటకు న్యాయం జరగడంతోనే పూర్తవుతుంది. అంతటితోనే నేను సంతృప్తి చెందుతాను. ఆ తర్వాత వచ్చే స్పందనల్ని సమీక్షించుకుంటాను. నా తర్వాతి ప్రాజెక్టుల్లో ఆ మార్పులు చేసుకుంటూ వెళ్లడమొక్కటే నాకు తెలిసింది.

నేను భిన్నంగానే వస్తా..

నా సంగీతంలో వచ్చే పాటలు వినూత్నంగా ఉండటం మీరు గమనించే ఉంటారు. దీనికి కారణం.. కథలో నేను లీనమైపోతుంది. దానితో విడదీయలేని అనుబంధాన్ని సృష్టిస్తూ పాటలు చేస్తాను. వాటికి అనుగుణంగా ఎలాంటి బాణీల్ని అందులో ఉంచితే మజా వస్తుందో ప్రయోగాలు చేస్తాను. నా సిబ్బందికి వాటిని వినిపించి ముక్కుసూటిగా అభిప్రాయాలు తీసుకుంటాను. మా బృందమంతా సంతృప్తి చెందిన తర్వాతే పాటను రికార్డింగ్‌కు తీసుకెళ్తాను.

రోజు చివర్లో ఇదే ఆలోచిస్తా..: గత కొంతకాలంగా బరువు పెరుగుతూ వస్తున్నాను. నాకు ఫుట్‌బాల్ ఆడటం ఇష్టం. అన్నిటికన్నా మించి నా ఇద్దరి పిల్లలతో సంతోషంగా గడిపేస్తాను. తండ్రితో గడిపానన్న ఆనందాన్ని వారికి అందించడంలో ఎంతో సంతృప్తి చెందుతాను. నా కుటుంబం నాకెంతో శక్తినిస్తుంది. నాలో ఉన్న ఒత్తిళ్లను దూరం చేస్తుంది. నా కుటుంబాన్ని నేను సంతృప్తిపరిచానా? లేదా..? అనే ఆలోచనతోనే నా రోజును ముగిస్తాను.

జుట్టు ఇలా ఉండటమే ఇష్టం..: ఇప్పటికి 100 సినిమాలకు పైగా చేశాను. ఏ బాణీలు కూర్చినా తృప్తిగానే చేశాను. ఇక నా జుట్టంటారా.. ఇలా పొడవుగా ఉండటమే నాకిష్టం. ఎందుకంటే బయటికెళ్తే ఎవరూ గుర్తుపట్టకుండా ఉండటానికి (నవ్వుతూ..). ఇలాంటి జుట్టు ఉండటం వల్ల నాకు మేలు జరుగుతోందనే చెప్పాలి.



ఈనాడు, విశాఖపట్నం

కమ్మని పాటల కోయిల...

కనకాంగి రాగ హేల...

ఈనాడు, విశాఖపట్నం



కమ్మని పాటల కోయిల... మన తోటలోన వెలసింది... తన తీయని గొంతుతో మృదువుగా పలికింది... సప్తస్వరాలే అక్షతలుగా దీవించమని వేడుకుంది... చిరుప్రాయంలో మొదలైన సంగీత ఝరిలో తానూ పులకించాలని కలలు కంటోంది... ఆమె ఎవరో కాదు.. విశాఖ నగరి సుస్వర మాలిక షణ్ముఖ ప్రియ... గొంతులో మాధుర్యం... రాగంలో అతిశయం... భావంలో తన్మయత్వం... కలగలిపితే ఓ గానామృతం... బుల్లితెరతో మొదలై... వెండితెర వైపు వడివడిగా సాగుతున్న షణ్ముఖప్రియ విశాఖ ఉత్సవాల్లో ఏకంగా గంటకు పైగా ఆపకుండా ప్రదర్శన ఇచ్చింది. ఆమెతో 'ఈనాడు' ప్రత్యేకంగా మాట్లాడింది.

ఫోన్లలో తరగతి పాఠాలు

పాటలతో పాటు చదువూ ముఖ్యమే కదా. కచేరీల కోసం, పాటల కోసం నేనెక్కడికెళ్లినా నా వెంట కూడా పుస్తకాలొస్తుంటాయి. ఇప్పుడు నేను పదో తరగతి. ఇది చాలా కీలకం. సమయం దొరికినప్పుడల్లా చదువుకుంటున్నా. తప్పిపోయిన పాఠాలు అర్థమయ్యేలా చెప్పడానికి నా స్నేహితులు ఫోన్లలో ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. నాకు నోట్స్ చాలా తక్కువ. కేవలం టెక్స్ట్ పుస్తకాల మీదే ఆధారపడుతున్నా.

నాకు భయం లేదు: పాడటం, స్టేజీలెక్కడం నాకు చిన్నప్పటి నుంచీ అలవాటే. బయటికి కార్యక్రమాలూ చేశాను. దీంతో నాలో భయం అనేదే లేకుండా పోయింది. ఎంతమంది ముందు పాడమన్నా ఏమాత్రం బెరుకులేకుండా పాడేస్తాను. దిల్లీలోని ఓ అంతర్జాతీయ వేదిక మీద లక్షలాది మంది ముందు పాటలు పాడాను.

తొలి ఛాన్స్ సోనూ నిగమ్‌తో..

నాకు మరాఠీ సినిమాలో పాడే అవకాశం వచ్చింది. ఒక నేపథ్య గాయనిగా బాలీవుడ్ సింగర్ సోనూనిగమ్‌తో కలిసి యుగళగీతం పాడటం అద్భుతంగా అనిపించింది. డిసెంబరు 27వ తేదీన ఈ పాట రికార్డింగ్ ముగించుకుని నేరుగా విశాఖ ఉత్సవాలకు వచ్చాను. ఈ సినిమా 2018లో విడుదల కాబోతోంది. ఈ పాటలో గమ్మత్తు ఏంటంటే.. సంగీత ధ్వనుల్ని కూడా నా గొంతుతో పాడాను. నా ప్రదర్శనను చూసిన తర్వాతే ఈ అవకాశం ఇచ్చారు.

అంతర్జాతీయంగా గుర్తింపు..

'పాడుతా తీయగా..', 'సరిగమప' లాంటి బుల్లితెర కార్యక్రమాల వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్ ప్రముఖులతోనూ పరిచయాలు ఏర్పడ్డాయి. నేను కలిసిన ప్రతీ ఒక్కరితోనూ వారినుంచి సలహాలు తీసుకుంటున్నాను. ఎందుకంటే.. గాయనిగా ఎదగాలంటే ముందు అవగాహన ఉండాలి. ఎలాంటి అవకాశం వచ్చినా దానికి న్యాయం చేయగలగాలి. ఇప్పుడు కొన్ని సినిమాలకు సంప్రదింపులు జరుగుతున్నాయి.



గొప్ప అవకాశం..

నా ఉన్నతికి విశాఖ ఉత్సవాలు ఒక అవకాశంగా భావిస్తున్నాను. నా సొంత నగరంలో గంట పాటు నిరాటంకంగా పాడటం నాకొచ్చిన అపూర్వ అవకాశం. దీనికోసం నేనెంతో కష్టపడ్డాను.

కమ్మని గొంతే కసరత్తు

నేనో మంచి నేపథ్య గాయని అవ్వాలని కలలు కంటున్నాను. చిన్నప్పటినుంచి ఇలాంటి అవకాశాల కోసం ఎంతగానో ఎదురుచూస్తూ సాధన చేస్తున్నాను. ఉదయం, సాయంత్రం నా గొంతుతో కమ్మని పాటలు పాడుతుంటా. పాట అంటే రకరకాల గొంతులతో, రకరకాల భావాలతో పాడాలి. ఇదే తరహాలో నా కసరత్తు సాగుతుంటుంది.

ఆది గురువులు వారే...

సాధన చేసేటప్పుడు మా అమ్మా నాన్న ఎదురుగానే ఉంటారు. వారూ సంగీతంలో ఆరితేరినవారు కావడంతో నా గొంతులో, రాగంలో ఎలాంటి లోపాలున్నా అక్కడికక్కడే సరిచేస్తుంటారు. సలహాలూ ఇస్తుంటారు. ఇప్పటికి నా పాటల్ని రికార్డు చేయడం లాంటివి ఇంకా చేయలేదు. భవిష్యత్తులో నా ఇంటి నుంచే ఈ తరహాలో వెళ్లాలనే ఆలోచన కూడా ఉంది.

అమ్మా.. నాన్న.. లైబ్రరీ..

గాయనిగా ఎదగాలంటే ఎన్నో రకాల ప్రయోగాలు చేయాలి. చాలా భాషల్లో పట్టు ఉండాలి. అప్పుడే అవకాశాలు వస్తాయి. మరాఠీలో అవకాశం అలా వచ్చిందే. ఇందుకోసం మా అమ్మానాన్న వివిధ భాషల్లో ఉన్న పాటల సీడీల్ని నాకు ఇస్తుంటారు. వాటిన్నింటినీ లోతుగా వింటుంటా. దాంతో అక్కడి స్థానికతను ఒంటపట్టించుకుంటున్నా.



ప్రతిభ

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).


23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనల్లో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనల్లో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎలీస్ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్



భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

30 మే



ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.

6 సెప్టెంబరు



ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

5 అక్టోబరు



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.

తుది పోరుకు జూనియర్లు సిద్ధం!

- ఫైనల్స్‌లో సాయిగణపతి పాలిటెక్నిక్- డాక్టర్ బుల్లయ్య జట్లు
- సీనియర్స్ విభాగంలో పలు జట్ల ఆసక్తికర పోరు
- క్రీడాస్ఫూర్తి చాటుతున్న 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017 క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 'ఈనాడు-ఛాంపియన్-స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు తుది దశకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే జూనియర్స్ విభాగంలో సాయిగణపతి పాలిటెక్నిక్(గిడిజాల), డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల జట్లు ఫైనల్ బెర్త్‌లు ఖాయం చేసుకున్నాయి. సీనియర్స్ విభాగంలో మరికొన్ని మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ విభాగంలో కూడా పోటీ రసవత్తరంగా సాగుతోంది. ఫైనల్స్ ఎప్పుడనేది నిర్వాహకులు త్వరలో ప్రకటించనున్నారు. శనివారం వివిధ వేదికల వద్ద జరిగిన మ్యాచ్‌ల ఫలితాలు ఇలా ఉన్నాయి.

01-01-2018 సోమవారం మ్యాచ్‌ల వివరాలు

భీమిలి జి.వి.ఎం.సి. మినీ గ్రౌండ్ (భీమునిపట్నం)

ఉదయం 8.30 గంటలకు: మిసెస్ ఎ.వి.ఎన్. డిగ్రీ కాలేజి Vs విశాఖ టెక్నికల్ క్యాంపస్, నరవ

ఉదయం 10.30 గంటలకు: ఇండో అమెరికన్ ఇనిస్టిట్యూషన్స్, శంకరం, అనకాపల్లి Vs సెయింట్ జేవియర్స్ డిగ్రీ కాలేజి, పెందుర్తి

మధ్యాహ్నం 12.30 గంటలకు: వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, పినగాడి Vs ఎస్.జి.ఎ. గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, యలమంచిలి

క్రీడాకారులకు గమనిక..: క్రీడాకారులు పదోతరగతి ఒరిజినల్ మార్కుల మెమో, కళాశాల గుర్తింపు కార్డు, స్టడీ సర్టిఫికెట్‌లను తప్పనిసరిగా తీసుకురావాలి. క్రీడాకారులంతా నిర్ణీత సమయానికి ఓ గంట ముందే మైదానం వద్దకు చేరుకుని అక్కడ టోర్నీ నిర్వాహకులకు రిపోర్టు చేయాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్‌ప్యాడ్స్, అండర్ గార్డ్స్, హేండ్ గ్లౌజ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ తప్పక ధరించాలి.

గీతం మెడికల్ కళాశాల మైదానంలో

రఘు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు విజయం



రఘు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు 5 వికెట్ల తేడాతో రఘు ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత రఘు ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 89 పరుగులు చేసింది. వీరాంజనేయులు 25, ఎ.వంశీ 36 పరుగులు చేశారు. అనంతరం రఘు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు 8.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయలక్ష్యాన్నందుకొంది.

సాయిగణపతి పాలిటెక్నిక్ జట్టు 'వాకోవర్' గెలుపు

సాయిగణపతి షిప్ట్ పాలిటెక్నిక్ జట్టు శ్రీచైతన్య షిఫ్ట్ పాలిటెక్నిక్ జట్టుపై వాకోవర్ విజయం అందుకుంది. మ్యాచ్ ప్రారంభమయ్యే సమయానికి శ్రీచైతన్య షిఫ్ట్ పాలిటెక్నిక్ జట్టు మైదానానికి రాలేదు.





డాక్టర్ బుల్లయ్య జూనియర్ జట్టు విజయ దుందుభి

మరో మ్యాచ్‌లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల జట్టు 28 పరుగుల తేడాతో ఎ.ఎం.ఎ.ఎల్.జూనియర్ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత బుల్లయ్య జూనియర్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 87 పరుగులు చేసింది. వి.శ్యామ్‌సాయి 35, శేఖర్‌రావు 19 పరుగులు చేశారు. ఎ.ఎం.ఎ.ఎల్.జట్టు బౌలరు మనోహర్ 3, రాజు 2 వికెట్లు తీశారు. అనంతరం ఎ.ఎం.ఎ.ఎల్. కళాశాల జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 59 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.

హిందుస్థాన్ జింక్ మైదానంలో

బి.వి.కె. డిగ్రీ కళాశాల జట్టు జయభేరి

బి.వి.కె.డిగ్రీ కళాశాల జట్టు 8 పరుగుల తేడాతో గొన్నా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ జట్టుపై గెలుపొందింది. తొలుత బి.వి.కె. జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 79 పరుగులు చేసింది. కె.ప్రశాంత్ అద్భుత బ్యాటింగ్‌తో 57 పరుగులు చేశాడు. గొన్నా బౌలర్ కె.శేఖర్ 3 వికెట్లు తీశాడు. అనంతరం గొన్నా జట్టు గట్టిగా పోరాడినా నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 71 పరుగులే చేయగలిగింది.



వైజాగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు వాకోవర్ గెలుపు

మరో మ్యాచ్‌లో ప్రత్యర్థి డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల జట్టు గైర్హాజరవ్వడంతో వైజాగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టును నిర్వాహకులు విజేతగా ప్రకటించారు.

దాడి వీరునాయుడు జట్టు అలవోక విజయం

దాడి వీరునాయుడు కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ కళాశాల జట్టుపై అలవోక విజయాన్నందుకుంది. తొలుత డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 85 పరుగులు చేసింది. కె. జయంత్ 26, ఎం.కాసుబాబు 23 పరుగులు చేశారు. అనంతరం వీరునాయుడు జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లకు 86 పరుగులు చేసి విజయాన్నందుకుంది. బి.అశోక్ 34 పరుగులు చేసి జట్టును విజయపథాన నడిపించాడు.



అదరగొట్టిన అనిట్స్ కళాశాల జట్టు

అనిట్స్ కళాశాల జట్టు అన్ని విభాగాల్లోనూ రాణించి 44 పరుగుల తేడాతో పైడా డిగ్రీ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత అనిట్స్ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 95 పరుగులు చేసింది. టి.రాహుల్ 32, వి. సాయిప్రసాదరావు 23 పరుగులు చేశారు. అనంతరం పైడా డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 51 పరుగులే చేసింది. అనిట్స్ బౌలర్లు అరవింద్, విజయ్ తలో 3 వికెట్ల చొప్పున పడగొట్టారు.



క్రీడాకారులకు వైద్యసేవలు

క్రీడాకారులు గాయాలబారిన పడినా లేదా అనారోగ్యానికి గురైనా వారికి తక్షణమే వైద్యసేవలందించేందుకు 'ఈనాడు' వైద్యులను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచింది. జింక్ మైదానం వద్ద టి.సుబ్బరామిరెడ్డి కళాపీఠం, గీతం మైదానంలో గీతం వైద్యశాల అంబులెన్స్‌లు, వైద్యులను ఏర్పాటుచేశారు.





తెదేపా న్యాయ విభాగ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గంటా, ఎమ్మెల్యేలు పంచకర్ల, బండారు తదితరులు

కొలువుదీరిన తెదేపా న్యాయ విభాగ కార్యవర్గం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పార్టీ కార్యకర్తలకు, ఇతర శ్రేణులకు అవసరమైన న్యాయ సహాయాన్ని పార్టీ న్యాయ విభాగం అందించాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సూచించారు. తెదేపా న్యాయ విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.వి.రమణ, సతీష్‌కుమార్‌లతో కూడిన తెదేపా నగర న్యాయ విభాగం కార్యవర్గ సభ్యులతో శనివారం పార్టీ కార్యాలయంలో తెదేపా రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు ప్రమాణం చేయించారు. తెదేపా నగర ప్రధాన కార్యదర్శి చోడె వెంకటపట్టాభి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, గణబాబు, పల్లా శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర నాయకులు నజీర్, పీలా శ్రీనివాసరావు, కాకి గోవిందరెడ్డి, బుద్దా నాగజగదీశ్వరరావు, ఏపీ పర్యాటక శాఖ డైరెక్టర్ పి.ఎస్.నాయుడు, న్యాయ విభాగం ప్రతినిధులు సురేఖ, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

అడ్మిన్ ఏడీసీపీగా మహేంద్ర పాత్రుడు

ట్రాఫిక్ విభాగానికి రామ్‌ప్రసాదరావు రాక

పూర్ణామార్కెట్: నగర ట్రాఫిక్ ఏడీసీపీ కరణం మహేంద్రపాత్రుడిని నగర అడ్మిన్ ఏడీసీపీగా బదిలీ చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. విశాఖ సిటీ ట్రాఫిక్ ఏడీసీపీగా రిజర్వులో ఉన్న అడిషనల్ ఎస్పీ తామరాల రామ్‌ప్రసాదరావుని నియమించింది. 2007 గ్రూప్-1 అధికారిగా పోలీసు శాఖలో చేరిన రామ్‌ప్రసాద్‌రావు డీఎస్పీగా వరంగల్, సైబరాబాద్ ప్రాంతాల్లో పనిచేశారు. పదోన్నతిపై ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో అడిషనల్ ఎస్పీగా చేశారు. తరువాత అనంతపురంలో చేశాక కొన్నాళ్లకి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీగా నెల్లూరు, రాజమహేంద్రవరంలలో పనిచేశారు.



కరణం మహేంద్ర పాత్రుడు (నగర అడ్మిన్ ఏడీసీపీ)



తామరాల రామ్‌ప్రసాద్ రావు (నగర ట్రాఫిక్ ఏడీసీపీ)

ఆటలతో మానసిక ఉల్లాసం

సింధియా, న్యూస్‌టుడే : ఆటలతో ఒత్తిడి దూరమై మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని హిందుస్థాన్ షిప్‌యార్డు సీఎండీ, రియర్ అడ్మిరల్ శరత్‌బాబు అన్నారు. శనివారం సాయంత్రం యార్డులో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగులు ప్రశాంతంగా ఉంటేనే విధులు సక్రమంగా నిర్వహిస్తారని, తద్వార సంస్థ పురోగతి సాధిస్తుందన్నారు. గత మూడు రోజులుగా షిప్‌యార్డు ఉద్యోగులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలకు శనివారం బహుమతులు అందించారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



విజేతలతో షిప్‌యార్డు సీఎండీ రియర్‌అడ్మిరల్ శరత్‌బాబు, తదితరులు

Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.


7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో

Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

SPOKEN ENGLISH ఆంగ్లభాషణ 972

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something.
Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense:
a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.



వ్యవసాయానికి ఊతం..


✦ భూసారాన్ని విశ్లేషించి.. అనువైన పంటలు వేయించి.. తక్కువ వ్యయంతో ఎక్కువ దిగుబడులు ఇచ్చే విధానాలను అవలంబించి.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్, డాల్బెర్గ్ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు నగరంలోని ఏపీఐఐసీ మైదానంలో నవంబరులో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సాంకేతిక శిఖరాగ్ర సదస్సు-2017 నిర్వహించింది. సదస్సు చివరి రోజున బిల్‌గేట్స్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



రూ.120కోట్లతో ఎన్ఏడీ వద్ద పైవంతెన..



ఎన్ఏడీ కూడలిలో పైవంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.120కోట్ల వ్యయంతో రోటరీ మోడ్ సపరేట్ తరహాలో ఈ వంతెనను నిర్మించనున్నారు. అదే విధంగా బీచ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన టీయూ-142 యుద్ధవిమాన ప్రదర్శనశాల పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు.



విశాఖ.. కీర్తి రెపరెపలు..

2017..నగర దశను నిర్దేశించింది.. విభజన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం విశాఖపై ఎక్కువ దృష్టి పెట్టింది. పారిశ్రామికంగా, పర్యాటకంగా నగరాన్ని కొత్తపుంతలు తొక్కిస్తోంది. ఫలితంగా ఏటికేడు పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. ఐటీ హబ్‌గా మారుతోంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు గమ్య నగరంగా మారుతోంది. ఈ ఏడాది మొత్తంగా తీసుకుంటే..విశాఖ..నవ నగరంగా మారిందని నిపుణుల విశ్లేషణలు చెబుతున్నాయి. నూతన సంవత్సరంలో కూడా విశాఖ కీర్తి రెపరెపలు మరింత వ్యాపించే అవకాశం ఉందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2017 నాటి ప్రధాన సంఘటనలు.. అవి నగరంపై చూపిన ప్రభావం క్లుప్తంగా.. —ఈనాడు, విశాఖపట్నం

కాలుష్య పరిష్కార మార్గాలు

✦ రెండు రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండళ్ల ఆధ్వర్యంలో పర్యావరణ ప్రాంతీయ సదస్సు వైజాగ్ కన్వెన్షన్స్ ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్.వి.రమణ, జస్టిస్ లావు నాగేశ్వరరావు హాజరయ్యారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మాజీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బి. సేన్‌గుప్తా నగరంలో కాలుష్య నివారణకు కొన్ని పరిష్కార మార్గాలు సూచించారు.

దశ తిరిగేలా...

ఒప్పందాలు : 665
పెట్టుబడులు: 1,59,042 కోట్లు
ఉపాధి: 22,43,096

★ 2017వ సంవత్సరం జనవరి 26, 27, 28 తేదీల్లో విశాఖ నగరంలో జరిగిన భాగస్వామ్య సదస్సు ఉషోదయ రాష్ట్రాన పారిశ్రామిక కిరణాలను ప్రసరింపచేసింది. దేశవిదేశాల నుంచి వచ్చిన పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహికులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పలు ఒప్పందాలు చేసుకున్నారు. ఐటీ, పర్యాటకం, ఆతిథ్యం, పారిశ్రామికం తదితర రంగాలకు సంబంధించి గణనీయ సంఖ్యలో ఒప్పందాలు జరిగాయి. వీటిని పట్టాలెక్కిస్తే రాష్ట్రంతో పాటు విశాఖ భవిష్యత్తు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుంది.

ఇంటర్‌లో.. 5

✦ ఇంటర్ ఫలితాల్లో జిల్లా 5వ స్థానంలో నిలిచింది. 78శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. తానాంకు చెందిన పైలా సుప్రియ ఎంపీసీలో 990 మార్కులు సాధించి రికార్డు సృష్టించింది.

స్వచ్ఛలో.. 3

★ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో నగరం మూడో స్థానంలో నిలిచింది. కేవలం 11పాయింట్ల తేడాతో మొదటి స్థానాన్ని కోల్పోయింది. నగరానికి మొత్తం 1796.53 పాయింట్లు లభించాయి. 2016లో 5వ ర్యాంకు, 2014లో 205వ ర్యాంకులో నగరం నిలిచింది.

పదిలో.. 6

✦ పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో 6వ స్థానంలో నిలిచింది. 93.69శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 2016తో పోలిస్తే ఒక శాతం తగ్గింది. మొత్తం 1737 మందికి 10కి10పాయింట్లు వచ్చాయి. 2016లో ఈ సంఖ్య కేవలం 535 మాత్రమే.

సాహో..తూర్పు నావికా..

భారతీయ నౌకాదళం స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న వేళ.. విశాఖ తీరంలో.. తూర్పు నౌకాదళంలో సంబరాలు మిన్నంటాయి. త్రివిధ దళాధిపతి, భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హాజరై నావికాదళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అరుదుగా బహూకరించే రాష్ట్ర ప్రతిపతాకాన్ని భారత జలాంతర్గామి విభాగానికి అందించి మన శౌర్యానికే కొత్త తేజాన్ని అద్దారు. తూర్పు నౌకాదళానికి 11ఏళ్ల విరామం తర్వాత రాష్ట్రపతి వచ్చి ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు.



స్నూకర్ విజేతలు.. గురు శిష్యులు

✦ ఇండియన్ స్నూకర్ ప్రపంచ ర్యాంకింగ్ పోటీలు నగరంలో నోవాటెల్ హోటల్‌లో ప్రారంభమయ్యాయి. విజేతలుగా గురు శిష్యులు జాన్ హిగ్గిన్స్, ఆంథోని మెక్‌గిల్‌లు నిలిచారు. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో జాన్ హిగ్గిన్స్ 5-1 పాయింట్లతో డిఫెండింగ్ ఛాంపియన్ మెక్‌గిల్‌ను ఓడించారు.

అర్జునుడు మన సాకేత్..

విశాఖ టెన్నిస్ సంచలనం సాకేత్ క్రీడల్లో అర్జునుడయ్యాడు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు అర్జున పురస్కారాన్ని ప్రకటించింది. సాకేత్ గతంలో జరిగిన ఏషియన్ గేమ్స్‌లో డబుల్స్‌లో స్వర్ణం గెలుపొందారు. సహచర క్రీడాకారుడు మనన్‌సింగ్‌తో కలిసి ఆడారు.

సివిల్స్‌లో మన వెలుగు

దేశంలో ప్రతిభకు పట్టం కట్టే సివిల్ సర్వీసెస్ 2017 పరీక్షలో నగరానికి చెందిన ఇద్దరు యువకులు విజయం సాధించారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో పనిచేస్తోన్న చిత్రావూరి పవన్ సమీర్ 142వ ర్యాంకు సాధించగా.. సింహాద్రి ఎన్టీపీసీలో పనిచేస్తోన్న విశ్వాప్రగడ వెంకటఫణీంద్ర 412వ ర్యాంకు సాధించారు.

రైల్వే రికార్డు

నగరంలోని ఆర్పీపేట అండర్ పాత్‌వేను నాలుగు గంటల్లోనే పూర్తి చేసి రైల్వే అధికారులు రికార్డు సృష్టించారు. అర్ధరాత్రి 12 గంటలకు పనులు ప్రారంభించి ఉదయం 4గంటలకు పూర్తి చేశారు. దీని వల్ల గొల్లకంచరపాలెం ఆరోగ్య కేంద్రం నుంచి ట్రాక్‌ల దిగువగా ఆర్పీపేట విద్యుత్తు కార్యాలయానికి అనుసంధానమైంది. ఫలితంగా సిగ్నల్ గేటు వద్ద నిరీక్షణలు తగ్గాయి..



జీవీఎంసీ వార్డులు 81

మహా విశాఖ నగరపాలక సంస్థలోని వార్డులను 72 నుంచి 81కి పెంచుతూ పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అనకాపల్లి, భీమిలి పురపాలక సంఘాలతోపాటు పంచాయతీలు సలాపువానినాలెం, రాజుపాలెం, తాడి, వల్లూరు, కొప్పాక నగరపాలక సంస్థలో విలీనమయ్యాయి. ఈ వార్డుల జాబితాలో కాలుపుప్పాడ, జేవీ అగ్రహారం, నిడిగట్టు, నగరపాలెం పంచాయతీలను మినహాయించారు.



వెలిగిన.. పసుపు పండగ

✦ తెదేపా మహానాడును మే నెలలో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మైదానంలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 30 వేల మంది తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.

పేదలకు పట్టాల కానుక

నగరవాసులకు రెండో విడత పట్టాల పంపిణీ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రగతి మైదానంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొని రూ.3,606 కోట్ల విలువ చేసే 21,225 పట్టాలు అందజేశారు. మొదటి, రెండో విడతల్లో కలిపి మొత్తం 51,911 మంది లబ్ధిదారులకు రూ.8,400 కోట్ల విలువ చేసే పట్టాలను పసుపు, కుంకుమ కింద ఇచ్చామని వెల్లడించారు.



2లక్షల కుటుంబాలకు భూగర్భ విద్యుత్తు

✦ నగరంలో 2లక్షల కుటుంబాలకు సేవలందేలా భూగర్భ విద్యుత్తు కేబుల్ వ్యవస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు.

భూగర్భ విద్యుత్తు వ్యవస్థ తొలి దశలో అందుబాటులోకి వచ్చే ప్రాంతాలు: ఎంవీపీకాలనీ, శివాజీపార్కు, పెదవాల్తేరు. సిరిపురం, కేజీహెచ్, ఆర్సీడీ, వైద్యశాల, పాండురంగాపురం, ఆర్కే బీచ్, రాంనగర్, విద్యుత్తుశాఖ కార్యాలయం, ఆర్టీసీ కాంప్లెక్స్, దొండపర్తి, మద్దిలపాలెం, పోర్టు, కొత్త రోడ్డు, ఔటర్ హార్బర్, పోలీసు బ్యారక్స్, చిత్రాలయ, వెంకటేశ్వరమెట్ట, సరస్వతిపార్కు.

అద్దాల రైలు..అదరహో..

★ 19వ తేదీన ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న అరకు అద్దాల రైలు పట్టాలెక్కింది. దీని కోసం విశాఖ-కిరండూల్ ప్యాసింజర్‌కు విస్టాడోమ్ కోచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కోచ్‌లో మొత్తం 40సీట్లు ఉన్నాయి. టిక్కెట్ ధర రూ. 665గా నిర్ణయించారు.

మండలి విజేత.. మాధవ్

మండలి ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి పి.వి.ఎన్. మాధవ్ విజయం సాధించారు. మొదటి ప్రాధాన్య లెక్కింపులో మాధవ్ 42,863 ఓట్లు సాధించారు. ద్వితీయ ప్రాధాన్య ఓట్లు 4759 లభించాయి.



గ్రామోత్సవ్.. ఆధ్యాత్మిక వికాసం

✦ ఆటలు మనిషిలో చైతన్యాన్ని నింపుతాయి. గెలుపోటములను సమానంగా తీసుకునే శక్తిని ఇస్తాయి. ఆధ్యాత్మికత ప్రశాంత చిత్తాన్ని అలవరుస్తుంది. సానుకూలమార్గంలో పయనించేలా చేస్తుంది.. ఆటలు..ఆధ్యాత్మికతను కలగలిపితే..వ్యక్తుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయి..మానవ సంబంధాలు బలపడతాయి.. ఈ ఉద్దేశంతోనే ఇషా ఫౌండేషన్ నగరంలోని పోర్టు కళావాణి స్టేడియంలో గ్రామోత్సవ్ నిర్వహించింది.



హైకోర్టు న్యాయమూర్తిగా.. సోమయాజులు

✦ విశాఖ నగరానికి చెందిన న్యాయవాది డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జిల్లా న్యాయస్థానంలో న్యాయవాదిగా చేస్తూ నేరుగా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. అంతర్జాతీయ కేసులను వాదించిన విశాఖ నగరానికి చెందిన తొలి న్యాయవాదిగా కూడా ఆయనకు మరో రికార్డు ఉంది.

హాయ్! బుజ్జీ!!

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



హాలీవుడ్ హీరో...

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.



జీవి కొంచెం... ఆయువు ఘనం!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!





కొత్త కొత్త చాక్లెట్!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారుచేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.



గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.



ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఆకు కాదిది జీవి..

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకుల అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.





పే...ద్ద ఫెర్రిస్ వీల్!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.



ఎంత పనిచేసింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం
11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం
04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి
07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ.7:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాటీనీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 º, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360º, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360º, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360º, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారాస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటీయమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం–3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

Star Movies: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

Sony PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణ 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

'జన్మభూమి'ని విజయవంతం చేయాలి

పార్టీ నేతలకు సీఎం ఆదేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 12 వరకూ జరగనున్న జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. శనివారం అమరావతి నుంచి పార్టీ నేతలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. నగరంలోని తెదేపా కార్యాలయం నుంచి రాష్ట్రమంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్‌బాబు, పార్టీ నాయకులు చోడె వెంకటపట్టాభి, నాగజగదీశ్వరరావు, శీరం పైడిరాజు, పీలా శ్రీనివాసరావు, కాకి గోవిందరెడ్డి, నజీర్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు పార్టీ పరంగా జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. బూత్ కమిటీలు, మండల/వార్డు కమిటీలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో వివరాలను పొందపర్చాలన్నారు.



ముఖ్యమంత్రితో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న మంత్రి గంటా, ఎమ్మెల్యేలు పంచకర్ల, గణబాబు, పల్లా శ్రీనివాసరావు తదితరులు

తెరపై ఈనాడు

ప్రాజెక్ట్-జెడ్
లీలామహల్, పరమేశ్వరి పిక్చర్ పేలస్
ఒక్క క్షణం : కిన్నెర, విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2
2 కంట్రీస్ : విమాక్స్-3, శ్రీరామా
ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2
టైగర్ జిందా హై: రమాదేవి
జ్యూమంజి: వెల్కమ్ ది జంగిల్: శారద (11.30, 3.00, 10.00), శ్రీవెంకటేశ్వర
ది గ్రేటెస్ట్ షోమ్యాన్: శారద (7.00)
ఒక్క క్షణం: విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2
హలో: జోతి, సంగం, మెలోడి, ఊర్వశి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
సప్తగిరి ఎల్ఎల్‌బీ: వెంకటేశ్వర
జవాన్ : విమాక్స్-2,
రాజాది గ్రేట్ : శ్రీకాంతి
నీ ప్రేమే నా ప్రాణం : గోకుల్

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 98; డ్రెస్డ్: 166; స్కిన్‌లెస్: 176. వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 89; లైవ్: 104; డ్రెస్డ్: 143; స్కిన్‌లెస్: 168. (కిలోకి – రూపాయలలో)

తల్‌వాకర్స్ హైఫై జిమ్ ప్రారంభం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీలో ఏర్పాటు చేసిన తల్‌వాకర్స్ హైఫై జిమ్‌ను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఎంవీపీకాలనీ తి.తి.దే. కూడలి దరి హెల్దీ ఇండియా, ఫిట్ ఇండియా(హైఫై) పేరుతో అత్యాధునిక జిమ్ పరికరాలతో అందుబాటులోకి తీసుకురావటం అభినందనీయమని ఎమ్మెల్యే రామకృష్ణబాబు పేర్కొన్నారు. తల్‌వాకర్స్ సంస్థ సి.ఈ.ఒ. అమ్రిత్‌రావు మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా మహిళలు, పురుషులు ఆరోగ్య రక్షణ కోసం చేరవచ్చన్నారు. కార్యక్రమంలో నగర తెదేపా ప్రధాన కార్యదర్శి సి.వి.పట్టాభిరామ్, హైఫై ప్రాంచైజ్ యజమాని ఎం.రాజరాజేశ్వరి, ఎం.శ్రీలక్ష్మి, సి. శివాజీరావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వెలగపూడి చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేస్తున్న తల్‌వాకర్స్ సి.ఈ.ఒ. అమ్రిత్‌రావు

ఉత్సాహంగా.. గేమింగ్ కార్నివాల్



గోకార్టింగుకు వెళ్తున్న ఎంపీ రామ్మోహన నాయుడు

గ్రామీణభీమిలి : శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు భీమిలి బీచ్‌రోడ్డు మంగమారిపేట గోకార్టింగులో శనివారం సందడి చేశారు. ఇక్కడ రెండ్రోజుల పాటు నిర్వహించనున్న జీ4జీ 'గేమింగ్ కార్నివాల్-2కే17'కి ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జాతీయస్థాయిలో గోకార్టింగ్, రేసింగ్, గేమింగ్ పోటీలను విశాఖ వేదికగా నిర్వహించేందుకు మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అమెరికా, ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లో బిలియన్ డాలర్ల పరిశ్రమగా గేమింగ్ కార్నివాల్ ఉందన్నారు. అనంతరం ఎంపీ స్వయంగా గోకార్టింగ్ చేశారు. ప్రొఫెషనల్ రైడర్‌లాగా సర్రున దూసుకుపోతూ 10ల్యాప్‌లు(రౌండ్లు) పూర్తిచేసి ఆహూతులను ఆశ్చర్యంలో ముంచెత్తారు

12 నుంచి సంక్రాంతి సెలవులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జనవరి 12వ నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి తెలిపారు. విద్యాశాఖ ముందుగా ప్రకటించినట్లు 11వ నుంచి 19వ తేదీ కాకుండా 12వ నుంచి 20వ తేదీలుగా విద్యాశాఖ నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. 21వ తేది ఆదివారం కావటంతో 22న పాఠశాలలు పునఃప్రారంభ అవుతాయని తెలిపారు.

తిరుమలదర్శిని

వసతి: రూ.500: ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి. రూ.100: ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి, శ్రీనివాసం (రూ.200): ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి, దర్శనం: రూ.300 (శీఘ్రదర్శనం): ఫిబ్రవరి 1 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి. **నోట్:** దర్శన, వసతి వివరాలు : .జనవరి 3 నుంచి 31 వరకు గల సమాచారం మాత్రమే **కల్యాణ మండపం:** తితిదే కల్యాణ మండపం జనవరి 15 వరకు ఖాళీలున్నాయి. **ప్రతీ మంగళవారం సెలవు.** **ఫోన్ నంబర్:** తి.తి.దే. కల్యాణ మండపం: 2550265 **వెబ్‌సైట్:** ttdsevaonline.com

నగరంలో ఈనాడు

★ ఉదయం 9.30 గంటలకు ఎంవీపీ కాలనీ టీటీడీ కల్యాణ మండపంలో చేనేత వస్త్రాల ప్రదర్శన ★ 10.30 గంటలకు పౌర గ్రంథాలయంలో ఏపీ ఆటోడ్రైవర్స్ వర్కర్స్ సమాఖ్య ఆధ్వర్యంలో మోటారు వాహనాలపై పెంచిన థర్డ్‌పార్టీ బీమాను రద్దుచేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం ★ మధ్యాహ్నం 12 గంటలకు సీతమ్మధార నార్ల వెంకటేశ్వర భవనంలో నూతన సంవత్సర వినోద వేదిక ★ 3 గంటలకు ద్వారకా బస్ కాంప్లెక్సులో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల మహాజన సభ ★ సాయంత్రం 6 గంటలకు బీచ్‌రోడ్డు అన్నమాచార్య విగ్రహం వద్ద హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోరుతూ హారతి కార్యక్రమం ★ 6 గంటలకు సాగర్‌నగర్ ఇస్కాన్‌లో భగవద్గీత పారాయణం

అందుబాటు ధరల్లో బ్రాండెడ్ దుస్తులు

డాబాగార్డెన్స్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ దృష్ట్యా నగరవాసుల కోసం హోటల్ డాల్ఫిన్‌లో అంతర్జాతీయ బ్రాండెడ్ దుస్తుల అమ్మకాలను మళ్లీ అందుబాటులోకి తెస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ ప్రదర్శనలో పేరెన్నికగలన్న సంస్థల దుస్తులను కనిష్ఠ ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. వివిధ రెడీమేడ్ దుస్తులు రూ. 150 నుంచి ధరల్లో అందుబాటులో ఉన్నట్టు వివరించారు. చిన్నారులు, మహిళలు, యువతను ఆకట్టుకునే వందలాది రకాల వస్త్రాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

కళాంజలిలో బుజ్జాయిలు మెచ్చే వస్త్రశ్రేణి



ఈనాడు, హైదరాబాద్: చిట్టి..పొట్టి.. చిన్నారులకు అనువైనవి.. ఆకట్టుకునేలా ఉండే దుస్తులు వేయాలని తల్లిదండ్రులు కోరుకొంటారు. ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టు చేనేతలతో పాటు.. అందమైన డిజైన్లతో రూపొందించిన 'ఇండిగో బ్లూ ఫ్యాషనబుల్ జంప్ సూట్లు, ప్రింటెడ్ షార్టులు, ఫ్రాక్‌లు కళాంజలిలో కొలువు దీరాయి. పిల్లలు ఇష్టపడే డిజైన్లు అందుబాటులోకి వచ్చాయి. వివరాలకు www.kalanjali.com, www.facebook.com/kalanjali.com ను సందర్శించండి.

వైభవంగా అష్టదళ పాద పద్మపూజ

దళిత గోవిందంతో మార్మోగిన ఎస్టీబీఎల్ సినీవరల్డ్ ప్రాంగణం



వస్త్రాలు పంపిణీ చేస్తున్న విభూషణ శర్మ, పక్కన బాలాజీ దంపతులు



శ్రీవారి ఉత్సవ మూర్తులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : షీలానగర్ ఎస్టీబీఎల్ సినీవరల్డ్ ప్రాంగణంలో శనివారం వైకుంఠ ద్వాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున వెంకటేశ్వరస్వామి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించారు. అర్చకులు భక్తిశ్రద్ధలతో తోమాల సేవ జరిగింది. మహిళలు గీతా పారాయణం నిర్వహించారు. 10 గంటలకు స్థానిక హరిజన జగ్గయ్యపాలెం నుంచి ఉత్సవ విగ్రహాలను మేళతాళాల నడుమ ఊరేగింపుగా ప్రాంగణానికి తీసుకొచ్చారు. అనంతరం హరిజనులచే అష్టదళ పాద పద్మపూజ (108 స్వర్ణ పుష్పాలతో) అర్చకులు నిర్వహించారు. అనంతరం ఆకెళ్ల విభూషణశర్మ ప్రవచనాలు చెప్పారు. విభూషణశర్మ చేతుల మీదుగా పూజల్లో పాల్గొన్న హరిజనులకు బాలాజీ దంపతులు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన పూజల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.

★ సాయంత్రం శ్రీవారి కల్యాణం ప్రసిద్ధ గాయకులు కల్యాణి ద్విభాష్యం అన్నమయ్య సంకీర్తనల నడుమ ఘనంగా జరిగింది. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూప నందేంద్ర సరస్వతి సమక్షంలో అర్చకులు సంప్రదాయబద్ధంగా వివాహ తంతు జరిపారు.

పూర్ణ కుంభం స్వాగతం కొందరికే పరిమితం

రాష్ట్ర దేవాదాయశాఖ నిర్ణయం



సింహాచలం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని దేవాలయాల్లో దైవ దర్శనానికి విచ్చేసే ప్రముఖులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికే సంప్రదాయాన్ని కొందరికి మాత్రమే పరిమితం చేస్తూ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 4న హైదరాబాదులో ఆగమ సలహా మండలి సమావేశమై దేవాలయాల్లో పూర్ణకుంభంతో ఎవరికి స్వాగతం పలకాలనే అంశంపై సమీక్ష నిర్వహించింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర దేవాదాయశాఖకు పంపించింది. దీంతో పూర్ణకుంభంతో కొందరికి మాత్రమే స్వాగతం పలుకాలని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఈనెల 28న ఆదేశాలిచ్చారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్రాల గవర్నర్లు, ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రులు, పీఠాధి పతులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు తొలిసారి దర్శనానికి వచ్చినప్పుడు పూర్ణకుంభంతో స్వాగతం పలకాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

భీమిలి

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మధురవాడ ట్రాఫిక్ ఏసీపీ కృష్ణవర్మ హెచ్చరించారు. 31వ తేదీ రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని తెలిపారు. చిన్నగదిలి, భీమిలి క్రాస్‌రోడ్డు, ఆనందపురం, తగరపువలస, రుషికొండ బీచ్‌రోడ్డు, మధురవాడ కూడలి, కారుషెడ్ కూడలి ప్రాంతాల్లో ప్రత్యేక టీమ్‌లు గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి 8నుంచి సోమవారం ఉదయం 5గంటల వరకు ఈ గస్తీ ఉంటుందన్నారు.

శిష్టకరణాల ఓబీసీ సమస్యపై రాష్ట్రపతికి వినతి

కొమ్మాది, న్యూస్‌టుడే: శిష్ట కరణాలను ఓబీసీ జాబితాల్లో చేర్చుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఓబీసీ సాధన కమిటీ ఉపాధ్యక్షుడు బలగ జయప్రకాష్ ఆధ్వర్యంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు వినతిపత్రం అందించినట్లు రాష్ట్ర ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ సింహగిరి పట్నాయక్ తెలిపారు. దిల్లీలో రాష్ట్రపతిని కలిసి శిష్టకరణాలను ఓబీసీలోకి చేర్చాలని తమ సమస్యలు, తెలియజేశామని ఆయన సానుకూలంగా స్పందించారని సింహగిరి పట్నాయక్ తెలిపారు

2018 దైనందిని ఆవిష్కరణ

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి మండల పరిషత్తు అధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి పేరిట ముద్రించిన నూతన ఆంగ్ల సంవత్సరం 2018 దైనందిని, క్యాలెండర్లను మంత్రి గంటా శ్రీనివాసరావు నగరంలోని ఆయన నివాసంలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణవేణి, భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిక్కాల విజయ్‌బాబు, మండల తెదేపా అధ్యక్షుడు డీఏఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు



దైనందిని ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా

భీమిలిలో ఇంటి పన్నుల మేళా ప్రారంభం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించుకుని ఇళ్లను నిర్మించుకుని జీవిస్తున్న పేదల ఇళ్లకు ఆస్తిపన్నులు విధించేందుకు భీమిలి జోన్‌లో ఇంటి పన్నుల మేళా ప్రారంభించారు. భీమిలి జోనల్ కార్యాలయంలో ఇందుకు సంబంధించి రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల రెవెన్యూ, మున్సిపల్ స్థలాల్లో ఇళ్లను నిర్మించుకున్న పేదల ఆస్తులకు అన్నిరకాల హక్కులను కల్పించడంలో భాగంగా ఆస్తిపన్నులను విధించాలని నిర్ణయించిన సంగతి విదితమే. భీమిలి జోన్ పరిధిలో 536 మందికి ఇటీవల పట్టాలు మంజూరు చేశారు. వీరంతా తమ పేరిట ఆస్తిపన్నులు వేసుకోవటానికి ఈ ఇంటి పన్నుల మేళాను ఏర్పాటు చేశారు. భీమిలిలోని 28 వార్డుల్లో పట్టాలు పొందిన పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భీమిలి జెడ్సీ బి.సన్యాసినాయుడు కోరుతున్నారు.



భీమిలిలో పన్నుల విధింపు కోసం దరఖాస్తులు సమర్పిస్తున్న దృశ్యం

విద్యుత్తు సరఫరా నిలిపివేతతో ఇబ్బందులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్‌లోని ఎల్ఐజీ- ఏ గృహ సముదాయాల్లో శనివారం ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్తు సరఫరా నిలిపేయడంతో నివాసితులు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలు వాటిల్లకుండా స్తంభాల లైన్లకు తీగల మార్పిడితోపాటు మరమ్మతుల ప్రక్రియ కూడా సిబ్బంది చేపట్టారు. దీంతో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపేశారు. ఎలాంటి సమాచారం తెలపకుండా హఠాత్తుగా సరఫరా నిలిపేయడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని స్థానికులు వాపోతున్నారు.

యువత నూతన పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలి

సాగర్‌నగర్: వ్యర్థాలను పునర్వినియోగించే విధానాలపై నూతన పరిజ్ఞానాన్ని యువత అభివృద్ధి చేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర నిపుణుడు ఆచార్య కె.కామేశ్వరరావు సూచించారు. గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో భారత ప్రభుత్వ శాస్త్రసాంకేతిక విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఇన్‌స్పైర్ సైన్స్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని పలు ముఖ్యాంశాలపై ప్రసంగించారు. కాలుష్యం వల్ల దేశంలోని పలు నదులు మనుగడ ఏ విధంగా కోల్పోతున్నాయో వివరించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ శాస్త్రవేత్త ఆచార్య పి.కొండయ్య, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రొఫెసర్ కె.గీతా వేమగంటి మాట్లాడారు. అనంతరం విచ్చేసిన దేశంలోని పలు సంస్థల శాస్త్రవేత్తలు, నిపుణులను గీతం సంబంధిత విభాగ ప్రిన్సిపల్ కె.అరుణలక్ష్మి, ఎన్.లక్ష్మణదాస్, రాజగోపాల్ తదితర ఆచార్యులు సత్కరించారు. డీఎస్టీ శాస్త్రవేత్త డాక్టర్ ఉమేష్‌శర్మ, వి.కె.జైన్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభకు మెరుగులు పెట్టుకొంటూ అథ్లెటిక్స్‌లో పతకాలను సొంతం చేసుకుంటున్నారు. పాఠశాలలో చదువుతున్న బి.భూమిక, లక్ష్మణ్, వికాస్, దివాకర్, చిన్నారావు, సయ్యద్‌లు పోర్టు స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 100, 200, 400 మీటర్ల పరుగుపందెంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జనవరి 9, 10 తేదీల్లో గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని అక్కడ కూడా రాణించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించేలా సాధన ఇస్తామని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి.రాము తెలుపుతూ విజేతలను అభినందించారు.



అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

'జన్మభూమి - మావూరు'ను విజయవంతం చేయాలి

భీమునిపట్నం: భీమిలిలో జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించే 'జన్మభూమి - మావూరు' కార్యక్రమానికి అన్నివర్గాలు హాజరై విజయవంతం చేయాలని భీమిలి జెడ్సీ బి.సన్యాసినాయుడు కోరారు. భీమిలి జోనల్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం జన్మభూమి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్సీ

గ్రామీణభీమిలి: జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ భీమిలి మండలంలో అయిదో విడత జన్మభూమి-మావూరు సభలు జరుగుతాయని మండల అభివృద్ధి అధికారి కె.హరిప్రసాదరావు తెలిపారు. భీమిలి మండల కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీ యరబాల కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు, తహసీల్దారు గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్పీడీవో సి.హెచ్.నిర్మలాదేవి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమం నిర్వహణపై మండల స్థాయి అధికారులు ఎమ్పీడీవో ఛాంబర్‌లో శనివారం సమావేశమయ్యారు. తహశీల్దార్ కె.రమాదేవి, డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌బాబు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎ.ఇ హిమబిందు, ఎ.ఇ ఎల్.వై.కాంతమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింహగిరిపై అఖండ హరినామ సంకీర్తన

సింహాచలం, న్యూస్‌టుడే: హరినామ సంకీర్తనల ద్వారా భగవంతుని పట్ల భక్తుల్లో శరణాగతి భావం పెరుగుతుందని హరే కృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస అన్నారు. సింహగిరిపై శ్రీకృష్ణ చైతన్యమహాప్రభువు పాదముద్రికల వద్ద శనివారం అఖండ హరినామ సంకీర్తనల కార్యక్రమం జరిగింది. చంద్రదాస మాట్లాడుతూ భగవంతుని ఆరాధనలో సంకీర్తనలే ప్రధానమన్నారు. కృష్ణ చైతన్య ప్రభువు క్రీ.శ.1510లో సింహాచల క్షేత్రాన్ని సందర్శించి, శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వైభవాన్ని తన సంకీర్తనలతో గానం చేశారన్నారు. అందుకు చిహ్నంగా సింహగిరిపై రూ.100 టిక్కెట్లు విక్రయించే కౌంటర్ వద్ద 1930లో కృష్ణ చైతన్య ప్రభువుల పాద ముద్రికలు ప్రతిష్ఠించారని తెలిపారు.

యువతలో పెరుగుతున్న సేవాభావం

కొమ్మాది: యువత ఓ పక్క చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగడం అభినందనీయమని జేఎన్‌టీయూకే ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.శ్రీకుమార్ పేర్కొన్నారు. మధురవాడ గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో 'సత్కార్య' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీకుమార్, విశిష్ట అతిథిగా ప్రేమ ఆసుపత్రి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.వి.ఆదినారాయణరావులు పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాయత్రి విద్యాపరిషత్ అధ్యక్షుడు ఎ.ఎస్.ఎన్.ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బి.కోటేశ్వరరావు, విద్యార్థుల అనుసంధానకర్త డీన్ డాక్టర్ వై.వి.పి.కె.రాఘవ, సీఎస్ఎస్ఆర్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ సి.వి.నాగేశ్వరరావులు మాట్లాడారు. విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, ఆచార్య దక్షిణామూర్తి, ఉపాధికల్పనాధికారి డాక్టర్ పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌టీకి అవకాశం కోరుతూ ఆందోళన

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస, భీమిలి పరిసర ప్రాంతాల్లోని 2016-18 విద్యా సంవత్సరం ప్రభుత్వ, ప్రయివేటు ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల(డైట్) విద్యార్థులు తగరపువలసలో శనివారం ఆందోళన చేశారు. ఎస్ఎఫ్ఐ భీమిలి డివిజన్ కార్యదర్శి కణితి ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి గుడివాడ రాంకుమార్, డైట్ విద్యార్థి సంఘం నేతలు ఆర్.భార్గవి, వరలక్ష్మి మాట్లాడుతూ వచ్చేఏడాదిలో టీఆర్‌టీ నిర్వహించే నాటికి వాస్తవంగా 2016-18 బ్యాచ్ విద్యా సంవత్సరం పూర్తి అవుతుందన్నారు. అయినప్పటికీ ఇంకా ప్రథమ ఏడాది పరీక్షల్ని ప్రభుత్వం నిర్వహించలేదన్నారు. వెంటనే పరీక్షలు నిర్వహించి తమకు కూడా వచ్చే ఏడాదిలో నిర్వహించే టీఆర్‌టీ(ఉపాధ్యాయ నియామక పరీక్ష)కు అనుమతించాలని డిమాండ్ చేశారు.



తగరపువలస కూడలిలో మానవహారం చేస్తున్న డైట్ కళాశాలల 2016-18 బ్యాచ్ విద్యార్థులు

ఘనంగా దుర్గాదేవి జాతర

కొమ్మాది: చంద్రంపాలెం జాతరగట్టుపై వెలసిన శ్రీదుర్గాదేవి అమ్మవారి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. పంచామృతాభిషేకాలతో పాటు పుష్పార్చన, ప్రత్యేక కుంకుమ పూజలను జరిపి సహస్ర దీపారాధన చేశారు. మధ్యాహ్నం జగ్గుపిల్లి అప్పలస్వామి, అప్పారావు, సూరినారాయణ, చిన్నయ్యల ఆర్థిక సహాయంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో దుర్గాలమ్మ సంక్షేమ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు పోతినవరం, అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు, ధర్మకర్త పిళ్లా కృష్ణనాయుడు, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్లి అప్పలరాజు, మాజీ సర్పంచి కుడితిరామారావు, పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో పతకాలు

తగరపువలస, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా శనివారం నిర్వహించిన యోగా పోటీల్లో చిట్టివలసకు చెందిన క్రీడాకారులకు పతకాలు లభించాయి. 35 ఏళ్ల పైబడిన విభాగంలో చిలకా రమేశ్‌కి రెండోస్థానం, 8 నుంచి 11 ఏళ్లలోపు విభాగంలో ప్రసన్నకి మూడో స్థానం, జగ్గుకి నాల్గో స్థానం లభించాయి.

ఘనంగా ఓక్రిడ్జ్ వార్షికోత్సవం

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస దరి సింగనబంద ఓక్రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాల తొమ్మిదో వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. పీపుల్స్ కంబైన్ ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ ఛైర్మన్ సోమి దాసు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యాసంస్థగా ఓక్రిడ్జ్ నిలవడం గర్వకారణమన్నారు. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలకు దీటుగా విద్యార్థుల్లో సమగ్ర మూర్తిమత్వాన్ని(ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్) పెంపొందిస్తున్నట్లు చెప్పారు. పీపుల్ కంబైన్ గ్రూప్ ఛైర్మన్ తుమ్మల నాగప్రసాద్, ఎండీ యార్లగడ్డ రాజశేఖరబాబు, జేఎండీ మండవ ప్రసన్నఆంజనేయులు మాట్లాడుతూ పరివర్తన పేరిట నిర్వహిస్తున్న ఈ ఉత్సవం ముఖ్యోద్దేశం 'రేపటి మార్పు కోసం' అన్నారు. విద్యార్థుల సంగీత, క్రీడా, నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిజూబేబీ, డైరెక్టర్ ఆశిష్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల నృత్యప్రదర్శన

తెరపై ఈనాడు

తాతా: ఒక్కక్షణం
సప్తగిరి : ఎంసీఏ
గణేశ్ : హలో
దుర్గా : ఎంసీఏ
(మధురవాడ)

భీమిలి

యువతలో జాగృతికి కృషి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: జాగృతి యాత్ర బృంద సభ్యులు తమ పర్యటనలో భాగంగా శనివారం గీతం డీమ్డ్ వర్సిటీకి విచ్చేసి విద్యార్థులతో సమావేశమయ్యారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ దేశంలోని వివిధ రాష్ట్రాల యువతలో స్ఫూర్తి నింపే లక్ష్యంతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో కూడిన సుమారు 500 మంది బృంద సభ్యులు విచ్చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీతం ప్రొ-వీసీ ఆచార్య కె.శివరామకృష్ణ మాట్లాడుతూ జాతి నిర్మాణంలో భాగంగా ఈ తరహా ఆలోచనలు యువతకు అవసరమన్నారు. జాగృతియాత్ర ద్వారా దేశంలో ఇప్పటి వరకు సుమారు 600మందికి ఉపాధి మార్గాలు కల్పించడం అభినందనీయమన్నారు. గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్ పి.షీలా మాట్లాడారు. టాప్ రియాలటీ సహ వ్యవస్థాపకుడు టి.జిగ్నేష్ మాట్లాడుతూ ఇంక్యుబేషన్ కేంద్రాల ద్వారా యువతరం ఆలోచనలకు కార్యరూపం కల్పించే లక్ష్యంతో ఈ యాత్ర చేపట్టామన్నారు. జాగృతియాత్ర సభ్యులు అనంతకృష్ణ, రైతుమిత్ర కె.రాంబాబు మాట్లాడారు.

వెంకన్న అలంకరణలో అప్పన్న

సింహాచలం,న్యూస్‌టుడే: రాపత్ ఉత్సవాల్లో భాగంగా శనివారం అప్పన్నస్వామి వెంకటేశ్వర స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయంలో రాత్రి 7గంటల తర్వాత దర్శనాలు నిలుపుదల చేశారు. అనంతర స్వామికి ప్రత్యేక పూజలు చేసి, వెంకటేశ్వర స్వామిగా అలంకరణ చేశారు. మాడ వీధుల్లో స్వామి తిరువీధి ఉత్సవం వైభవంగా నిర్వహించారు.

✶ సింహగిరిపై శుక్రవారం జరిగిన వైకుంఠ ఏకాదశి ఉత్సవం సందర్భంగా రూ.16.80లక్షల ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో రామచంద్రమోహన్ తెలిపారు. ఉత్సవం నాడు విక్రయించిన రూ.500, రూ.100 దర్శనం టిక్కెట్లతోపాటు ప్రసాదాల విక్రయాలపై ఈ మొత్తం ఆదాయం వచ్చిందన్నారు.



అప్పన్న స్వామి తిరువీధి ఉత్సవం

అమ్మవారికి విశేష అర్చనలు

అడివివరం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సింహాచలం దేవస్థానం ఉప దేవాలయం వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు గోదాదేవి అమ్మవారికి విశేష అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. తిరుప్పావై పాశురాలను స్వామి, అమ్మవార్లకు విన్నపం చేశారు. తెల్లవారుజామున జరిగిన సేవాకాలంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని సేవించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: వేములవలస పురవీధుల్లో అప్పన్నస్వామి వారి ఊరేగింపు కార్యక్రమం అప్పన్నస్వామి పీఠం ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ మేరకు అప్పన్న స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి నారాయణ నామస్మరణ చేస్తూ ఊరేగించారు. గ్రామస్థులు పల్లకీలోని స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పన్నస్వామి భక్తులు, మాలలు ధరించిన భక్తులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



వేములవలస కూడలిలో ప్రారంభమైన అప్పన్న స్వామివారి ఊరేగింపు

శ్రీ సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ

ఆనందపురం, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లంకి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మాతృభూమి ఫౌండేషన్ సమకూర్చిన శ్రీ సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రజాప్రతినిధులు శనివారం ఆవిష్కరించారు. విద్యార్థులు విజ్ఞానవంతులుగా ఎదగాలని, వారికి సరస్వతి మాత అనుగ్రహం ఉండాలని ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, గ్రామ సర్పంచి పిన్నింటి శైలజా సత్యవాహిని, కాకర వెంకటరమణ, ప్రసాదరావు పట్నాయక్ ఆకాంక్షించారు.

కోతకు గురైన తీరం



సాగర్‌నగర్, న్యూస్‌టుడే: పెదరుషికొండ సమీప బీచ్‌లో సముద్ర కెరటాలు బాగా ముందుకు రావడంతో తీరం కోతకు గురైంది. తీరానికి ఎదురుగా ఉన్న తాటిచెట్ల సమీప ఇసుక దిబ్బల వరకు అలలు ప్రవేశించాయి. సందర్శకులు కూర్చోవడానికి అనువుగా ఉన్న ఇసుక తిన్నెలు జలమయమయ్యాయి. బీచ్‌కు ఇరువైపులా చిన్నపాటి గులక రాళ్లు బయటపడి కనువిందు చేస్తున్నాయి.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

పీఎంపాలెం, న్యూస్‌టుడే: సాయి గణపతి ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు సంయుక్తంగా నిర్వహించిన సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక సదస్సు ముగింపు వేడుకలు శనివారం పీఎంపాలెం వి.కన్వెన్షన్‌లో ఘనంగా జరిగాయి. ఆయా కళాశాలల్లో గత ఏడాది విద్యా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఛైర్మన్ టి.భాస్కరరావు, కరస్పాండెంట్ ఎస్.వేణుగోపాల్‌లు పతకాలు, ధ్రువపత్రాలు అందించారు. అయిదు రోజుల పాటు కళాశాలలో నిర్వహించిన 200 పైగా సాంకేతిక నమూనాల ప్రదర్శనల్లో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి వారికి అభినందనలు తెలియజేశారు. ఛైర్మన్ టి.భాస్కరరావు, ప్రిన్సిపల్ సి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి బీచ్ సందర్శన

సాగర్‌నగర్: రుషికొండ బీచ్ పరిసరాలను రాష్ట్ర పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బీచ్‌లో సందర్శకుల ప్రయోజనార్థం కల్పించిన సదుపాయాలు . . భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆరా తీశారు. పారిశుద్ధ్య సమస్యలు వాటిల్లకుండా తీరప్రాంతాన్ని శుభ్రంగా ఉంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. టూరిజం ఈడీ శ్రీరాములు నాయుడు, డీవీఎం ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

పద్మనాభం, న్యూస్‌టుడే: రేవిడి వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో పాఠశాల కో-ఆప్షన్ సభ్యుడు మరగడ అప్పారావు తన సొంత నిధులు వెచ్చించి ఈ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.

వీతంలో ముగిసిన కార్యశాల

ఆనందపురం, న్యూస్‌టుడే: మిందివానిపాలెం సమీపంలోని వీతం ఇంజినీరింగ్ కళాశాలలో 'ఎథికల్ హ్యాకింగ్ అండ్ హౌటూ మేక్ మనీ ఆన్‌లైన్' అన్న అంశంపై బెంగళూరుకి చెందిన స్ప్రైరీ టెక్నాలజీస్ కంపెనీ నిర్వహించిన రెండు రోజుల కార్యశాల శనివారం ముగిసింది. ఈ మేరకు వివిధ కళాశాలల నుంచి విచ్చేసిన 200 మంది విద్యార్థులకు స్ప్రైరీ టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులు మొబైల్, వ్యక్తిగత కంప్యూటర్ ద్వారా జరిపే ఆర్థిక లావాదేవీలు, వాటి నిర్వహణ, గోప్యత అన్న అంశాలపై అవగాహన కల్పించారు. ఆయా అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులను స్ప్రైరీ టెక్నాలజీస్ సంస్థ ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక చేసింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సూర్యనారాయణ, ప్రధానాచార్యుడు శ్రీధర్ పట్నాయక్, అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

భీమునిపట్నం: జిల్లాస్థాయిలో గోల్ ఇండియా స్పీడ్‌స్టార్ సంస్థ ఈనెల 28 విశాఖ పోర్టుస్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో భీమిలి సన్ స్కూలు విద్యార్థులు పలువురు ప్రతిభను చూపి నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వంద మీటర్ల పరుగులో బి.దినేష్‌సాయి, ఎస్.ధర్మరాజు, 200 మీటర్ల పరుగులో కె.మహేంద్ర, ఆర్.కల్యాణి, ఎస్.ధర్మరాజు, 400 మీటర్ల పరుగులో బి.భరత్‌కృష్ణ, డి.అనితశ్రీ విజయం సాధించారు. విజేతల్ని స్కూలు డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

పాఠశాల విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం, ఆనందపురం మండలాల పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మద్ది గ్రామానికి చెందిన ఓం సాయి డాట్ కామ్ పాఠశాల కరస్పాండెంట్ జి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అయిదు నుంచి ఎనిమిది తరగతులు చదువుతున్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు ఎవరైనా జనవరి 5వ తేదీ లోపు తమ వివరాలను 9440957505, 9182470036 నెంబర్లలో తెలియజేయాలని సూచించారు.

గురుకులానికి స్థలాన్ని కేటాయించాలని వినతి

చిప్పాడ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: అన్నవరం పాత బీసీ హాస్టల్‌లో తాత్కాలికంగా నడుస్తున్న ఏపీ మత్స్యకార బాలికల గురుకుల విద్యాలయానికి శాశ్వత భవనాలు నిర్మించేందుకు 10 ఎకరాల స్థలాన్ని మంజూరు చేయాలని పంచాయతీ ప్రజాప్రతినిధులు కోరారు. భీమిలిలో తహసీల్దారు గంగాధరరావుని శనివారం కలిసి ఈ మేరకు విన్నవించారు. సర్పంచి మైలపల్లి దుర్గమ్మ, ఎమ్పీటీసీ సభ్యుడు మైలపల్లి రామస్వామి, గ్రామపెద్దలు, మత్స్యకార నాయకులు మాట్లాడుతూ స్థలం కేటాయించకుంటే గురుకులాన్ని వేరే మండలానికి తరలిస్తామని సంబంధిత అధికారులు తమకు చెప్పారన్నారు. వెంటనే స్థలాన్ని కేటాయించాలని కోరారు.

గాజువాక

గాజువాక సినిమాలు

కన్య: **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి),** శ్రీకన్య: **2 కంట్రీస్**
లక్ష్మీకాంత్, లక్ష్మి, విశేష్: **ఒక్క క్షణం,**
మినీ మోహినీ: **మామ ఓ చందమామ,** శ్రీకన్య హెవెన్: **రాజాది గ్రేట్**
మోహినీ (35ఎంఎం), అరుణ, అన్నపూర్ణ: **హలో**
మోహినీ (70ఎంఎం): **టైగర్ జిందాహై**

కల్యాణం... కమనీయం...

లోక కల్యాణార్థం ఎస్‌వీఎస్ చేస్తున్న కృషి అభినందనీయం

నాలుగు వేల మంది భక్తులు పాల్గొనగా.. సుమారు 12 మంది రుత్వికులు శ్రీవారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. వైకుంఠ ద్వాదశి పర్వదినాన షీలానగర్ ఎస్టీబీఎల్ సినీవరల్డ్ ప్రాంగణంలో శనివారం సాయంత్రం శ్రీవారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఎస్‌వీఎస్ సేవాసమితి, ఎస్టీబీఎల్ ప్రాజక్ట్స్ సంయుక్తంగా దీనిని నిర్వహించారు. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూప నందేంద్ర సరస్వతి సమక్షంలో అర్చకులు సంప్రదాయబద్ధంగా వివాహ తంతు జరిపారు. – న్యూస్‌టుడే, అక్కిరెడ్డిపాలెం


మంగళసూత్రాలు చూపిస్తున్న అర్చకులు


కల్యాణాన్ని తిలకిస్తున్న స్వరూప నందేంద్ర సరస్వతి స్వామీజీ


పూజల్లో మంత్రి కామినేని శ్రీనివాస్

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

బీసీరోడ్డు(గాజువాక), న్యూస్‌టుడే : బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు, కౌమార దశలో వచ్చే శారీరక, మానసిక సమస్యలపై అవగాహన కల్పించేందుకు శనివారం బీసీరోడ్డులో ర్యాలీ నిర్వహించారు. యాక్సెప్ట్-యునిసెఫ్ సంస్థ ఆధ్వర్యంలో నెహ్రూనగర్ జాగృతి మహావిద్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యునిసెఫ్ కో-ఆర్డినేటర్ జ్యోతిశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్య పరిరక్షణ, శారీరక మార్పులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపల్ ప్రేమ్‌కుమార్‌రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.



ప్రదర్శనలో పాల్గొన్న జాగృతి మహావిద్యాలయ చిన్నారులు, ఉపాధ్యాయులు

గాజువాక

క్రీడలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి

ఉక్కునగరం : క్రీడలు విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు తోడ్పడతాయని ఉక్కునగరం డిఎవి పాఠశాల ఎంఎల్‌సీ ఛైర్మన్, ఉక్కు జీయం(హెచ్‌ఆర్) రాజు ఐజాక్ అన్నారు. ఉక్కునగరం డి.ఎ.వి. పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవాల సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తల్లితండ్రులు పిల్లలను క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చి ఆ దిశగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపల్ కె.వి.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించడం హర్షణీయం అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలపించిన గీతాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల క్రీడా ఉపాధ్యాయులు బి.మల్లేశ్వరరావు, శివన్నారాయణ, శంకర్, ఇతర ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు.

నూతన సంవత్సరం అందరికీ శుభం కలగాలి : నూతన సంవత్సరం అందరికీ శుభకరం కావాలని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల ప్రిన్సిపల్ విశాలాక్షి, హెచ్‌ఎం అరుంధతి ఆకాంక్షించారు. పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో వారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న పాఠశాల ఛైర్మన్ రాజు ఐజాక్

విశాఖలో జనవరి 3 నుంచి 12 వరకు సౌత్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలను నిర్వహించనున్నామని ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య విజయమోహన్ తెలిపారు.

సమాజ శ్రేయస్సుకు సేవా సంస్థల కృషి



గొడ్డువానిపాలెం సభలో మాట్లాడుతున్న సీఐ సోమశేఖర్

పెదగంట్యాడ : సమాజ శ్రేయస్సుకు సేవా సంస్థలు తగిన కృషి చేయాలని న్యూపోర్టు పోలీసుస్టేషన్ సీఐ సోమశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం గొడ్డువానిపాలెం పాఠశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారంపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. యాంత్రిక జీవనంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయని, ఫలితంగా ప్రతి ఒక్కరూ రోగాల బారిన పడుతున్నారన్నారు. సంస్థ టీఎంవో పేర్ల అప్పారావు, పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ, వైద్యాధికారి ఎస్తేర్‌రాణి, ఫౌండేషన్ సభ్యులు ధనరాజు, చైతన్య, దాసు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చెప్పాలి

దయాల్‌నగర్ (గాజువాక) : తెలుగుదేశం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని వైకాపా నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 62వ వార్డు దయాల్‌నగర్‌లో వార్డు అధ్యక్షుడు బొడ్డు నర్సింహపాత్రుడు అధ్యక్షతన శనివారం జరిగిన రచ్చబండలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నగర వ్యాప్తంగా నిర్వహించే రచ్చబండ గ్రామసభల్లో నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలన్నారు. అనంతరం పార్టీ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి, మళ్లను కార్యకర్తలంతా ఘనంగా సత్కరించారు.



వైకాపా నగర అధ్యక్షుడు విజయప్రసాద్, నాగిరెడ్డిలను సత్కరిస్తున్న నాయకులు

సంబరాలకు సన్నాహాలు

ఉక్కునగరం : ఉక్కునగరంలో నూతన సంవత్సర వేడుకలకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కళాక్షేత్రంలో ట్రెండీ నైటు పేరుతో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు కళాక్షేత్రం కార్యదర్శి అశోక్ కుమార్ తెలిపారు. ★ ఆంధ్రకేసరి కళాక్షేత్రంలో ఎనర్జిటిక్ వెస్టర్న్ డ్యాన్స్, బాక్సర్ కిరణ్ ప్రత్యేక కార్యక్రమం, లైవ్ డీజే, నేపథ్య గాయకులు మానస, లోకేష్ కార్యక్రమాలతో అలరించనున్నట్టు కళాక్షేత్రం కార్యదర్శి కె.వి.గౌరీ ప్రసాద్ తెలిపారు. ★ స్టీల్ క్లబ్‌లో నేపథ్య గాయకులు మోహన, ధనుంజయ్, శివ మిమిక్రి, డ్యాన్స్ మస్తీ పేరుతో పలు నృత్య కార్యక్రమాలు అలరించనున్నట్టు క్లబ్ కార్యదర్శి విద్యుత్తు కుమార్ వర్మ తెలిపారు. ★ ఉక్కునగరం క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలను మల్టీపర్పస్ హాలులో నిర్వహించనున్నట్టు క్లబ్ కార్యదర్శి దుర్గా ప్రసాద్ తెలిపారు.

విశాఖ తూర్పు

విశాఖలో 3 నుంచి క్రికెట్ పోటీలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశాఖలో జనవరి 3 నుంచి 12 వరకు సౌతిండియా అంతర్ విశ్వవిద్యాలయాల వన్డే క్రికెట్ పోటీలను నిర్వహించనున్నామని ఏయూ క్రీడా విభాగం సంచాలకుడు ఆచార్య విజయమోహన్ తెలిపారు. దాదాపు 100 విశ్వవిద్యాలయాలకుగాను 98 విశ్వవిద్యాలయాలు ఈ పోటీల్లో పాల్గొనేందుకు సంసిద్ధత తెలిపాయన్నారు. వీటిని రఘు కళాశాలతో పాటు రైల్వే, పోర్టు, స్టీల్‌ప్లాంట్ మైదానాల్లో నిర్వహిస్తామన్నారు.

మందుబాబులపై కేసులు

విశాలాక్షినగర్: శనివారం ఉదయం చినగదిలి సాయిబాబా ఆలయం వద్ద జీవీఎంసీ చెత్త తరలించే వాహన ప్రమాదం జరిగిన నేపథ్యంలో సాయంత్రం ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు అదే కూడలిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. జీవీఎంసీ చెత్త తరలించే మూడు టాటా ఏస్ వాహన డ్రైవర్లకు బీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేయగా మద్యం తాగినట్లు రుజువు అయ్యిందని ట్రాఫిక్ ఎస్సై సురేష్ కుమార్ తెలిపారు. వీరిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.





వివిధ రకాల పువ్వులు



.పుష్ప ప్రదర్శన శాలలో ఫోటోలు తీసుకుంటూ

సాఫ్ట్‌వేర్ కంటే

మన నేలల్లోని వైవిధ్య స్వభావాన్ని ఆదాయంగా మలచుకోవాలి

అగ్రిటెక్‌పై దృష్టిపెట్టాలి

ఫ్లోరి కల్చర్ నిపుణులు వరదరాజన్

విశాఖ ఉత్సవ్‌లో పుష్ప ప్రదర్శనది ప్రత్యేక స్థానం. మూడు రోజుల పాటు 'పరిమళ' పేరుతో వుడా పార్కులోని ఎంజీఎం మైదానంలో కొలువైన అరుదైన పుష్పజాతులను తీసుకురావడం వెనుక బెంగళూరుకు చెందిన ఫ్లోరికల్చర్ నిపుణులు కె.వరదరాజన్ కృషి చాలా ఉంది. ఆయనతో 'న్యూస్‌టుడే' ప్రత్యేకంగా మాట్లాడింది. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.. – న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం



వాటిని అలాగే పెంచాలి...

గ్రీన్ హౌస్‌లలో ఖరీదైన కొన్ని జాతులను తేలిగ్గా ఉత్పత్తి చేయవచ్చు. వాటిలో ఆర్కిడ్స్, క్రిశాంతిమమ్స్, సింబీడియం ఆర్కిడ్స్, హైడ్రోజియస్, క్రోడియస్, బ్రాంజియస్, క్లోరేషియా వంటి పువ్వులు ప్రత్యేక వాతావరణంలో మాత్రమే పెరుగుతాయి. వీటికి అలంకరణ పరిశ్రమలో మంచి డిమాండు ఉంది.





ప్రదర్శన అంటే ప్రాణం లేచివచ్చేస్తుంది...

పుష్పప్రదర్శన అంటే మాకు చాలా ఇష్టం. మంచి పూవు ఎక్కడున్నా తీసుకురావాలని తపిస్తుంటాం. మన దేశంలోని దిల్లీ, బెంగళూరు, కొట్టాయం, ఈశాన్య ప్రాంతాల నుంచే కాక విదేశాల నుంచి కూడా పుష్పాలను తీసుకువచ్చి అలంకరిస్తాం.

విశాఖకు ఆ వైవిధ్యం ఉంది...

విశాఖ జిల్లా వాతావరణం చాలా భిన్నంగా ఉంది. ఇక్కడ ఖరీదైన, అరుదైన, పరిమళభరిత పుష్పాలను పండించేందుకు చాలా అవకాశాలున్నాయి. పాడేరు, అరకు తదితర కొండ ప్రాంతాలలో దేశ, విదేశాల్లోని వైవిధ్యమైన పుష్ప జాతులను పండించవచ్చు.

★ బెంగళూరులో కార్నేషియన్స్, బర్డ్‌ఆఫ్ ప్యారడైజ్, గులాబీలు, లిల్లీ పువ్వులలో పలు రకాలు పండుతాయి. ఇక్కడ కూడా వీటిని పండించవచ్చు.

★ సముద్ర తీర వాతావరణంలో తేమ శాతం ఎక్కువ ఉంటుంది. దుబాయిలో మాదిరిగా ఇక్కడ కూడా సముద్రానికి ఆరేడు కిలోమీటర్ల దూరంలో ఆర్కిడ్స్‌ను పండించవచ్చు.

వాటితో అద్భుతాలు చేయొచ్చు...

నేడు అంతా సాఫ్ట్‌వేర్ రంగంపైనే దృష్టిసారిస్తున్నారు. కానీ అగ్రిటెక్ రంగంలోని లోతును, విస్తృతిని గుర్తించడం లేదు. మనకున్న భిన్నమైన వాతావరణాలు, నేల స్వభావాల దన్నుతో అద్భుతాలు చేయొచ్చు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన నడక

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: మహిళల్లో పెరుగుతున్న రొమ్ముక్యాన్సర్‌పై అందరిలో చైతన్యం తీసుకువచ్చేందుకు మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ విజేతలతో శనివారం వుడా ఆరోగ్య ప్రాంగణంలో అవగాహన నడక నిర్వహించారు. జనవరి 7న నగరంలో నిర్వహించే పింక్‌థాన్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఆసుపత్రి ఎం.డి. డాక్టర్ వి.మురళీకృష్ణ, పింక్‌థాన్ ప్రతినిధులు కిరణ్మయి, శిరీష, విజయా మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సాజిద పాల్గొన్నారు.



అవగాహన నడకలో క్యాన్సర్ విజేతలు

కారు నుంచి ఎగసిన మంటలు



కారు నుంచి ఎగసిపడుతున్న మంటలు

వేపగుంట, న్యూస్‌టుడే : కారు నుంచి హఠాత్తుగా మంటలు ఎగసిన సంఘటన శనివారం వేపగుంట కూడలిలో చోటు చేసుకుంది. నగరంలోని రామ్‌నగర్‌కు చెందిన శశిరేఖ కొత్తమండలం దెందేరులో ఎస్‌బీఐ బ్రాంచి మేనేజరుగా పని చేస్తున్నారు. శనివారం విధులు ముగించుకుని దెందేరు నుంచి రామ్‌నగర్‌కు కారులో బయలుదేరారు. వేపగుంట కూడలికి వద్దకు వచ్చే సరికి కారు ముందు భాగం నుంచి హఠాత్తుగా మంటలు వచ్చాయి. షాక్‌కు గురైన ఆమె వెంటనే కారుని ఆపి బయటకు వచ్చేశారు. స్థానికులు నీరు, ఇసుకను పోసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కారు పాక్షికంగా దగ్ధమైంది. స్థానికులు శశిరేఖకు సపర్యలు చేసి ధైర్యం చెప్పారు. బ్యాటరీలో సమస్య ఏర్పడటం వల్ల మంటలు చెలరేగి ఉంటాయని స్థానిక మెకానిక్‌లు అంటున్నారు.

వజ్రకవచధారిగా శ్రీనివాసుడు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ముక్కోటి ద్వాదశి సందర్భంగా ఎంవీపీకాలనీ సెక్టారు-6లోని వేంకటేశ్వరస్వామి, ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు జరిపారు. శనివారం ఉదయం నుంచి ఆలయంలో కొలువు దీరిన వెంకటేశ్వరస్వామికి విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. వజ్రకవచధారిగా శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చాడు. మూలవిరాట్‌తో పాటు ఉత్సవ మూర్తులను కూడా ఉంచి పూజలు చేశారు. సాయంత్రం నుంచి ఆలయం ఆవరణలో అన్నమయ్య సంకీర్తనల కార్యక్రమం నిర్వహించారు. సుభశ్రీ, సౌజన్య, చంద్రకళ, వీణ, బాలత్రిపురసుందరి తదితర గాయకులు పలు భక్తిగీతాలను ఆలపించారు.



పూజలందుకుంటున్న శ్రీనివాసుడు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



వీసీ నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు చెబుతున్న ఆచార్య ఉమామహేశ్వరరావు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శనివారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య ఉమామహేశ్వరరావుకు ఏయూ రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతూ శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు అందించారు. ఏయూలోని బోధనేతర సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ మిఠాయిలు అందించారు.

హిడెన్‌స్పాట్‌లో...

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: స్థానిక హిడెన్ స్పాట్ మానసిక వికలాంగ సంస్థలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి కొత్త సంవత్సర పండుగ జరుపుకున్నారు. 2018కి స్వాగతం పలుకుతూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు కండిపిల్లి శ్రీనివాసరావు, మాజీ శాస్త్రవేత్త ప్రకాశరావు, అధిక సంఖ్యలో మానసిక బాలలు పాల్గొని వేడుకలు జరుపుకున్నారు.

వైకాపా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : వైకాపా ఆధ్వర్యంలో తూర్పు నియోజవర్గంలో ప్రతివార్డులోను సంక్రాంతి సంబరాలు ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నట్లు వైకాపా తూర్పునియోజకవర్గ ఇన్‌ఛార్జి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో వార్డు స్థాయి నాయకులు, మహిళ నాయకురాళ్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి వార్డుల్లో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేసి, చివరగా నియోజవర్గంలో విన్నర్‌గా ప్రకటించి వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నడింపల్లి కృష్ణంరాజు, మొల్లి అప్పారావు, నాయకులు పీతల మూర్తియాదవ్, కాళ్ల బాబురావు, శివరామకృష్ణ, అజీంఅలీ, పెసల శ్రీను, యల్లాజీ, రమణమూర్తి, గణేష్‌రెడ్డి, ముగడ. సురేష్, ఉమ, త్రినాధ్, కమల్ తదితరలు పాల్గొన్నారు.

జనవరి ఒకటిన ఐచ్ఛిక సెలవు ప్రకటించాలి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం జనవరి ఒకటో తేదీన ఐచ్ఛిక (ఆప్షనల్) సెలవును ప్రకటించినప్పటకీ విశాఖ జిల్లాలో ఐచ్ఛిక సెలవు రద్దుచేసినట్లు డీఈఓ ఇచ్చిన ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ప్రతినిధులు శనివారం డీఈఓకు వినతి పత్రం అందించారు. ఉపాధ్యాయుల సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయాన్ని పునరాలోచించాలని, 90శాతంకు పైగా ఉపాధ్యాయులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నందు సానుకూలంగా స్పందించాలని ఈ వినతిపత్రంలో పొందుపరిచారు. కేకే జాజులు, వైఏఆర్కే ప్రసాద్, ఎస్ నాగరాజు తదితంర సంఘం ప్రతినిధులు డీఈఓను కలిసిన వారిలో ఉన్నారు.

కంపోస్ట్ తయారీ కేంద్రం త్వరగా పూర్తి చేయండి

ధారపాలెం, ఆరిలోవ, న్యూస్‌టుడే : ముడసర్లోవ మురుగు నీటి శుద్ధి యంత్రం సమీపంలో నిర్మిస్తున్న కంపోస్టు షెడ్‌ను సత్వరమే పూర్తిచేసి, వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. స్వచ్ఛ విశాఖ కోసం పుష్ కార్టులు, టి.ఎం.టి. వాహనాలు, కంపేక్టర్ వాహనాలను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావడానికి చేయాల్సినవన్నీ తొందరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. ముడసర్లోవలో నిర్మిస్తున్న కంపోస్టు షెడ్‌ను ఆయన శనివారం పరిశీలించారు. ఆయనతో పాటు జోనల్ కమిషనర్ సత్యవేణి, ఎస్.ఇ. వేణుగోపాల్, ఇ.ఇ.లు చక్రవర్తి, వేంకటేశ్వరరావు, ఎ.ఇ.లు అప్పలనాయుడు, మాసాక్ పాల్గొన్నారు.

విశాఖ తూర్పు



దోభీఘాట్ ప్రారంభం

ఇసుకతోట(ఎం.వి.పి.కాలనీ), న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధి 9వ వార్డులో సింహాద్రిపురంలో నూతనంగా నిర్మించిన ధోభీఘాట్‌ను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రజకుల సౌకర్యార్థం ధోభీఘాట్‌ను ఆధునికీకరించామని ఆయన పేర్కొన్నారు. అన్నిసదుపాయాలతో నిర్మించిన నిర్మాణాన్ని రజకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయరు మళ్ల అప్పలరాజు, నాయకులు బుగత సత్యనారాయణ, బోర ధనరెడ్డి, అప్పన్న, జీవీఎంసీ ఎ.ఈ. వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.



ధోభీఘాట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నఎమ్మెల్యే వెలగపూడి

స్వచ్ఛతకు సహకరిస్తాం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : స్వచ్ఛతకు తమవంతు సహకారం అందిస్తామని, తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని పలువురు రైతులు ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛ రైతుబజారు కార్యక్రమంలో భాగంగా ప్రతీ స్టాల్ వద్ద చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశాలతో రైతులు కూడా స్పందించారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు, స్వచ్ఛబజారు సాధనకు ప్రతీస్టాల్ వద్ద చెత్తకుండీలను ఉంచారు. రైతుబజారులో స్టాల్ ముందు చెత్తకుండీలు ఉంచి, అక్కడ ఉత్పత్తి అయిన చెత్తను అక్కడే ఉన్న చెత్తకుండీలో వేస్తామని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతామని రైతులు పేర్కొన్నారు.



చెత్తకుండీలతో రైతులు

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉపాధి, స్వయంఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన సంక్షేమాధికారి ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మద్దిలపాలెం డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం, యువజన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని (జనవరి12)న పురస్కరించుకుని యువ మహోత్సవ్ పేరిట జాతీయ యువజన వారోత్సవాల ముగింపు వేడుకలను కళాశాలలో నిర్వహించారు. వివేకానంద బోధనలు ప్రతి విద్యార్థి చదవాలని కోరారు. అనంతరం పలువురు విద్యార్థులు నృత్యాలు చేసి సందడిచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జువాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రతాప్, డిక్కీ సంస్థ జనరల్ కార్యదర్శి డాక్టర్ ప్రసాద్, పరిశ్రమలశాఖ సహాయ సంచాలకులు బి.కె.వర్ధన్‌లు ఉపాధి రంగాలు, వ్యాపార అవకాశాలపై విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సమన్వయాధికారులు డాక్టర్ పి.ఉమామహేశ్వరరావు, డాక్టర్ సి.హెచ్.విష్ణుమూర్తి, డాక్టర్ రత్నభారతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



స్వామివివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



నృత్యం చేస్తున్న విద్యార్థిని

ముగిసిన నృత్యోత్సవాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ ఆర్ట్స్ అండ్ డ్యాన్స్ అసోసియేషన్, భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ నృత్యోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. మూడోరోజు కలకత్తాకు చెందిన ఎస్.భట్టాచార్య భరతనాట్యం చేసి ఆకట్టుకున్నారు. బెంగళూరుకు చెందిన చంద్రదేవిగిరిష్ కూచిపూడి నృత్యప్రదర్శనలు చేశారు. నగరానికి చెందిన సంతోషి విజయ బృందం భరతనాట్యం చేసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. హిందుస్థాన్ షిప్‌యార్డు ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎల్.వి.శరత్‌బాబు, విశాఖ మ్యూజిక్ అకాడమీ నిర్వాహకులు ఎం.ఎస్.శ్రీనివాస్, నిర్వాహకులు బి.సుదర్శన రావు, వివి ఎస్.జగన్నాథ రావు, కె.వెంకటరమణలు పాల్గొన్నారు.







అభివృద్ధిలో ముందంజ



మంత్రి పితానికి శుభాకాంక్షలు చెబుతున్న బీసీ నాయకులు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : కొత్త సంవత్సరంలో రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు దూసుకుపోతుందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన, ఫ్యాక్టరీల శాఖామాత్యులు పితాని సత్యనారాయణ అన్నారు. నగరానికి వచ్చిన ఆయన్ని పలువురు బీసీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మంత్రి పితానీని కలిసిన వారిలో ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, బీసీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పితాని ప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, శ్యామ్‌సుందర్ నాయుడు, టి.రమేష్‌లు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : విశాఖ ఉత్సవాలు ముగింపు పురస్కరించుకొని వుడా పార్కులో శనివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు. ఆంధ్రా జాలారి ప్రదర్శన, కామెడీ స్కిట్లు, మ్యాజిక్ షోలు ఆకట్టుకున్నాయి. తీన్‌మార్, ఒడిశీ నృత్యాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రోషన్ లాల్ ఆరెస్ట్రా పాటలతో ప్రేక్షకుల్ని మయమరిపించాయి. సుమారు 300 మంది కళాకారులతో 25 ప్రదర్శనలు నిర్వహించారు. కళాకారులు కూచిపూడి, జానపద, మ్యాజిక్ షో, ట్రాక్ సింగింగ్, జానపద నృత్యాలు, గజల్ లాంటి ప్రదర్శనలు పర్యాటకుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే కొంతమంది ప్రతిభ ఉన్న కళాకారులు వుడా పార్కుకే పరిమితమయ్యారు. ప్రధాన వేదికపై అవకాశం ఇస్తే బాగుంటుందని అభిప్రాయ పడ్డారు.



నటరాజ నాట్యంలో కళాకారులు




వైభవంగా శ్రీనివాసుని కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : లాసన్సు బేకాలనీ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీనివాస కల్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజా సామగ్రి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి, అనితా రెడ్డి, ఈవో శ్రీనివాస్, ఛైర్మన్ చిల్లా గోపి, సిబ్బంది పాల్గొన్నారు.





విశాఖ ఉత్తరం

ముగిసిన నృత్యోత్సవాలు

మద్దిలపాలెం: విశాఖ అర్ట్స్ అండ్ డ్యాన్స్ అసోసియేషన్, భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు పిఠాపురంకాలనీ కళా భారతి ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ నృత్యోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. మూడోరోజు కలకత్తాకు చెందిన ఎస్.భట్టాచార్య భరతనాట్యం చేసి అకట్టుకున్నారు. బెంగళూరుకు చెందిన చంద్రదేవిగిరిష్ కూచిపూడి నృత్యప్రదర్శనలు చేశారు. నగరానికి చెందిన సంతోషి విజయ బృందం భరతనాట్యం చేసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

ప్రభుత్వ పథకాల్ని ప్రజలకు చేరువచేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

మురళీనగర్: సామాన్య ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలన్నీ అందరికీ చేరువయ్యేలా కార్యకర్తలంతా కృషి చేయాలని ఉత్తర శాసనసభ్యులు పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. 38వ వార్డు ఎఎస్ఆర్‌నగర్ కమ్యూనిటీ హాలులో శనివారం సాయంత్రం జరిగిన ప్రధాని-చంద్రన్న బీమా బాండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ పథకంలో ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న లబ్ధిదారులకు బీమా బాండ్లు అందజేసారు. సామాజిక భద్రత కోసం ప్రతి ఒక్కరూ తమ పేర్లను రిజిష్టర్ చేయించుకోవాలన్నారు. ఉత్తర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తమ కార్యాలయానికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో నార్త్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సోమయాజులు, వార్డు అధ్యక్షులు ఒమ్మి నారాయణరావు, నాయుడు పాండ్రంకి, ఎం.కిరణ్, తెదేపా నాయకులు బత్తుల రమణ, జగదీష్, పి.కృష్ణవేణి, ఎ.రేణుక, సింహాచలం, ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెం: ముప్పై నాలుగో వార్డులోని వాసుదేవనగర్‌లో శనివారం చంద్రన్న బీమా పత్రాలను యూసీడీ అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, యూసీజీ పీడీ డి.వరలక్ష్మి, శ్యామలా దీపిక, పరశురామరాజు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మా కష్టాలు తీర్చరూ..!

కొన్ని రోజులు, నెలలు సంవత్సరాలుగా అక్కయ్యపాలెం పరిసర ప్రాంతాలైన దొండపర్తి, నరసింహనగర్, లలితానగర్, శ్రీనివాసనగర్, అక్కయ్యపాలెం 80 అడుగులరోడ్డు తదితర ప్రాంతాల్లోని ప్రజలు పలు సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. తమ కష్టాలను సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో ఏం చేయాలో వారికి అర్థం కావడంలేదు. దీంతో ఈనాడు వాట్సాప్‌కు ఫిర్యాదు చేసి తమ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలంటున్నారు.

– న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

'ఈనాడు వాట్సాప్' సమస్యలు

★ సమస్య: అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు పక్కన సాయికృపా అపార్ట్‌మెంట్ ఎదురుగా రెండు సంవత్సరాల కిందట జీవీఎంసీ విద్యుత్తుశాఖ హైమాస్ట్ దీపాల స్తంభాన్ని ఏర్పాటు చేసింది. స్తంభం అయితే వేశారు కానీ, వెలుగులు పంచే దీపాలు మాత్రం అమర్చడంలేదు. దీంతో విద్యుత్తు శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎవరూ స్పందించడం లేదు. మాకు సంబంధం లేదు... మీరు వెళ్లి జీవీఎంసీ ఎ.ఇ.కో లేకపోతే డి.ఇ.కో మీ సమస్యను తెలపండని సమాధానం ఇస్తున్నారు.

– ప్రసాద్, నివాసితుడు.

పరిష్కారం : ఇంతవరకు ఆ స్తంభానికి దీపాలు లేనట్లు ఫిర్యాదు ఏమీ అందలేదు. వెంటనే మా సిబ్బందిని పంపించి ఆ స్తంభానికి దీపాలు అమర్చేటట్లు చేస్తాను. – జీవీఎంసీ ఎలక్ట్రికల్ ఎ.ఇ. స్రవంతి.





★ సమస్య: జాతీయరహదారి పోర్టు ఆసుపత్రి ఎదురుగా అక్కయ్యపాలెం రామచంద్రనగర్‌లోకి రావడానికి రహదారి ఉంది. అయితే ఆ దారిలో కేంద్రీయ విద్యాలయం కూడా ఉంది. ఈ రహదారిలో నిషేధ సమయంలో భారీ వాహనాలైన లారీలు, వ్యాన్లు అధికంగా వస్తున్నాయి. అలా వీధుల్లో నుంచి పెద్ద పెద్ద వాహనాలు ప్రయాణిస్తే పాఠశాల పిల్లలకు, వీధుల్లో నివసించేవారికీ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం చూపగలరు.

– శ్రీనివాస్, రామచంద్రనగర్ నివాసితుడు.

పరిష్కారం : ఒకరోజంతా మా సిబ్బందిని ఆ రోడ్డులో ఏర్పాటు చేసి అలా వచ్చే వాహనాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతాం. కొద్దిరోజులు అపరాధ రుసుంలు విధించి తరువాత అలా మళ్లీ వస్తే కేసులు నమోదు చేస్తాను.

– నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ. భరత్‌కుమార్‌రాజు.



★ సమస్య : అక్కయ్యపాలెం 80 అడుగులరోడ్డు పక్కన రామచంద్రనగర్‌లో త్రిశూల్ అపార్ట్‌మెంట్ దరి డోర్‌నెం. 45-2-40/6 ఇంటి ముందర కాల్వలో చెత్త చెదారాలు చేరిపోయి అందులో నీరు ప్రవహించడం లేదు. ఇసుక, మట్టితో కాల్వలన్నీ మూసుకుపోయాయి. అక్కడివారు కొంతమంది ఖాళీ సీసాలు ఆ కాల్వలో పడేస్తున్నారు.

– నివాసితుడు టి.కె.మోహన్, రామచంద్రనగర్.


పరిష్కారం: వెంటనే అక్కడికి వెళ్లి కాల్వను పరిశీలించి మా సిబ్బందితో ఆ కాల్వను శుభ్రం చేయిస్తాను.

– 32వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.పాండురంగా.

ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. మీరు చేయాల్సిందల్లా మీ ప్రాంత సమస్యల చిత్రాలను తీసి, వివరాలను క్లుప్తంగా రాసి ఈ కింది వాట్సాప్ నెంబర్లకు మీ పేరుతో సహా పంపడమే.

కంచరపాలెం	98 48 52 32 76
మాధవధార	80 08 57 47 96
మురళీనగర్	80 08 57 47 93
గురుద్వారా	80 08 56 67 66
సీతంపేట	80 08 31 99 33
అక్కయ్యపాలెం	80 08 57 47 90





★ సమస్య : దొండపర్తి రైల్వేస్టేషన్‌రోడ్డులోని మంత్రాలయ లాడ్జి పక్కన కల్యాణ్ ఎస్టేట్స్ సెల్లారులో డ్రైనేజీ లీకేజీ అయ్యి మురుగునీరంతా సెల్లారులో చేరుతోంది. ఇలా చాలా రోజులుగా జరుగుతోంది. సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ప్రతిరోజూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నాం.

– నివాసితుడు చిరంజీవి.

పరిష్కారం : ఆ పక్కన కొత్తగా నిర్మాణం జరుగుతోంది. దాంతో సెల్లారులో నీరు నిల్వ ఉండిపోతుంది. ఈ సమస్యను బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌కు తెలియజేశాం. మా వల్ల అయ్యే పనిని చేశాం. అయితే ఆ సమస్య వారి వ్యక్తిగత సమస్య. వారే సొంతంగా మోటారు ఏర్పాటు చేసుకొని ఆ నీటిని తోడించుకోవాలి.

– 15వ వార్డు శానీటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి.

'జన్మభూమి - మాఊరు' గోడ పత్రిక ఆవిష్కరణ

మురళీనగర్, న్యూస్‌టుడే : తెదేపా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గ ప్రజల సంక్షేమం కోసం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని జనవరి 2 నుండి 11 వరకు నిర్వహిస్తుందని తెదేపా నగర అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ప్రాంతాల వారీగా జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పి.రామరాజ్యం, సనపల రత్నకుమారి, పైడి పుణ్యవతి, ఎస్.రామలక్ష్మి, పేడాడ సత్యనారాయణ, కంచరాన సాయమ్మ, మూల రాము, బత్తుల శ్రీనివాస చక్రవర్తి పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరించిన తెదేపా సభ్యులు

పాఠశాలలో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

మురళీనగర్: చిన్నారులకు పండుగల ప్రాముఖ్యత, ముఖ్యమైన దినాలలో వేడుకలు నిర్వహించుకోవడం తెలియజేసినట్లైతే మన సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పడుతుందని ప్రిన్సిపల్ టి.అన్నపూర్ణ పేర్కొన్నారు. పట్టాభిరెడ్డితోటలోని సెయింట్ ఆని పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. కేకును కోసి అందరికీ పంచిపెట్టారు.



వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

ఘనంగా భగవాన్ రమణ మహర్షి జయంతి

తాటిచెట్లపాలెం: తిక్కవానిపాలెంలోని కె.ఎ.స్వామీజీ ధ్యాన మందిరంలో శనివారం భగవాన్ రమణ మహర్షి 125 జయంతి ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ప్రత్యేక పూజలు, గాయత్రి హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఆశ్రమం సిద్ధగురువు చిన్నారావు గురూజీ మాట్లాడుతూ భగవాన్ రమణ మహర్షి ప్రభోదించిన ఉపదేశ సారం, అక్షర మణిమాల, ధ్యానంలో ఆత్మ విచారమార్గం తదితరాలపై వివరించారు. భక్తులు ధ్యాన కార్యక్రమంలో పాల్గొని, సంకీర్తనలు ఆలపించారు. మధ్యాహ్నం ఆశ్రమంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం సభ్యులు సింగంపల్లి అమ్మోరు, గొంపా దేముడు, నాగకుమార్, రమణ, దయాల్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రమణ మహర్షి చిత్రపటం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పాఠశాల స్వర్ణోత్సవాల ట్రోఫీ ఆవిష్కరణ



స్వర్ణోత్సవాల ట్రోఫీని ఆవిష్కరిస్తున్న మంత్రి కామినేని శ్రీనివాసరావు

మాధవధార, న్యూస్‌టుడే: మాధవధార పాఠశాలలో జనవరి 29 నుంచి ఫిబ్రవరి 1 వరకు పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్ణోత్సవాల ట్రోఫీని శనివారం ఎయిర్‌పోర్టులో మంత్రి కామినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. పాఠశాలను ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పాఠశాల అభివృద్ధి కోసం భారీగా స్వర్ణోత్సవాలను నిర్వహిస్తున్నామని, దీనికి భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడిని ఆహ్వానిస్తున్నామని, తమ కార్యక్రమాన్ని గురించి తెలియజేసి హాజరయ్యేలా చూడాలని స్వర్ణోత్సవాల కమిటీ ఛైర్మన్ సనపల బంగారురాజు కోరారు. ఈ సందర్భంగా చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి ఆయనకు తెలియజేసి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్.పాండురంగారావు, పి.ఉదయ్‌కుమార్, కె.రాజేష్, ఎం.రాము, జి.అచ్యుతరావు, ఎస్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.4 లక్షలతో పాఠశాల అభివృద్ధికి చర్యలు: స్వర్ణోత్సవాల సందర్భంగా మాధవధార పాఠశాలలో పూర్వవిద్యార్థులు, దాతల సహాయంతో రూ.4 లక్షలతో ఆడిటోరియం, విద్యార్థులకు మురుగుదొడ్లను నిర్మించనున్నట్లుగా ఛైర్మన్ బంగారురాజు తెలియజేశారు. స్వర్ణోత్సవాల్లోపు ఈ రెండు నిర్మాణాలను పూర్తి చేసి, మంత్రులతో ప్రారంభించనున్నట్లుగా తెలిపారు. ఆదివారం మాధవధారలో పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో ర్యాలీ చేసి, కరపత్రాలను పంపిణీ చేస్తామని, ఇందులో పూర్వ విద్యార్థులంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

నిందితుడిని శిక్షించాలంటూ కొవ్వొత్తుల ప్రదర్శన

మాధవధార, న్యూస్‌టుడే: రాజమండ్రి లాలాచెరువు వద్ద ఉన్న మసీద్‌లోకి ప్రవేశించి మత గురువు మహ్మద్ ఫరూక్‌ను హత్య చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని కోరుతూ 40వ వార్డు జాకీర్‌హుస్సేన్‌నగర్‌లో ముస్లింల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తులు మసీద్‌లోకి ప్రవేశించి మత గురువుని హత్య చేయడం దారుణమన్నారు. ముస్లింలకు రక్షణ కల్పించాలని, మసీదుల వద్ద రాత్రి సమయాల్లో పోలీసులు గస్తీని నిర్వహించాలని కోరారు.



కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న ముస్లింలు

విశాఖ దక్షిణం

చెత్తాచెదారం తొలగింపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కింగ్ జార్జి ఆసుపత్రిలో శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. భావనగర్ వార్డు వెనుక వైపున పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించారు. ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఎ.కృష్ణమూర్తి, ఆర్ఎంవోలు డాక్టర్ బంగారయ్య, సాధన, కేశవరం తదితరులు పాల్గొన్నారు.


సీఈ పోస్టుతో కుర్చీలాట

రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఏ క్షణాన ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అర్థం కాని పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రధాన ఇంజినీరు దుర్గాప్రసాద్ బదిలీపై ఇచ్చిన ఉత్తర్వులపై గత నెల రోజులుగా సందిగ్ధత నెలకొనగా, ఈ వ్యవహారంపై తదుపరి చర్యలు తీసుకోవాలని రెండు రోజుల క్రితం కమిషనర్ హరినారాయణన్‌కు ఆదేశాలొచ్చాయి. దీనిపై జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారుల్లో జోరుగా చర్చ జరుగుతుంది.

జీవీఎంసీలో ఏ క్షణాన ఎలాంటి నిర్ణయం వెలువడుతుందోనని ఉత్కంఠ

కార్పొరేషన్, న్యూస్‌టుడే

మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రధాన ఇంజినీరుగా దుర్గాప్రసాద్ ఏడాదిన్నర క్రితం బదిలీపై వచ్చారు. ఏడాది పూర్తయిన తరువాత ఆయన్ను మున్సిపల్‌శాఖ మంత్రి సాంకేతిక సలహాదారుగా బదిలీ చేసి, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజినీరుగా పనిచేస్తోన్న చంద్రయ్యకు ఇన్‌ఛార్జి ప్రధాన ఇంజినీరు అప్పగించారు. అనంతరం నాలుగు నెలల వ్యవధిలోనే చంద్రయ్యను వుడా సీఈగా ప్రభుత్వం బదిలీ చేసి, ఆయన స్థానంలో విజయవాడ సీఈగా పనిచేస్తోన్న జయరామిరెడ్డిని ప్రభుత్వం జీవీఎంసీ సీఈగా నియమించింది. రాష్ట్రంలో సీనియర్ ప్రధాన ఇంజినీరుగా ఉన్న తనను ఎలాంటి ప్రాధాన్యత లేని మంత్రి సాంకేతిక సలహాదారు పోస్టు నియమించడాన్ని సవాల్ చేస్తూ దుర్గాప్రసాద్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జయరామిరెడ్డి బాధ్యతలు చేపట్టిన మూడు నెలల తర్వాత దుర్గాప్రసాద్‌ను జీవీఎంసీ సీఈగా కొనసాగించాలని కోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో ప్రభుత్వం జయరామిరెడ్డిని వుడా సీఈగా బదిలీ చేసి, ఏసీబీకి చిక్కిన ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ) స్థానంలో వుడా సీఈగా పనిచేస్తోన్న చంద్రయ్యను ప్రభుత్వం బదిలీ చేసింది. బాధ్యతలు చేపట్టిన నెల తరువాత వుడా సీఈ జయరామిరెడ్డి ఉద్యోగ విరమణ చేయడంతో ఈఎన్‌సీ చంద్రయ్యను వుడా సీఈ ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించింది.



చంద్రయ్య కాదు... మరియన్న...

ఈఎన్‌సీగా పనిచేస్తోన్న చంద్రయ్యను జీవీఎంసీ సీఈగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవోలో పేర్కొన్నప్పటికీ ఆయన ఇక్కడకు రావడంలేదు. ఈఎన్‌సీగా ఉంటూ, సీఆర్‌డీఏ అదనపు బాధ్యతలు చేపట్టడానికి సిద్ధపడుతున్నారు. గుంటూరులో పర్యవేక్షక ఇంజినీరుగా పనిచేస్తోన్న మరియన్నను జీవీఎంసీ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీరుగా బాధ్యతలు అప్పగించి, ఇన్‌ఛార్జి సీఈగా నియమించడానికి రంగం సిద్ధమవుతుంది.

మరి దుర్గాప్రసాద్ సంగతి?

ఎలాంటి ప్రయోజనం లేకుండా మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులు ప్రధాన ఇంజినీర్లను బదిలీలు చేపడుతున్నారా అన్న సందేహం వ్యక్తమవుతోంది. కాసులు తీసుకునే ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. మరోపక్క గతంలో కోర్టును ఆశ్రయించి, తనకు అనుకూలమైన తీర్పును పొందిన దుర్గాప్రసాద్ ఏ బాధ్యతలు చేపడతారో అన్న విషయమై ఆయనతో చర్చలు జరపాలని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. దీంతో సీఈ దుర్గాప్రసాద్‌తో చర్చలు కూడా సాగినట్లు సమాచారం. ఏ ప్రాతిపదికన బదిలీ చేస్తున్నారని ప్రశ్నించిన సీఈ తనకు వుడా సీఈతో పాటు, ఈఎన్‌సీ (పరిపాలన) ఇవ్వాలని కోరినట్లు తెలిసింది.

అలవాటు పడుతున్న సమయంలో...

జీవీఎంసీలో ఆకర్షణీయ ప్రాజెక్టులను ఒక కొలిక్కి తీసుకురావడం, సాధారణ, ప్రాజెక్టు పనుల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన సీఈ దుర్గాప్రసాద్ పర్యవేక్షక ఇంజినీరు నుంచి సహాయ ఇంజినీరు వరకు 30 మంది వరకూ ఇటీవల నోటీసులు జారీ చేశారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనే నాణ్యత ప్రమాణాలు తనిఖీలు చేయడంతో పాటు, వర్క్ ఎస్టిమేషన్ సెల్‌ను ఏర్పాటుచేసి దిగువస్థాయి ఇంజినీరింగ్ అధికారుల ఆటలు కొనసాగనివ్వడంలేదు. దీంతో వీరంతా దుర్గాప్రసాద్‌ను బదిలీ చేయించాలన్న ఆలోచనతో స్థానిక ఎమ్మెల్యేలను కలిసి ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలిసింది. దుర్గాప్రసాద్ బదిలీ జీవో వచ్చి నెల గడుస్తున్నా, కమిషనర్ హరినారాయణన్‌కు సీఈపై ఉన్న నమ్మకంతో రిలీవ్ చేయలేదు. ఇప్పటికే మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శితో చర్చించి, బదిలీ నిలిపివేయించారు. తాజాగా ఎమ్మెల్యేలు, మంత్రి కూడా బదిలీపై పట్టుబడుతుండటంతో దుర్గాప్రసాద్‌ను రిలీవ్ చేయడానికి కమిషనర్ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది.

గడువులోగా సంక్షేమ పథకాల అమలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నిర్ణీత గడువులోగా సంక్షేమ పథకాలను అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలపై శనివారం అమరావతి నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆరా తీశారు. గృహనిర్మాణం, జాతీయ ఉపాధి హామీ పథకం, ఎన్టీఆర్ జలసిరి, గ్రామీణ నీటిసరఫరా, పీఎంజేఎస్‌వై తదితర పథకాల అమలు పురోగతిని తెలుసుకున్నారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాలు అమలు తీరుతెన్నులను సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. సమీక్షలో జిల్లా అధికారులు ప్రసాద్, కల్యాణచక్రవర్తి, వేణుగోపాల్, మెహర్‌ప్రసాద్‌లు పాల్గొన్నారు.





వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ , హాజరైన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇతర అధికారులు

నేడు ఆర్టీసీ విశ్రాంత కార్మికులు మహాసభ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఆర్టీసీ విశ్రాంత కార్మికుల విశాఖ రీజియన్ మహాసభ ఆదివారం నిర్వహించనున్నట్లు ఏపీఎస్‌ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజనల్ అధ్యక్షుడు అల్లు వెంకటరామ, ముఖ్య సలహాదారు బొడ్డేటి జగత్‌రావులు తెలిపారు. సభ గోడపత్రికను డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఆర్టీసీ కాంప్లెక్సులో ఉన్న ఆర్ఎం కార్యాలయం ఎదురుగా హైరేజ్ బిల్డింగ్ తొలి అంతస్తులో మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభవుతుందన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, విజయనగరం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.రామకృష్ణ పాల్గొంటారన్నారు.



సమావేశంలో పాల్గొన్న అల్లు వెంకటరామ, బోడేటి జగత్ తదితరులు

ముస్లింలపై దాడులు అరికట్టాలి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: దేశంలో ముస్లింలపై జరుగుతోన్న దాడులను అరికట్టాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. పార్టీ నగర కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు మాట్లాడుతూ మసీదులో పరిచారికునిగా పనిచేస్తోన్న మహ్మద్ ఫరూక్‌ను హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలన్నారు. నిరసన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఎస్‌కె రెహమాన్, ఎంఏ బేగం, జి.వామనమూర్తి, పి.ఈశ్వరరావు, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో భారీగా చేరుకున్న ముస్లింలు గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఎస్ఏ రెహమాన్, జహీర్ అహ్మద్ తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

క్లినికల్ ఫార్మశిస్టులుగా నియమించాలి

కార్పొరేషన్: ఫార్మా-డి విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్లినికల్ ఫార్మశిస్టులుగా నియమించాలని కోరుతూ జన జాగరణ సమితి ఆధ్వర్యంలో శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విద్యార్థులు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2008లో ఆర్భాటంగా ఫార్మా-డి ఆరేళ్ల కోర్సులను ప్రవేశపెట్టిందని, చదువు పూర్తయిన తరువాత వారిని ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్లినికల్ ఫార్మశిస్టులుగా వినియోగించుకుంటామని ఆనాడు తెలిపిందన్నారు. ఉద్యోగాలు ఇవ్వాలని విద్యార్థులు ఆందోళన చేపడుతున్నా, ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ ఆఫ్ ఫార్మశీ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అపర్ణ మాట్లాడుతూ రూ. లక్షల్లో వ్యయం చేసి కోర్సు పూర్తిచేసినవారిని నిరుద్యోగులుగా ప్రభుత్వం మిగల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.



నర్సింగ్ విద్యార్థినులు వేస్తున్న ముగ్గులను తిలకిస్తున్న డాక్టర్ కృష్ణమూర్తి, సత్యవరప్రసాద్ తదితరులు

విద్యార్థినులకు పోటీలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నర్సింగ్ విద్యార్థినులకు శనివారం ప్రభుత్వ నర్సుల సంఘం ఆధ్వర్యంలో రంగోలి (ముగ్గులు), పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు కొత్త సంవత్సర వేడుకల్లో బహుమతులు ఇవ్వనున్నారు. శనివారం ఉదయం ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి కార్యాలయం ఎదుట వేసిన ముగ్గుల పోటీలను సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణమూర్తి, విమ్స్ సంచాలకులు కె.సత్యవరప్రసాద్, ఆర్ఎంవో సాధన, బంగారయ్య, నర్సుల సంఘం ప్రతినిధులు భాగ్యలక్ష్మి, ఎంఎస్ నిర్మల, సుజన్మ, వి.శాంత,శాంతమ్మ, బాల తదితరులు పరిశీలించారు. భిన్న రకాలైన ముగ్గులు ఆకట్టుకున్నాయి.

న్యాయవాది పీఎస్ నాయుడుకు సత్కారం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: తెదేపా నాయకులు, సీనియర్ న్యాయవాది పి.ఎస్.నాయుడును పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. సుదీర్ఘ కాలం నుంచి పార్టీకి సేవలందిస్తోన్న నాయుడు పార్టీ నేతల కేసులను గత కొన్నేళ్ల నుంచి వివిధ కోర్టుల్లో వాదిస్తున్నారు. ఇటీవలే నాయుడును జిల్లా న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ పాలకవర్గ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని పురస్కరించుకొని శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు, తెదేపా గ్రామీణ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో పాటు తెదేపా న్యాయ విభాగం నాయకులు కలిసి సత్కరించారు.



పి.ఎస్.నాయుడును సత్కరిస్తున్న మంత్రి గంటా, ఎమ్మెల్యేలు పంచకర్ల, బండారు తదితరులు

అంకితభావంతో సేవలు అందించాలి

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: వృత్తి పట్ల అంకితభావం, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల సేవలు న్యాయవ్యవస్థకు నిరంతరం కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వి.జ్యోతిర్మయి అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలో శనివారం సాయంత్రం విశాఖ న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సన్మానసభకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మహ్మద్ ఫసియుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉద్యోగవిరమణ చేసిన ప్రధాన కుటుంబ న్యాయస్థానం పరిపాలనాధికారిణి సి.నూతన్‌తోసహా న్యాయశాఖ ఉద్యోగులు కె.గోపాల్, పి.రామారావు, గోపాల్‌వర్మ, పి.ఎస్.నాగేశ్వరరావు, డి.మధుసూదన్‌రావు, శ్యామలారాణిలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జ్యోతిర్మయి, పలువురు న్యాయమూర్తులు సంయుక్తంగా సన్మానించారు.


నాలుగో రోజుకు చేరిన మత్స్యకార దీక్షలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ చేపట్టిన రిలేదీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. శనివారం మత్స్యకారులు భారీగా చేరుకుని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పీసీ అప్పారావు మాట్లాడుతూ మత్స్యకారులు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక అభివృద్ధికి దూరమైపోతున్నారన్నారు. ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేరిస్తే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘాల నాయకులు వాసుపల్లి కృష్ణారావు, ఎస్వీ సుధాకర్, కోలా గురువులు, శ్రీరామమూర్తి, కొమర అప్పలరాజు పాల్గొన్నారు.

విశాఖ దక్షిణం

అలరించిన సంగీత విభావరి

డాబాగార్డెన్స్ : పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ... నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ సాయిప్రియరాగప్రభ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పోర్టు ట్రస్టు సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.ఎం.రాజు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సూర్యప్రభ, పుండరీకుమార్, శిల్పజ్యోతి, భరద్వాజ్ పాల్గొని గీతాలను ఆలపించారు.



కొత్తదనానికి స్వాగతం...

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డాబాగార్డెన్స్‌లోని మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు 'హ్యాపీ న్యూఇయర్ 2018' ఆంగ్ల అక్షరాల్లో కూర్చొని చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపల్ సీహెచ్ అంజిరెడ్డి, అకడమిక్ ప్రిన్సిపల్ ఉపేంద్ర మాట్లాడుతూ ప్రమాదాలకు దూరంగా ఉండి వేడుకలు జరుపుకోవాలని కోరారు. –న్యూస్‌టుడే, జగదాంబ కూడలి

మార్చి 31 నాటికి అందుబాటులోకి వంతెన

రైల్వేస్టేషన్ : విశాఖ రైల్వే స్టేషన్లో ఆధునికీకరణ పనుల నేపథ్యంలో దాదాపు ఏడాదిగా ప్రయాణికుల సేవలకు దూరంగా ఉన్న మధ్య వంతెన పనులు మార్చి 31 నాటికి పూర్తి చేయనున్నట్లు డీఆర్ఎం ఎంఎస్ మాథుర్ తెలిపారు. మొదటి దశలో డిసెంబరు 31 నాటికి ఇచ్చిన పనులు పూర్తి చేసి 4, 5, 6, 7, 8 ప్లాట్‌ఫారాలను అనుసంధానిస్తూ వంతెన వెడల్పు పనులు పూర్తిచేశామన్నారు. ప్రస్తుతానికి 4, 5 ప్లాట్‌ఫారాలపై ఒక ఎస్కలేటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో వాగ్వివాదం

పూర్ణామార్కెట్ : కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తులకు, ఆలయ సిబ్బంది మధ్య జరిగిన వాగ్వివాదంపై వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. శనివారం మధ్యాహ్నం అమ్మవారిని ఓ భక్తురాలు దర్శించుకుంటున్న సమయంలో ఆలయంలో వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తోన్న ఉపేంద్ర అనే వ్యక్తి అడ్డుకున్నాడని వివరించారు. దీంతో మహిళ వెంటనే ఆయనపై చేయిచేసుకోగా అది గమనించిన తోటి ఉద్యోగులు ఆమెను ప్రశ్నించడంతో వాగ్వివాదం చోటుచేసుకుందన్నారు. ఆ సమయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ పెద్దదవడంతో స్థానిక పోలీసులకు సమాచారమిచ్చారు. అక్కడకు చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను స్టేషన్‌కి తీసుకెళ్లారు. ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

విశాఖ ఉత్సవ్‌లో ముగిసిన క్రీడలు

కార్పొరేషన్ : విశాఖ ఉత్సవ్‌లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. బాక్సింగ్, శరీరసౌష్ఠవ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పతకాలు, నగదు అవార్డులను అందజేశారు. శనివారం సాయంత్రం ప్రారంభమైన పోటీలు రాత్రి 10 గంటల తరువాత కూడా కొనసాగాయి. క్రీడాకారులతో పాటు, సందర్శకులు సైతం ఇళ్లకు వెళ్లకుండా ఆసక్తిగా క్రీడాపోటీలను తిలకించారు. బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనపరిచిన వివిధ క్లబ్‌లకు చెందిన 20 మంది క్రీడాకారులకు విశాఖ ఉత్సవ్ క్రీడల ధ్రువీకరణపత్రాలు అందజేశారు. శరీర సౌష్ఠవ పోటీల్లో 50, 55, 60, 65, 70 కిలోల విభాగాలతో పాటు, 45 ఏళ్లకు పైబడినవారికి కూడా పోటీలు నిర్వహించారు. జిల్లా క్రీడాధికారి జూన్ గాల్లోయట్ బహుమతులు ప్రదానం చేశారు.



మొదటి బహుమతి పొందిన నాగేశ్వరరావుకు క్యాష్ అవార్డు అందజేస్తున్న దృశ్యం

పిల్లల చదువును నిర్లక్ష్యం చేయొద్దు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పిల్లలు మాధ్యమిక విద్యకు వచ్చేసరికి మధ్యలో చదువు ఆపేస్తోన్న వారి శాతం రానురాను పెరిగిపోతోందని తమ అధ్యయనంలో తేలిందని ఏయూ జర్నలిజం ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి అన్నారు. యునిసెఫ్, ఏయూ జర్నలిజం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 'చిన్న పిల్లలు - విద్య, జీవన స్థితిగతులు' అనే అంశంపై శనివారం నగరంలోని ఓ హోటల్లో పాత్రికేయులకు సదస్సు నిర్వహించారు. మూర్తి మాట్లాడుతూ ఒకటి నుంచి 5వ తరగతి వరకూ చదివిన విద్యార్థులు ఆ తర్వాత చదువు ఆపేస్తున్నారన్నారు. సెకెండరీ విద్యను మధ్యను నిలిపేస్తున్న శాతం గతం కంటే నేడు చాలా రెట్లు అధికంగా ఉందన్నారు. దీనికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, ప్రభుత్వం కూడా కారమణమన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లేకుంటే భవిష్యత్‌లో సమాజం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. యునిసెఫ్ ప్రతినిధి ప్రసూన్‌సేన్ మాట్లాడుతూ పిల్లలకు చదువుకుంటే కలిగే అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో బాలవికాస్ సంస్థ ప్రతనిధి నవర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడల సదస్సు

జ్ఞానాపురం : సెయింట్ జోసఫ్ కళాశాలలో క్రీడలపై నిర్వహిస్తోన్న జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏయూ విభాగ ఆచార్యుడు డాక్టర్ కె.రమేష్‌బాబు 'యోగా - శరీర రుగ్మతల నివారణ' అనే అంశంపై మాట్లాడారు. ఒత్తిడితో జీవనం సాగిస్తోన్న ప్రతి ఒక్కరికీ యోగా అత్యంత అవసరమన్నారు. ప్రాణాయామం, ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజకల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎల్.బి.లక్ష్మీకాంత్ రాథోడ్, ఎస్‌వీవీపీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లారెన్స్ ప్రసంగించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ, అధ్యాపకులు టి.ఎస్.లత, డాక్టర్ డి.ఎ.రమణ, డాక్టర్ రమణి, స్వాతి, రాజేష్, మంజుదీప్తి పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

ఉపాధి అవకాశాలపై అవగాహన యాత్ర

జగదాంబకూడలి : యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన పెంచేందుకు జాగృతి యాత్ర చేపట్టామని జాగృతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశుతోష్ తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్‌లోని వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాగృతి యాత్ర ఈనెల 24న ముంబయిలో ప్రారంభమైందన్నారు. ఇందులో వివిధ రాష్ట్రాలకు చెందిన 500 బృందం, 50 మంది విదేశీయులు, సంస్థ ప్రతినిధులు ఈ యాత్రలో పాల్గొన్నారన్నారు. ఇది రైలులో సాగే భారతదేశపు యాత్ర అని వివరించారు. ఈ యాత్రలో ఆరోగ్యం, వ్యవసాయం, పారిశుద్ధ్యం, నూతన వస్తుతయారీ తదితర రంగాలపై అవగాహన కల్పిస్తుంటామన్నారు. యాత్రలో భాగంగా విశాఖలోని అక్షయపాత్ర కోసం తెలుసుకున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతనిధులు మోదేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గవర మహాసభలను విజయవంతం చేయాలి

జగదాంబకూడలి : గవర జాతి ఐక్యత, సంక్షేమం కోసం మార్చి 18న వుడా చిల్డ్రన్ థియేటర్‌లో మినీ ప్రపంచ గవర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ ఆడారి వెంకటరమణ తెలిపారు. శనివారం ఓ హోటల్‌లో ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల గవర సంఘాల నాయకులతో రౌండుటేబుల్ సమావేశం నిర్వహించారు. వెంకటరమణ మాట్లాడుతూ ఇప్పటికే మహాసభల్లో పాల్గొనడానికి 25 వేల మంది సభ్యత్వం తీసుకున్నారన్నారు. మార్చినాటికి లక్ష మంది సభ్యత్వం పూర్తి చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మళ్ల గౌరీశంకర్, బుద్ధ శివాజీ, సత్యనారాయణ, రాళ్ల సత్యనారాయణ, ఆడారి నాగేశ్వరరావు, ఉపేంద్ర, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బంగారు వస్తువులు వదిలి వెళ్లిపోయిన మహిళ

పూర్ణామార్కెట్ : బంగారు వస్తువులను విక్రయించడానికి వచ్చిన మహిళ దుకాణంలో వాటిని వదిలిపెట్టి వెళ్లిపోయిందని స్థానిక వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదుచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం ఉదయం కురుపాంమార్కెట్‌లో గల వెంకటసాయి ఎలక్ట్రానిక్ ధర్మకాటా దుకాణం వద్దకు 40ఏళ్ల మహిళ వచ్చిందని తెలిపారు. తన వద్ద ఉన్న 65.500 గ్రాముల నాలుగు బంగారు గాజులు, నల్లపూసల దండను విక్రయించడానికి వచ్చిందన్నారు. దుకాణ యజమాని ఆధార్ కార్డు, వస్తువుల బిల్లులను అడుగగా తీసుకొస్తానని చెప్పి వెళ్లిందని వివరించారు. ఆమె ఎంతసేపటికీ రాకపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించగా సిబ్బంది వెళ్లి వస్తువులను స్టేషన్‌కి తీసుకొచ్చారని తెలిపారు.

బాలిక ఆత్మహత్యా యత్నం

పూర్ణామార్కెట్ : ఓ యువకుడు వేధింపులకు గురిచేస్తున్నాడని బాలిక ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిందని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొత్త జాలరిపేటకు చెందిన ఓ బాలికను నిఖిల్ అనే యువకుడు శనివారం మధ్యాహ్నం ఆమె చదువుతున్న పాఠశాల వద్దకు వెళ్లి అసభ్యకరంగా దూషించాడని వివరించారు. దీంతో బాలిక సమీపంలో ఉన్న పరికరంతో చేతిపై కోసుకుందని, వెంటనే తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు కేజీహెచ్‌కి తరలించి, చికిత్స అందించారని వివరించారు. అనంతరం వారిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

విశాఖ పశ్చిమం

గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ: ఒక్క క్షణం, శ్రీనరసింహ: 2 కంట్రీస్
శంకర: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి), సుకన్య: మళ్లీరావా,
సౌజన్య: హలో, సత్యం: ఒక్క క్షణం, మౌర్య: ప్రాజెక్ట్-2
శ్రీహరిపురంలో సినిమాలు : ఎస్‌వీసీ లిఖిత: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)

విశాఖలో 3 నుంచి క్రికెట్ పోటీలు

ఏయూ ప్రాంగణం: విశాఖలో జనవరి 3 నుంచి 12వరకు జరిగే సౌత్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలను నిర్వహించనున్నామని ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య విజయమోహన్ తెలిపారు. దాదాపు 98 విశ్వవిద్యాలయాల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు సంసిద్ధత తెలిపాయన్నారు. 50 ఓవర్ల క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతాయని వీటిని రము కళాశాలతో పాటు రైల్వే, పోర్టు, స్టీల్‌ప్లాంట్ మైదానాల్లో నిర్వహిస్తామన్నారు.

నేడు విద్యుత్తు బిల్లుల చెల్లింపునకు అవకాశం

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : జోన్-2 పరిధిలోని విద్యుత్తు వినియోగదారులు ఆదివారం కూడా బిల్లులు చెల్లించవచ్చని డీఈ పీవీఎస్ రాంబాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని ఇ-సేవ కేంద్రాలతో పాటు ఎన్ఎస్‌టీఎల్, కంచరపాలెం, మల్కాపురం, పెదగంట్యాడ, రాజీవ్ ఈపీడీసీఎల్ కేంద్రాలు, గాజువాక, గోపాలపట్నంలోని ఈఆర్వో కార్యాలయాల్లో బిల్లులు చెల్లించవచ్చన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బిల్లులు స్వీకరిస్తారని తెలిపారు.

నేడు క్రీడా మైదానం ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే : జీవీఎంసీ 48వ వార్డు ఇందిరాకాలనీలోని ఉద్యానవనంలో ఇటీవల కల్పించిన క్రీడా వసతులను ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు శనివారం మైదానంలో శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గణబాబు హాజరవుతారని యువజన సంఘ ప్రతినిధులు రాజశేఖర్, శ్రీనివాస్, శివకుమార్ తెలిపారు.

నేడు రైల్వే పింఛనుదారుల సమావేశం

మర్రిపాలెం,న్యూస్‌టుడే : జీవీఎంసీ 40వ వార్డు మర్రిపాలెం రైల్వే ఇన్‌స్టిట్యూట్ వద్ద ఆదివారం సాయంత్రం 6 గంటలకు రైల్వే పింఛనుదారుల సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధి యు.ఎం. రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి సంఘం సభ్యులంతా హాజరుకావాలని ఆయన కోరారు.

దుప్పట్ల పంపిణీ

గోపాలపట్నం, న్యూస్‌టుడే : సామాజిక సేవలో భాగంగా గోపాలపట్నం ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. సంఘం సభ్యులు శుక్రవారం రాత్రి నగరంలోని వివిధ ప్రాంతాల్లోని నడకదారులపై నిద్రిస్తున్న 100 మంది నిరాశ్రయులకు దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యుడు సాయికృష్ణ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. సభ్యులు వెంకటరమణ, మణికంఠ, శ్రీను, ఉదయ్‌కిరణ్, స్వరూప్, దుర్గాప్రసాద్, జోగేష్, సురేష్, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలి : సిటూ

మర్రిపాలెం,న్యూస్‌టుడే : నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని మన్ ఇండియా పరిశ్రమలో పని చేస్తున్న 40 మంది కార్మికుల్ని విధుల నుంచి తొలగించడం అన్యాయమని సిటూ కంచరపాలెం జోన్ కార్యదర్శి ఒ.అప్పారావు అన్నారు. శనివారం సంస్థ గేటు వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కార్మికుల్ని తొలగించే అధికారం సంస్థ యాజమాన్యానికి లేదని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే ఐక్యత సాధ్యం

సింధియా, న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక చింతనతో నిర్వహించే కార్యక్రమాలతోనే సామాజిక ఐక్యత ఏర్పడుతుందని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. శనివారం సాయంత్రం 48వ వార్డు ప్రకాశ్‌నగర్ కూడలిలోని జాలారి కులసంఘం ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయాల పునఃప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో ఏళ్లనాటి అమ్మవారి ఆలయాలను అభివృద్ధి చేసేందుకు సంఘం సభ్యులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. తెదేపా నాయకులు కొరిబిల్లి రాము, మజ్జి సోమేష్, సంఘం పెద్దలు ఎల్లారావు, నూకరాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే గణబాబుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతంలోని పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శనివారం ఎమ్మెల్యే గణబాబు పంపిణీ చేశారు. 46వ వార్డు ఎదురువానిపాలెంలో గణపతిరాజు కృష్ణవేణి కుటుంబానికి రూ. 80 వేలను, 46వ వార్డు అజంతకాలనీలో మజ్జి అప్పలనాయుడు భార్య అప్పలకొండకు రూ. 80వేలను, 47వ వార్డు లక్ష్మీనగర్‌లో ఇద్దరు పిల్లలను కోల్పోయిన జ్ఞానేశ్వరరావు కుటుంబానికి రూ. 80 వేలను అందజేశారు. కార్యక్రమంలో వార్డు తెదేపా నాయకులు కోరాడ శ్రీను, కొత్తపల్లి ప్రభావతి, శిరం పైడిరాజు, రేవళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

పోటీ పరీక్షలతోనే ప్రతిభకు మెరుగు

ఎన్ఏడీకూడలి: విద్యార్థులు తరచూ పోటీ పరీక్షలకు హాజరైతేనే... ప్రతిభ మెరుగుపడుతుందని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ప్రిన్సిపల్ ఆశిబాబు అన్నారు. సెప్టెంబరు నెలలో ఎన్ఏడీకూడలిలోని శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన నాలెడ్జ్ అసైన్‌మెంట్ ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులను ఆయన శనివారం అభినందించి మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచే వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ లతాసువర్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపల్ ఆశిబాబు

వ్యాయామశాల ప్రారంభం


వ్యాయామశాలను ప్రారంభిస్తున్న మూర్తియాదవ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు పాతగోపాలపట్నంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ వ్యాయామశాలను శనివారం నగర తెదేపా ఉపాధ్యక్షుడు మూర్తియాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక యువతకు ఉపయోగపడేలా ఏర్పాటు చేసిన వ్యాయామశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి ఉన్న వారికి ప్రవేశం ఉచితమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీనివాస్, కె.శ్రీనివాస్, బర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

'పొరుగుసేవల విధానాన్ని ఆపాలి'

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : డిఫెన్స్ పరిశ్రమల్లో పొరుగు సేవల విధానాన్ని ఆపాలని ఎన్ఏడీ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కేవీ నాగేశ్వరరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శనివారం ఎన్ఏడీ ప్రధాన ద్వారం వద్ద ఎన్ఏడీ సీఈ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులను కాదని, కేంద్రం నిర్ణయాలు తీసుకోవడం సబబు కాదన్నారు. అన్ని డిఫెన్స్ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


ఎన్ఏడీ ప్రధాన గేటు వద్ద ఆందోళన చేస్తున్న యూనియన్ సభ్యులు

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గోపాలపట్నం, న్యూస్‌టుడే : గోపాలపట్నం నందమూరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఏడాది క్యాలెండర్‌ను శనివారం సంఘ సభ్యుడు ఎన్.సోములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన అభిమాన సంఘాల సభ్యులు సామాజిక సేవల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్టీసెల్ ఉపాధ్యక్షుడు పి.ఆదినారాయణ, సభ్యులు అప్పారావు, కనకరాజు, శ్రీనివాస్, చిన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

★ జీవీఎంసీ 66వ వార్డు కొత్తపాలెంలో నగర తెదేపా కార్యదర్శి దాడి వెంకటరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు బి.విజయ్, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

ఇంటక్ ఆధ్వర్యంలో...

సింధియా, న్యూస్‌టుడే : హిందుస్థాన్ షిప్‌యార్డు ఇంటక్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పాకెట్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ ప్రధాన కార్యదర్శి గల్లా అప్పారావు హాజరై మాట్లాడారు. కార్మిక సంక్షేమం కోసం నిత్యం గుర్తింపు యూనియన్ కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు భీమారావు, హనుమంతు, మాత వెంకటరమణ, బాబూరావురెడ్డి, గోవింద్, దాకవరపు నూకరాజు, ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


ఇంటక్ పాకెట్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న షిప్‌యార్డు యూనియన్ నాయకులు

గడువులోగా సంక్షేమ పథకాల అమలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నిర్ణీత గడువులోగా సంక్షేమ పథకాలను అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలపై శనివారం అమరావతి నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆరా తీశారు. గృహనిర్మాణం, జాతీయ ఉపాధి హామీ పథకం, ఎన్టీఆర్ జలసిరి, గ్రామీణ నీటిసరఫరా, పీఎం జేఎస్‌వై తదితర పథకాల అమలు పురోగతిని తెలుసుకున్నారు. గ్రామీణ, పట్టణ గృహనిర్మాణ పథకాల అమలుతీరుతో పాటు ఇళ్ల నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. గడువులోపు సంక్షేమ పథకాల అమలును పూర్తి చేయాలన్నారు. ఓడీఎఫ్ జిల్లాగా మార్చి 31వ తేదీలోపు తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాలు అమలు తీరుతెన్నులను సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. నరేగాలో చేపట్టిన పనులను మార్చి నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద చేపట్టిన అన్ని ఇళ్ల నిర్మాణాలు మొదలయ్యాయన్నారు. సమీక్షలో జిల్లా అధికారులు ప్రసాద్, కల్యాణచక్రవర్తి, వేణుగోపాల్, మెహర్‌ప్రసాద్‌లు పాల్గొన్నారు.


హాజరైన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇతర అధికారులు

కరాటేలో భాష్యం విద్యార్థి ప్రతిభ


విద్యార్థి కృష్ణవంశీని అభినందిస్తున్న ప్రిన్సిపల్ మణికంఠారెడ్డి

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబరు 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మహాబలేశ్వరంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్- 2017 పోటీల్లో భాష్యం పాఠశాల విద్యార్థి పి.కృష్ణవంశీ (6వ తరగతి) ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. రెండో స్థానంలో నిలిచిన వంశీని శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మణికంఠారెడ్డి అభినందించారు.

విశాఖ పశ్చిమం

మద్యం సేవించి... వాహనం నడపొద్దు


మల్కాపురం సీఐ కేశవరావు

సింధియా, న్యూస్‌టుడే : కొత్త ఏడాది సందర్భంగా నేటి సాయంత్రం నుంచి జనవరి ఒకటో తేదీ ఉదయం వరకు పారిశ్రామిక ప్రాంతంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని మల్కాపురం సీఐ ఇ.కేశవరావు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించనున్నామన్నారు. ఈ మేరకు తనిఖీలు ఉంటాయన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... గతంలో మాదిరిగా కేసులు నమోదు చేసి జరిమానా విధించడం కాకుండా, ఇక నుంచి ఆధార్ ఆధారంగా నిందితుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. తద్వారా భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలు, పాస్‌పోర్టు, వీసాలకు సంబంధించి సాంకేతికపరమైన సమస్యలు ఎదురవుతాయన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

మహిళలకు కుర్చీలాట

సింధియా, న్యూస్‌టుడే : కొత్త ఏడాది వేడుకల సందర్భంగా శనివారం 48వ వార్డు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ప్రకాశ్‌నగర్ మసీదు వద్ద ఏర్పాటు చేసిన పోటీలను వార్డు కాంగ్రెస్ ప్రతినిధులు రజియాబేగం, వరలక్ష్మి ప్రారంభించారు. మ్యూజికల్ ఛైర్, లైమన్ స్పూన్ తదితర పోటీల్లో మహిళలు చురుగ్గా పాల్గొన్నారు. విజేతలకు కొత్త ఏడాది రోజున బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.


కుర్చీలాట ఆడుతున్న మహిళలు


ఆర్థికసాయం అందజేత

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 66వ వార్డు కొత్తపాలేనికి చెందిన అవినాష్ నాగేంద్ర (8) కంటి శస్త్రచికిత్స నిమిత్తం వార్డు వైకాపా అధ్యక్షుడు దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో శనివారం రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో రమణ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల పరిశీలన


రైల్వేస్టేషన్ రోడ్డులో ఇనుపరైలింగ్‌ను పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

గోపాలపట్నం, న్యూస్‌టుడే : గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో శనివారం జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆరోజోన్ ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు. ఇటీవల నూతనంగా పునఃప్రారంభించిన ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి వసతులు, నిర్వహణపై ఆరా తీశారు. రైల్వేస్టేషన్ నుంచి బీఆర్టీఎస్ రోడ్డుపైకి వెళ్లే మార్గంలో ప్రమాదకరమైన ఇనుప రైలింగ్‌కు మరమ్మతులు చేపట్టాలని జెడ్సీ శివాజీని ఆదేశించారు. రోడ్డును ఇరువైపులా ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ తడి, పొడి వ్యర్థాలను ఆరుబయట పారేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



మంగళసూత్రాలు చూపిస్తున్న అర్చకులు... కల్యాణంను తిలకిస్తున్న స్వరూప నందేంద్ర సరస్వతి

శ్రీవారి కల్యాణ వైభోగమే...

వైకుంఠ ద్వాదశి పర్వదినాన షీలానగర్ ఎస్టీబీఎల్ సినీవరల్డ్ ప్రాంగణంలో శనివారం సాయంత్రం శ్రీవారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఎస్‌వీఎస్ సేవాసమితి, ఎస్టీబీఎల్ ప్రాజక్ట్సు సంయుక్తంగా దీనిని నిర్వహించారు. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూప నందేంద్ర సరస్వతి సమక్షంలో అర్చకులు సంప్రదాయబద్ధంగా వివాహ తంతు జరిపారు.

– న్యూస్‌టుడే, అక్కిరెడ్డిపాలెం

డిగ్రీ విద్యార్థినిపై దాడి

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం నెహ్రూనగర్‌లో డిగ్రీ విద్యార్థినిపై దాడి చేసి, గాయపరిచిన ఘటనపై శనివారం మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాల మేరకు ఉరుకూటి సాయితేజ(20) నగరంలోని ప్రిజమ్ కళాశాలలో బీఎస్సీ రెండో ఏడాది చదువుతోంది. ఈనెల 29న రాత్రి 10 గంటల సమయంలో నెహ్రూనగర్‌లో ఉంటున్న తన మేనమామ మొల్లి పైడిరాజు ఇంటికి వెళ్లింది. ఇంటికి వెళ్లే దారిలో రాళ్లు గుట్ట అడ్డంగా ఉండటంతో ఆమె ఇబ్బంది పడింది. అయితే తరచూ ఇలానే రాళ్లు అడ్డంగా పెట్టి ఇబ్బందులు సృష్టిస్తున్నాడని... పైడిరాజు వచ్చి పొరుగున ఉన్న వంకల సన్యాసిరావుతో వాగ్వాదానికి దిగాడు. ఇంతలో సన్యాసిరావు కొడుకు కిశోర్ వచ్చి అక్కడే ఉన్న సాయితేజను బలంగా కొట్టాడు. వెంటనే కిశోర్‌తో పాటు వచ్చిన ప్రభాకరరావు, అప్పారావు కలిసి సాయితేజపై స్క్రూడ్రైవర్‌తో దాడి చేశారు. ఈ ఘటనలో సాయితేజ ఎడమచేతికి తీవ్ర గాయమైంది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదుతో మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఇ.కేశవరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

కూరగాయల ధరలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : గోపాలపట్నం రైతుబజారులో కూరగాయల ధరలు ఆదివారం కింద విధంగా కొనసాగుతాయని బజారు ఎస్టేట్ అధికారి కె.వరహాలు శనివారం తెలిపారు.

కూరగాయలు(కిలో..)ధర(రూ.ల్లో)

పాతఅల్లం - *32*, కొత్తఅల్లం - *32*, ఆనపకాయ - *14*, ఆగాకర దేశవాళి - *64*, ఆగాకర హైబ్రిడ్ - *42*, అరటికాయ - *30*, బీట్‌రూట్- *24*, బీన్స్ - *42*, బీర - *48*, బెండ - *34*, బరబాటి - *30*, తెల్లవంగ - *26*, నల్లవంగ - *32*, వెల్లంకి - *32*, క్యారెట్ - *42*, మట్టిక్యారెట్ - *42*, గేజర్ క్యారెట్- *28*, క్యాలీఫ్లవర్ - *12*, క్యాబేజి-*18*, క్యాప్సికం - *34*, మట్టిచేమ - *24*, కడిగిన చేమ -*32*, ములగ - *75*, దొండ- *26*, దోస - *14*, గోరుచిక్కుడు - *26*, వెల్లుల్లి - *42*, కీరదోస - *18*, కాకర - *28*, కర్రపెండ్లం - *18*, మిర్చి- *26*, బంగాళదుంపలు - *8*, పాతఉల్లి - *38*, కొత్తఉల్లి- *38*, టమాటా దేశవాళి - *11*, కంద - *28*, ముల్లంగి - *16*, పొట్లకాయ - *16*, కరేపాకు - *40*, నిమ్మకాయలు - *35*, చిలగడదుంపలు- *18*, బీన్స్‌పిక్కలు - *56*, దేముడుచిక్కుడు - *34*, స్వీట్‌కాన్ - *22*.

పార్టీ గెలుపే లక్ష్యం : వైకాపా


నియామక తీర్మాన పత్రాన్ని మళ్ల విజయప్రసాద్‌కు అందిస్తున్న వైకాపా నాయకులు

మల్కాపురం, న్యూస్‌టుడే : వైకాపా కార్యకర్తలు, నాయకులంతా పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ పిలుపునిచ్చారు. జీవీఎంసీ 45వ వార్డు పార్టీ అధ్యక్షునిగా గుండపు నాగేశ్వరరావును తిరిగి ఎన్నుకుంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు రూపొందించిన నియామక తీర్మాన శనివారం మళ్లకు అందించారు. సీతమ్మధార పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయప్రసాద్ మాట్లాడుతూ... ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఫలితం మీదే


ఆచార్య ఉమాదేవిని సన్మానించిన డిగ్రీ కళాశాల యాజమాన్యం, సొసైటీ సభ్యులు

మల్కాపురం, న్యూస్‌టుడే : చదువుపై ప్రత్యేక దృష్టితో కష్టపడి చదివితే ఫలితాలు సులువుగా సాధించవచ్చని ఏయూ ఆచార్య ఉమాదేవి అన్నారు. జీవీఎంసీ 45వ వార్డు హిందుస్థాన్ షిప్‌యార్డు డిగ్రీ కళాశాలను ఆమె శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రయోగశాలను, తరగతి గదులను పరిశీలించారు. ఇటీవలే ఏయూ గవర్నింగ్ సభ్యురాలిగా ఎంపికై... కళాశాల సందర్శనకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కళాశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల ఉజ్వల భవితకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వరరావుతో పాటు గాంధీగ్రాం ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షుడు సదాశివ, కరస్పాండెంట్ జీఎస్ ఆనంద్‌కుమార్ తదితరులంతా ఆమెను సత్కరించారు.